02-05Pg1exHMNWJQEBPRCKLT.qxd OK:02-05Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 6:09 AM Page 1





తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం


: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 90 పేజీలు: 12 వెల: 6.50




అమరావతి
పునః ప్రారంభం
మే 02, 2025
తెలుగువారి కలల సాకారం... అమరావతి అజరామరం

2-5pg2exHMNWJQE.qxd:2-5pg2exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1





ఢిల్లీలో గురువారం ఎపిజె అబ్దుల్ కలాం వర్సిటీలో యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్ రచించిన 'చునౌతియా ముఝే పసంద్ హై' పుస్తకాన్ని ఆవిష్కరించి, బుక్ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# సిఐడి కస్టడీకి రాజ్ కసిరెడ్డి

>> కసిరెడ్డి తప్పించుకుని తిరిగే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులోనే ఆతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ తరువాత అక్కడి నుంచి విజయవాడకు తీసుకువచ్చి రాత్రంతా కూడా సిట్ అధికారులు విచారణ జరిపారు. ఆపై తెల్లారి కూడా మరోసారి కసిరెడ్డిని విచారించారు సిట్ అధికారులు. ఈ సందర్భంగా పలు కీలక సమాచారం రాబట్టినట్టు సమాచారం.ఈ కేసులో సిట్ సేకరించిన పలు ఆధారాలు, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి విచారణలో చెప్పిన సమాచారంతో సిట్ అధికారులు ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. అయితే తొలుత అధికారులకు కసిరెడ్డి సహకరించలేదని తెలుస్తోంది. రెండో విడత విచారణలో కొన్ని ఆధారాలతో సిట్ అధికారులు ప్రశ్నించగా.. కొన్నింటికి సమాధానాలు చెప్పగా.. మరి కొన్నింటికి తనకు సంబంధం లేదని చెప్పినట్లు తెలుస్తోంది. సిట్ విచారణ అనంతరం విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో కసిరెడ్డి వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరిచారు. కసిరెడ్డికి 14 రోజుల పాటు రిమాండ్ విధించింది కోర్టు. ఇక ఈకేసులో ముందస్తు బెయిల్ కోసం రాజ్ కసిరెడ్డి హైకోర్టును ఆశ్రయిం చారు. అయితే అక్కడ కూడా ఆయనకు నిరాశే ఎదురైంది. కసిరెడ్డి పిటిషన్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

# నిలిచిపోయిన మీ సేవలు

>> లరిగేలా ఈ సేవల చుట్టూ తిరుగుతున్నారుసమస్య ఏంటో తెలియదంటున్న నిర్వాహకులు బయోమెట్రిక్ సర్వర్‌లో లోపాలు తలెత్తాయని, అప్‌డేట్ చేసే పనిలో యంత్రాంగం నిమగ్నం అయినట్టుగా అంచనా వేసుకోవడం తప్ప ఎవరూ సమాచారం ఇవ్వడంలేదని దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతున్నారు. అప్లికేషన్ డేటా ఎంటర్ చేసిన తర్వాత ఎర్రర్ వస్తోందని ఒక్కొక్క అప్లికేషన్ ఎన్నిసార్లు డేటా ఎంట్రీ చేయమంటారని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సర్వీసును మీసేవకు అనుసంధానించిన అధికారులు సమస్య ఏమిటో చెప్పకపోవడంతో దరఖాస్తుదారులతో చీవాట్లు పడాల్సి వస్తోందని నిర్వాహకులు చెబుతున్నారు.

## మాజీమంత్రి విడదల రజిని మరిదిపై ఎసిబి విచారణ

**విజయవాడ,మే 1,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి విడదల రజిని మరిది గోపీని ఎసిబి అధికారులు కస్టడీకి తీసుకున్నారు. అంతకు ముందు విజయవాడ జిజిహెచ్‌లో ఆయనకు వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం గొల్లపూడిలోని ఎసిబి కార్యాలయంలో అధికారులు విచారిస్తున్నారు. జగన్‌ప్రభుత్వ హయాంలో పల్నాడు జిల్లా యడ్లపాడు లోని శ్రీలక్ష్మి బాలాజీ స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి డబ్బు వసూలు చేశారని ఆరోపిస్తూ ఆయన్ను హైదరాబాద్‌లో ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు. ఈకేసుకు సంబంధించి గురు, శుక్రవారాల్లో వివిధ అంశాలపై ప్రశ్నించను న్నారు.గోపిని ఉదయం 8నుండి సాయంత్రం 6 గంటల వరకు విచారించేందుకు ఇటీవల ఎసిబి కోర్టు అనుమతినిచ్చింది. న్యాయవా దులతో 3,4 సార్లు మాట్లాడేందుకు అవ కాశం కల్పించింది. ప్రస్తుతం ఆయన విజయ వాడ జిల్లాజైలులో రిమాండ్‌ఖైదీగా ఉన్నారు.

# హబ్‌గా భారత్

>> సమ్మిట్ వేవ్స్‌ను మోడీ ప్రారంభిం చారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రియేటర్లు, స్టార్టప్‌లు, ఇండస్ట్రీ లీడర్లు, పాలసీ మేకర్లను ఒకచోట చేర్చడం ద్వారా భారత్‌ను మీడియా, వినోదం డిజిటల్ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా ఉంచడం వేవ్స్ లక్ష్యమని మోదీ చెప్పారు. సామాజిక మాధ్యమాలు, ఓటీటీల్లో అసభ్య కంటెంట్‌ను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని, సమాజంలో సృజనాత్మకమైన బాధ్య తలు కలిగి ఉండటం ముఖ్యమన్నారు. మనుషులు రోబోల్లా మారకూడదని హితవు పలికిన ప్రధాని, మానవ సమాజ సున్నిత త్వాన్ని కాపాడాల్సి న అవసరాన్ని నొక్కిచె ప్పారు. మారుతున్న సాంకేతికతతో స్క్రీన్ పరి మాణం మినీగా మారుతున్నప్పటికీ భారత దేశంకథలు మెగాగామారుతున్నాయని ఆయన అన్నారు. వందల కోట్లకు పైగా కథలకు నిలయం. గత శతాబ్దకాలంగా ప్రపంచంలోని నలుమూలలా భారతదేశానికి ప్రాచుర్యాన్ని వ్యాప్తి చేయడంలో భారతీయ సినిమా విజయవంతమైంది.



మేడే సందర్భంగా ఢిల్లీలో మహిళా కార్మికులతో కలిసి నినాదాలు చేస్తున్న ఢిల్లీ సిఎం రేఖా గుప్తా, బిజెపి ఎంపి బాన్సురీ స్వరాజ్ తదితరులు

# ఓటర్ల జాబితా లింకు

>> వెల్లడించింది. దీని వల్ల మరణించిన వ్యక్తుల పేర్లను వెంటనే తొలగించడం ద్వారా ఓటర్ల జాబితా యొక్క సమగ్రతను గణనీయంగా పెంచుతుందని భావిస్తున్నారు. ఎన్నికల నింబధనలు 1960, జనన, మరణాల నమోదు చట్టం 1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది.

**ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా..!**

ఇది మాత్రమే కాకుండా ఓటింగ్ అనుభవాన్ని మెరుగు పరచడానికి, కమిషన్ ఓటరు సమాచార చీటీని మరింత ఫ్రెండ్లీగా మార్చడానికి పునఃరూపకల్పన చేసింది. ముఖ్యంగా ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్ ను మార్చాలని కూడా ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు కూడా తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతో పాటు అటు పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలు ఉంటుంది. దీంతోపాటు బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది.

# ఆదాయం

>> 56కోట్ల రూపా యలు మార్కును అధిగమించింది. ఏకంగా వడ్డీకాసుల వెంకన్నకు రానున్న మూడు నాలుగు నెలలు వేసవిసెలవుల్లో రద్దీ ఎక్కువగా ఉంటుందనేది కూడా కీలకమే. వేసవిసెలవులు ఆరంభంతో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. దీంతో స్వామివారి హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉంటుందనేది టిటిడి వర్గాల అభిప్రాయం. గత నెలలో తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 20.43లక్షల మంది వరకు చేరింది. ఏప్రిల్ నెల 20న 82,746మందికి భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు. 19న 78,821మందికి, 13న 79,100మందికి, ఏప్రిల్ 5న 78,496మంది, 6న 72,960మంది, 26న 82,811మంది భక్తులకు ఇలా సరాసరి రోజువారీగా 70వేలమంది వరకు భక్తులు మహాలఘులో గోవిందుడ్ని దర్శనం చేసుకున్నారు. గతంకంటే ఆలయంలో క్యూలైన్ల నిర్వహణ సాఫీగా ఉండటం, తోపులాట లేకుండా సామాన్యభక్తులకు జయవిజయుల వరకే ప్రశాంతంగా వెంకన్నను దర్శించుకునేలా ఆలయ అధికారులు చూస్తుండటం ప్రత్యేకత. కాగా గత ఏడాది ఏప్రిల్‌లో 101కోట్ల రూపాయలు హుండీ ఆదాయం లభించింది.

# పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

>> క్షలు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు, పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. భ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం ఎనిమిదిన్నర గంటలకే చేరుకోవాలని, గ్రేస్ పీరియడ్ తో కలుపుకొని 9:45 నిమిషాలవరకు మాత్రమే అనుమతి ఇస్తారని అన్నారు. వారికి సంబంధించిన గుర్తింపు కార్డులతో హాజరు కావాలన్నారు. పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ముఖ్యంగా త్రాగునీరు, అవసరమైన మందులతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన పరీక్ష కేంద్రం పేరు అభ్యర్థి వ్రాసే పరీక్ష కేంద్రం ఒకే విధంగా ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని,144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. విద్యుత్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు.

# ప్రజలు గర్వపడేలా 'అమరావతి' నిర్మాణం

>> స్వయం ఆధారిత ప్రాజెక్టున్న సిఎం, వచ్చే 3 ఏళ్లలోనే అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తామని చెప్పారు. సాక్షి మీడియాలో వచ్చేవి ఎప్పుడూ తప్పుడు వార్తలేనన్న చంద్రబాబు, వైఎస్సార్సీ నేతలు చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని ధ్వజమెత్తారు.

తెలుగుదేశం ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మే 2న జరగుతున్న అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి పార్టీ ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. రాజధానిలో చేపట్టే 49 వేల కోట్ల పనులకు మోడీ శంకుస్థాపన చేస్తారని ముఖ్యమంత్రి వెల్లడించారు. వీటితో పాటు వర్చువల్ విధానంలో రాష్ట్రంలో డిఆర్డీవో,డిప్లీట్,ఎన్‌హైఐ,రైల్వేస్‌కు సంబంధించి 57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మోడీ చేతుల మీదుగా జరగనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు స్వర్ణాంధ్ర విజన్2047 రూపొందించుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా రాజధానికి భూములు సమీకరించామన్న చంద్రబాబు, రాష్ట్ర భవిష్యత్ కోసం రైతులు భూములు ఇచ్చారని కొనియాడారు. కేంద్రం సహకారంతో రాజధానికి ప్రపంచ బ్యాంకు, ఎడిబి రుణం ఇచ్చాయని గుర్తు చేశారు. కర్నాటక వాళ్లు మా బెంగళూరు, తెలంగాణ ప్రజలు మా హైదరాబాద్, తమిళనాడు వాసులు మా చెన్నై అని అని ఎలా చెప్పుకుంటారో, మన రాష్ట్ర ప్రజలు కూడా మా అమరావతి అని గర్వంగా చెప్పుకునేలా నిర్మిస్తామని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిలో టిడిపి పాత్ర చెరగనిదన్న చంద్రబాబు, హైదరాబాద్ వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం వస్తోందని వివరించారు. కష్టపడ్డ కార్యకర్తలను గుర్తిస్తూ నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. జిల్లాల పర్యటనకు వెళ్లిన సమయంలో ఇప్పటికే 8 నియోజకవర్గాల కార్యకర్తలతో నేరుగా సమావేశమయ్యానని గుర్తు చేశారు. పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలన్న ఆయన, ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో మూడు పార్టీల కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. మెడ మీద కత్తి పెట్టినా పార్టీ జెండా వదలని కార్యకర్తలకే తన ప్రాధాన్యమని స్పష్టం చేశారు. కార్యకర్తల మనోభావాలకు విరుద్ధంగా ఏ నాయకుడూ వ్యవహరించడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. తాను ప్రభుత్వానికి ఎంత ప్రాధాన్యత ఇస్తానో, కార్యకర్తలకు కూడా అంతే ఇస్తానని స్పష్టం చేశారు. కడపలో మహానాడును ఘనంగా నిర్వహించుకుందామన్న చంద్రబాబు, ఏ ఎన్నికలు జరిగినా ఎన్డీఏనే గెలవాలని పిలుపునిచ్చారు. రాజధాని పునఃప్రారంభ వేడుకకు కుటుంబ సభ్యులతో కలిసి రావాలంటూ భూములిచ్చిన అమరావతి రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆత్మీయ ఆహ్వానం పలికారు. ఉండవల్లిలోని తన నివాసంలో అమరావతి అన్నదాతలతో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే అంశం వీరి మధ్య చర్చకు రాగా 2024 వరకు రెండు రాష్ట్రాలకూ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉందని, ఇప్పుడు ఆ ఇబ్బంది లేదని ముఖ్యమంత్రి అన్నట్టు రైతులు తెలిపారు.

అమరావతిలోనూ భవిష్యత్‌లో అంతర్జాతీయ విమానాశ్రయం, క్రికెట్ స్టేడియాల నిర్మాణాలకు మరికొంత భూమి అవసరమవుతుందని దీనికి అనుగుణంగా అదనంగా భూసమీకరణ చేస్తున్నట్టు సిఎం వారికి తెలిపారు. స్వచ్ఛందంగా భూములిచ్చిన రాజధాని రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా, నష్టం జరిగేలా ఏ కార్యక్రమం, నిర్ణయం ఉండదని చంద్రబాబు భరోసానిచ్చారు. అన్నదాతలకు తనకు మధ్య దూరం ఉండదని వారి ప్రయోజనాలకు విరుద్ధంగా ఏమీ జరగదని హామీ ఇచ్చారు.

భవిష్యత్‌లో కృష్ణా నదిపై మరో మూడునాలుగు వంతెనలు, ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వస్తాయని చంద్రబాబు వివరించారు. రాజధాని ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల త్యాగాలకు గుర్తుగా ఓ స్మారకాన్ని నిర్మించాలని కోరగా శాతవాహనుల నుంచి అమరావతి ఉద్యమం వరకూ ప్రతి విషయాన్ని, పరిణామాన్ని క్రోడీకరిస్తూ మ్యూజియం ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. రాజధాని పరిధిలోని గ్రామాల్లో ప్రస్తుతం నివాసం ఉంటూ పట్టాలులేని వారికి పట్టాలివ్వాలని కోరగా త్వరలోనే ఇళ్ల పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టున్న సీఎం, వచ్చే 3 ఏళ్లలోనే అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తామని చంద్రబాబు, చెప్పారు.ఎరాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్షమని సీఎం స్పష్టం చేశారు. దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే వస్తున్నాయని వెల్లడించారు. విశాఖపట్నంలో టీసీఎస్ స్థాపన ద్వారా భారీగా ఉద్యోగాలు లభిస్తాయననారు. భోగాపురం విమానశ్రయాన్ని కూడా శరవేగంగా నిర్మిస్తున్నామన్నారు. శ్రీసిటీలో ఎల్‌జీ కంపెనీ 5 వేల కోట్లతో పెట్టుబడులు పెట్టనుందని వివరించారు. విశాఖలో ఉర్సా కంపెనీ పెట్టుబడులు పెట్టేందుకు ఎకరా భూమిని కోటి 50 లక్షలకు కేటాయిస్తే 99 పైసలకే ఇచ్చామని వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు వాస్తవాలు తెలిపి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని నేతలకు సూచించారు. వైఎస్సార్సీపీ నేతలు చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని ధ్వజమెత్తారు. వైన్, మైన్, శాండ్, ల్యాండ్ ఇలా అన్నింటిలోనూ దోచుకున్నారని దుయ్యబట్టారు. అమరావతిలో అభివృద్ధి మొదలైంది, ఇక అమరావతి అన్‌స్టాపబుల్‌గా ముందుకెళ్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. అమరావతితో పాటు ఏపీ అభివృద్ధిపైనా దృష్టి సారించామన్నారు. విశాఖలో ఆర్సెలర్ స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు కానుందని స్పష్టం చేశారు. విశాఖ అత్యధిక ఉక్కు తయారు కేంద్రంగా మారుతుందన్నారు. తిరుపతిని కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతపురం, కర్నూలు జిల్లాలను కలిపి నాలెడ్జ్ హబ్‌గా మారుస్తామన్నారు. మేకిన్ ఇండియా ద్వారా 500 బిలియన్ డాలర్ల తయారీ పరిశ్రమలు రానున్నాయని వెల్లడించారు. డ్రోన్ రంగం ప్రాధాన్యత గుర్తించి ఓర్వకల్లులో డ్రోన్ సిటి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఓర్వకల్లులో శాటిలైట్ లాంచింగ్ కోసం ఏర్పాట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# రామ్‌లల్లాను దర్శించుకున్న హనుమాన్‌గఢీ ప్రధాన పూజారి

**అయోధ్య,మే 1:** పురాతన సంప్రదాయాన్ని పక్కనపెట్టి అయోధ్యలో కొలువైన రాముడిని దర్శించుకున్నారు హనుమాన్ గఢీ ఆలయ ప్రధాన అర్చకుడు మహంత్ ప్రేమ్ దాస్. బుధవారం అక్షయ తృతీయ సందర్భంగా రాంలల్లాను దర్శించుకోవడానికి ఆయన ఊరేగింపుగా రామాలయానికి వెళ్లారు. ఈ వేడుకలో ఏనుగులు, ఒంటెలు, గుర్రాలు భాగమయ్యాయి. ప్రధాన అర్చకుడి వెంట నాగ సాధువులు, వారి శిష్యులు, భక్తులు ఉన్నారు. బుధవారం ఉదయం 7.30 గంటలకు సరయూ నది తీరానికి చేరుకుని, అక్కడ పుణ్యస్నానాలు ఆచరించిన మహంత్ ప్రేమ్ దాస్ నదిలో క్షీరాభిషేకం చేసి, 11 మీటర్ల పొడవైన వస్త్రాన్ని అందులో విడిచిపెట్టారు. అనంతరం అయోధ్యకు ఊరేగింపుగా చేరుకున్నారు. మహంత్ ప్రేమ్ దాస్ శోభా యాత్ర రామ్ పథ్ మీదుగా రామాలయ ప్రాంగణానికి చేరుకుని పూజలు చేశారు.

బాలరాముడికి 56 రకాల వంటకాలను నైవేద్యంగా సమర్పించారు. అంతకుముందు సరయూ నదిలో పుణ్య స్నానమాచరించిన తర్వాత నాగ సాధువులతో కలిసి ఇటీవలే పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన పర్యటకుల మృతికి నివాళిగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అదే సమయంలో బాబ్రీ మసీదుకు చెందిన ఇక్బాల్ అన్సారీ రామమందిరం గేటు నంబర్ 3 వద్ద మహంత్ ప్రేమ్ దాస్‌కు స్వాగతం పలికారు. చరిత్రలో తొలిసారిగా హనుమాన్ గఢీ ఆలయ మహంత్ అయోధ్య రామయ్య దర్శనానికి వస్తున్నారని తెలిపారు. అయోధ్యలో సంప్రదాయం ప్రకారం ఆయన్ను స్వాగతించామని వెల్లడించారు. హనుమాన్ గఢీ ఆలయ ప్రధాన అర్చకుడు మహంత్ ప్రేమ్ దాస్ అయోధ్య పర్యటన నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు.

జిల్లా మేజిస్ట్రేట్ నిఖిల్ కుమార్, ఎస్ ఎస్పీ రాజ్కరణ్ నయ్యర్, ఇతర అధికారులు బందోబస్తును పర్యవేక్షించారు. సరయూ నదిలో మహంత్ పుణ్యస్నానమాచరించిన తర్వాత రామాలయానికి ఊరేగింపుగా వెళ్లారని, భక్తులను మరొక మార్గం గుండా తరలించామని ఎస్ఎస్పీ రాజ్ కరణ్ తెలిపారు. ఊరేగింపు కారణంగా ఎవరికీ ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. అయోధ్యలో ఉన్న హనుమాన్ గఢీ దేవాలయం దాదాపు 32 ఎకరాల్లో విస్తీర్ణంలో ఉంది. శతాబ్దాలుగా వస్తున్న ఆచారాల ప్రకారం ఆలయ అధిపతి (గద్దీ నషీన్) జీవితాంతం మందిర ప్రాంగణం నుంచి బయటకు వెళ్లరు. 18వ శతాబ్దంలో ఆలయ స్థాపనతో మొదలైన ఈ సంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోంది. అయితే ఆలయ ప్రధాన అర్చకుడు మహంత్ ప్రేమ్ దాస్ ఇటీవల రామాలయాన్ని దర్శిం చాలనే కోరికను వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని నిర్వాణి అఖాడా దృష్టికి తీసుకెళ్లగా అక్కడి సభ్యులు దీనికి ఆమోదం తెలిపారు. ఈ క్రమంలో మహంత్ ప్రేమ్ దాస్ 288 ఏళ్ల ఆచారాన్ని పక్కన పెట్టి అయోధ్య రామయ్యను దర్శించుకున్నారు

## వారం - వర్జ్యం

తేది : 02-05-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
పంచమి ఉ.9.18
ఆరుద్ర మ.1.09
వర్జ్యం రా.12.54-2.28
దు.ఉ.8.16-9.07, 2) మ.12.31-1.22
శుభసమయం : ఉ.6.10-6.55
రాహుకాలం – ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఆత్మీయులతో ఉత్సాహంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. వస్తులాభం.

**వృషభం:** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ఉద్యోగాలలో పదోన్నతులు, హోదాలు పొందుతారు.

**మిథునం:** శుభకార్యాల రీత్యా ఖర్చులు పెరుగుతాయి. కుటుంబ సభ్యుల నుండి సహాయసహకారాలు అందిస్తారు.

**కర్కాటకం :** పనులలో విజయం సాధిస్తారు. జీవితభాగస్వామి నుండి ధన లాభం పొందుతారు. విందు, వినోదాలు.

**సింహం:** వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగాలలో కొత్త ఆశలు పెరుగుతాయి. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కన్య :** సన్నిహితులతో ఏర్పడిన మాటపట్టింపులు పరిష్కరించు కుంటారు. పనుల్లో ప్రతిబంధకాలు ఏర్పడతాయి.

**తుల :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. ప్రయాణాలలో లాభాలు.

**వృశ్చికం:** కుటుంబంలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఋణదాతల ఒత్తిడులు ఎక్కువైతాయి.

**మకరం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ప్రయాణాలలో తొందరపాటు తగదు.

**కుంభం:** అనుకోని అతిథుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఇంటా బయిటా ప్రోత్సాహం.

**మీనం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సిట్ అదుపులో రాజ్ కసిరెడ్డి పిఎ

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణంలోకేసులో మరో కీలక నిందితుడు రాజ్ కేసిరెడ్డి పిఎ పైలా దిలీప్‌ని సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నిందితుడు చెన్నై నుంచి విదేశాలకు పరారయ్యేందుకు ప్రయత్నించారు. దుబాయ్ పారిపోయేందుకు చెన్నై ఎయిర్ పోర్టుకు చేరుకున్న దిలీప్‌ను ముందస్తు సమాచారంతో సిట్ అధికారులు పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఎదుట హాజరుకావాలని పైలా దిలీప్‌కు ఇప్పటికే సిట్ బృందం నోటీసులు జారీ చేసింది. పైలా దిలీప్ పోలీసుల ముందు హాజరుకాకుండానే దేశం విడిచి వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. డిజిటల్, ఫోన్ లోకేషన్ ద్వారా పీఏ కదలికలపై సిట్ బృందం నిఘా పెట్టింది. ఈ క్రమంలో దిలీప్‌ను చైన్నై ఎయిర్‌పోర్టులో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే విజయవాడ నుంచి చెన్నై ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిట్ అధికారులు దిలీప్‌ను అదుపులోకి తీసుకున్నారు. విజయవాడ నుంచి చెన్నై వెళ్లిన సిట్ బృందం.. పిఎ దిలీప్‌ను అదుపులోకి తీసుకుని ఈరోజు రాత్రికి విజయవాడకు తీసుకువస్తున్నట్లు సమాచారం. మద్యం కుంభకోణానికి సంబంధించి రాజ్ కేసిరెడ్డి పిఎ వద్ద కీలక సమాచారం ఉన్నట్లు సిట్ బృందాలు భావిస్తున్నాయి.

# 'జిప్‌మెర్'కు ప్రభుత్వ సాయం

>> భత్యాల్ని పుదుచ్చేరి ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద యానాం కేంద్రాన్ని నెట్‌వర్క్ ఆసుపత్రిగా గుర్తించాలని డాక్టర్ నేగి కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అందించే సాయానికి బదులుగా ప్రభుత్వ వైద్యుల్ని లెప్రోస్కోపీ, అయవ మార్పిడి చికిత్సలు, రోబోటిక్ సర్జరీల వంటి విభాగాల్లో పుదుచ్చేరిలోని యానాంలోని జిప్‌మెర్ లో శిక్షణ ఇస్తామని డాక్టర్ నేగి మంత్రికి వివరించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన జిప్‌మెర్ శిక్షణ వల్ల ఆంధ్రప్రదేశ్ వైద్యులకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన వివరించారు. జిప్‌మెర్ యానాం కేంద్రం ద్వారా చుట్టుపక్కల ఉన్న తెలుగు ప్రజలకు కలిగే ప్రయోజనాలతో పాటు ప్రఖ్యాత జిప్‌మెర్ లో రాష్ట్ర ప్రభుత్వ వైద్యులకు లభించే ఆధునిక శిక్షణ మరియు సీనియర్ రెసిడెన్సీ, డిఆర్‌పి ప్రోగ్రాంల కింద రాష్ట్ర వైద్య విద్యార్థులకు జిప్‌మెర్ సర్టిఫికెట్ ద్వారా ఒనగూరే ప్రయోజనాల్ని దృష్టిలో పెట్టుకుని జిప్మెర్‌కోరికమేరకు వివిధఅంశాలపై తగుసాయాన్ని అందించడానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ అంగీకరించారు. ఈ మేరకు నిర్దిష్ట ప్రతిపాదనల్ని అందజేయాలని మంత్రి సూచించారు.

# సింహగిరిపై కమిటీ దర్యాప్తు షురూ

>> ఈ నిర్మాణం ప్రసాద్ స్కీం పరిధిలో ఉన్నదా? లేదా? అన్న అంశం కీలక పాత్ర కానుంది. ఈ నిర్మాణం అధికారికంగా చేసిందేనా ? అలా అయితే ఇందుకు సంబంధించి లిఖితపూర్వకంగా ఆదేశాలు ఏమైనా ఉన్నాయా? అన్న ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది. అదేవిధంగా నాణ్యత అంశం కూడా క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టనున్నారు. త్రిసభ్య కమిషన్ చైర్మన్ సురేష్ కుమార్ మాట్లాడుతూ సింహాచలం దేవస్థానంలో ప్రమాదం రాష్ట్ర ప్రజలను కలిసి వేసిందని అన్నారు.ఈరోజు దేవాదాయ, పర్యాటక శాఖ అధికారులు, చందనోత్సవం కు ఏర్పాట్లు చేసిన అధికారులను,కాంట్రాక్టర్ ను విచారించామని, ప్రమాద స్థలాన్ని పరిశీలించి శాంపుల్స్‌ను సహకరించాము. నాసిరకంగా గోడ నిర్మించడం వలనే ప్రమాదం జరిగినట్టు కనిపించింది. వారం పది రోజుల వ్యవధిలోనే గోడ నిర్మాణం జరిగింది. చందనోత్సవం కోసం తాత్కాలికంగా గోడ నిర్మాణం చేసినట్లు చెబుతున్నారు.టెంపులు మాస్టర్ ప్లాన్ నిబంధనలకు అనుకూలంగా జరిగిందా లేదా అనేది నిర్ధారిస్తాం అని, కాంట్రాక్టర్‌తో పాటు అనుమతి ఇచ్చిన అధికారులు ఎవరు.. వాళ్ళ ప్రమేయం పైన విచారణ జరుగుతుందని అన్నారు. విచారణ పూర్తి చేసి మూడు రోజులలో ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందిస్తాము. వైఫల్యాలు, లోపాలు, సూచనలతో నెలరోజుల్లో సమగ్ర నివేదిక అందజేస్తామని అన్నారు.

# మన సైనికుల ధైర్యాన్ని దెబ్బతీస్తారా?

## ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసినపిటిషనర్‌పై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై న్యాయ విచారణ జరపాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది. సైనికుల మనోధైర్యాన్ని దెబ్బ తీయకండంటూ పిటిషనర్‌ను కోరింది. గురువారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ ఈ పిటిషన్ విచారణపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ పిటీషన్ దాఖలు చేసే ముందు ఈఅంశంలోని సున్నితత్వాన్ని చూడాలని పిటీషనర్‌కు సూచిం చారు. ఈ తరహా ప్రజాప్రయోజన వ్యాజ్యం వేసేందుకు బాధ్యతతో వ్యవహరిం చాలంటూ హితవు పలికింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు చేతులు కలిపి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అందులో మీ కర్తవ్యాన్ని సైతం నిర్వహించాలని పిటీషనర్‌తో పేర్కొన్నారు. అంతేకాదు న్యాయమూర్తుల పని వివాదాలపై నిర్ణయం తీసుకోవడమే తప్ప విచారణలు నిర్వహించడం కాదని జస్టిస్ సూర్యకాంత్ ఈసందర్భంగా స్పష్టంచేశారు. పహల్గాంలో ఉగ్రదాడి జర గడం వల్ల 26 మంది మృతిపై న్యాయ కమిషన్ ఏర్పాటు చేసి రిటైర్డ్ న్యాయమూర్తి చేత విచారణ జరపాలంటూ పిటీషనర్ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో న్యాయ మూర్తి పైవిధంగా స్పందించారు. మనం ఎప్పటినుండి దర్యాప్తులో నైపుణ్యాన్ని సంపా దించాం మీరు రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని దర్యాప్తు చేయమని అడుగు తున్నారు. వారు తీర్పు మాత్రమే చెప్పగలరు. మమ్మల్ని ఆదేశాలు జారీ చేయ మని అడగకండని పిటిషనర్‌ను న్యాయమూర్తి మందలించారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో కాకుండా బయట చదువుతోన్న విద్యార్థులపై జరుగుతోన్న దాడులను సైతం ఈ పిటిషన్‌లో స్పష్టం చేయడం పట్ల న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ దాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారణ జరుపుతోన్న సంగతి తెలిసిందే. సాయుధ దళాల దెబ్బతీసే చర్యలు మానుకోవాలని హెచ్చరించింది. ఈదేశంలోని ప్రతిపౌరుడు ఉగ్రవాదంపై పోరాడటానికి చేతులు కలిపిన కీలకమైన సమయం ఇది" అని జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. బాధ్యత వహించండి. మీరు దేశం పట్ల కొంత బాధ్యతతో మెలగాలి. ఇదేనా మార్గం దయచేసి ఇలా చేయకండి. పదవీ విరమణ చేసిన హైకోర్టు లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎప్పటినుండి ఇటువంటిఅంశాలను (ఉగ్రవాదం) దర్యాప్తు చేయడా నికి నిపుణుడిగా మారారు మేము దేనినీ అంగీకరించడం లేదు. దయచేసి మీరు ఎక్కడికివెళ్లాలనుకుంటున్నారో అక్కడికి వెళ్లండి అని ధర్మా సనం వ్యాఖ్యానిం చింది. పిటిషనర్ ఫతేష్‌కుమార్‌సాహు వ్యక్తిగతంగా పిటి షన్ను ఉపసంహ రించుకోవడానికి అనుమతించింది. పహల్గాం ఘటనకు సంబం ధించి రిటైర్డ్ జడ్జి చేత విచారణ జరిపించాలంటూ పిటిషనర్లు దాఖలు చేసిన పిల్‌పై సుప్రీంపై ఘాటుగా స్పందించింది. ఇలాఉండగా, జమ్మూ కశ్మీర్‌కు చెందిన ముగ్గురు నివాసితులు ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఉగ్రవాద దాడిపై జవాబుదారీతనం నిర్ధారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయా ల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించారు. పిటిషనర్లు ఫతేష్ కుమార్ షాహు, మొహమ్మద్‌జునైద్, విక్కీ కుమార్ ఈ పిటిషన్ దాఖలుచేశారు. కేంద్రపాలిత ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాలలో పౌరుల భద్రతను నిర్ధారించ డానికి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని కేంద్రం, జమ్మూకాశ్మీర్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, జాతీయ దర్యాప్తు సంస్థలను ఆదేశించాలని వారు తమ పిటిషన్లో కోరారు. అయితే, సుప్రీం కోర్టు దీనిని కొట్టిపారేయడమే కాకుండా పిటిషనర్లకు, వాళ్ల తరపు న్యాయవాదికి చురకలంటించింది.


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
2-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 90 పేజీలు: 12 వెల: 6.50

బంగ్లా బోర్డర్ వెంబడి నిరంతర పహారా

ఖనిజాల ఒప్పందంపై ఎట్టకేలకు ఉక్రెయిన్-రష్యా సంతకం 5లో

## ప్రజలు గర్వపడేలా
# 'అమరావతి' నిర్మాణం



### కృష్ణా నదిపై నాలుగు వంతెనలు, ఇన్నర్‌రింగ్ రోడ్లు
### రాష్ట్ర సమగ్రాభివృద్ధి కూటమి సర్కార్ లక్ష్యం: సిఎం చంద్రబాబు

**విజయవాడ.మే1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలు ఇది మా రాజధాని అని గర్వంగా చెప్పుకునే రీతిలో అమరావతి నిర్మాణం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.స్వయం సంపద సృష్టితోనే అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు. రాజధానితో పాటు అన్ని ప్రాంతాల సతమతుల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఉండవల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయం నుంచి తెలుగుదేశం ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్ స్థాయి కార్యకర్తలతో సిఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గత పాలకులు మూడు రాజధానుల పేరుతో రాజధానిని నిర్వీర్యం చేశారని చంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు, రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించిందన్నారు. గత ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు చెప్పామని గుర్తు చేశారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకెళ్తున్నందున ఆర్థిక కష్టాలున్నా ఈ 10 నెలల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. వచ్చే నెలలోనే అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభించటంతో పాటు పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తిచేస్తామని పునరు ద్ఘాటించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత ఆకాంక్ష తీరే విధంగా రాజధాని నిర్మాణం ఉంటుందని సిఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణంద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరిన్ని చేపట్టవచ్చున్నారు. రాజధాని >>2




### జననమరణాలతో ఓటర్ల జాబితా లింకు
### ఎన్నికల సంఘం తాజా నిర్ణయం

**న్యూఢిల్లీ,మే 1 :** ఓటర్ల జాబితా కచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి, ఓటర్ల సేవలను క్రమబద్ధీకరించడానికి భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం మూడు ప్రధాన కార్యక్రమాలను ప్రారంభించింది. ముఖ్యంగా జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితాను అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపింది. ఇందుకోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి మరణాల సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఎప్పటికప్పుడు తీసుకుంటామని వెల్లడించింది. కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితా లింక్ చేస్తున్నట్లుప్రకటించింది. ఓటర్ల జాబితా కచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి, ఓటర్ల సేవలను క్రమబద్ధీకరించడానికి భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితాను అనుసంధానం చేయనున్నట్లు ప్రకటించింది. అయితే ఇందుకోసం జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్జీఐ) నుంచి మరణాల సమాచారన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఎప్పటికప్పుడు తీసుకుంటామని పేర్కొంది. దీని ద్వారా అత్యంత కచ్చితత్వంతో ఓటరు జాబితాను నవీకరించే వీలు ఉంటుందని వెల్లడించింది.

ఓటర్ల జాబితా కచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి, ఓటర్ల సేవలను క్రమబద్ధీకరించడానికి భారత ఎన్నికల కమిషన్ మూడు ప్రధాన కార్యక్రమాలను ప్రారంభించింది. మార్చిలో జరిగిన ప్రధాన ఎన్నికల అధికారుల సమావేశం తర్వాత.. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నాయకత్వంలో ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్ బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి సమక్షంలో ఈ సంస్కరణలను ప్రకటించారు. ముఖ్యంగా పత్రికా ప్రకటన ద్వారా గురువారం రోజు ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు.

నమోదిత మరణాలకు సంబంధించి సమాచారాన్ని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓ) సకాలంలో పొందే వీలు ఉంటుంది. చనిపోయిన వారి కుటుంబీకుల నుంచి విజ్ఞప్తి వచ్చేంత వరకు వేచి చూడకుండా.. ఆర్జీఐ నుంచి సమాచారం వచ్చిన వెంటనే బూత్ స్థాయి అధికారులు వారి గ్రామాల్లోకి వెళ్లి సమాచారాన్ని ధ్రువీకరించు కుంటారని ఎన్నికల సంఘం >>2

### వినోదరంగ హబ్‌గా భారత్
#### వేవ్స్ సదస్సు ప్రారంభించిన మోడీ



**ముంబయి, మే 1:** అంతర్జాతీయ ప్రతిభ, సృజనా త్మకతల కోసం ప్రపంచ వేదిక నిర్మాణానికి వేవ్స్ పునాది వేస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. భారత్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చిత్ర నిర్మాణం, డిజిటల్ కంటెంట్, గేమింగ్, ఫ్యాషన్, మ్యూజిక్, కాన్సర్ట్‌లకు భారతదేశం కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న వేళ ప్రపంచ ప్రతిభకు ఒక వేదికను అందించే సామర్థ్యం వేవ్స్‌కు ఉంటుందని ప్రధాని తెలిపారు. ముంబయిలో తొలి గ్లోబల్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్మెంట్ >>2

### ప్రధాని మోడీ సభకు
# ఏర్పాట్లు పూర్తి
### మంత్రులు నారాయణ, పయ్యావుల, కొల్లు రవీంద్ర, నాదెండ్లలు సమీక్ష

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని మోదీ అమరాతి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేసారు.పటిష్టమైన వేదిక నిర్మాణం చేసారు. సభాస్థలంలో మంత్రులు,ప్రముఖులు,ప్రజలు కూర్చుని వీక్షించడానికి ప్రత్యేక ఏర్పాటు చేసారు.మంచినీరు ఇతర అంశాల్లో పూర్తి స్థాయిలోచర్యలు తీసుకున్నారు.ఏపీ సచివాలయ వెనుక ఈ సభ జరుగుతుంది.అక్కడికి చేరుకోవడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసారు.వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేసారు. అత్యవసర వైద్యసేవలు అందుబాటులో ఉంచారు. ఏర్పాట్లపై వేదిక వద్ద మంత్రుల కమిటీ సమావేశమైంది. సమావేశానికి మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్ తదితరులు హాజరయ్యారు. శుక్రవారం ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లు, భద్రత, సభకు హాజరయ్యే ప్రజలకు సౌకర్యాలపై మంత్రులు సమీక్షించారు. సమావేశం అనంతరం మంత్రులు మాట్లాడుతూ రాజధాని కార్యక్రమం మనది అనే భావన అందరికీ వచ్చిందని అన్నారు. అమరావతి పునఃప్రారంభ కార్యక్రమం ఏర్పాట్లు 95 శాతం పూర్తయ్యాయని అంతే కాకుండా సభ కోసం ఏర్పాట్లు కూడా అన్ని బాగా జరిగాయని తెలిపారు. జిల్లాల నుంచి వచ్చేవారికి ఇబ్బందిలేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

**రైతుల త్యాగం మరువలేనిది:**

జగన్ మూడు రాజధానుల పేరుతో పెట్టిన హింస అందరూ చూసామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంత్రులు, అధికారులు అందరూ కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. శుక్రవారం మధాహ్నం 3.20 గంట లకు ప్రధాని వస్తారని తెలిపారు. 29 గ్రామాల ప్రజలను, రైతులను స్వయంగా సీఎం ఆహ్వానించారని అమరావతి నిర్మాణంలో రైతుల త్యాగం మరువలేనిదని కొనియాడారు. సభా ప్రాంగణం రెడీ అయ్యిందని పార్కింగ్‌కు సంబం ధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

### యానాం 'జిప్‌మెర్'కు
# ప్రభుత్వ సాయం
### వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,మే1,ప్రభాతవార్త్రినిధి:** యానాంలోని జిప్‌మెర్ సూపర్ స్పెషాలిటీ వైద్య కేంద్రం సేవల్ని అందించడానికి అవసరమైన సహకారాన్ని సమకూర్చటానికి రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అంగీకరించారు. కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి (పాండిచ్చేరి)లో భాగమైన యానాంలో ప్రఖ్యాత జిప్‌మెర్ (జవహార్ లాల్ నెహ్రూ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్) నిర్మించిన 100 పడకల సూపర్ స్పెషాలిటీ సెంటర్ ద్వారా ప్రజలకు సేవలందించడానికి రాష్ట్ర ప్రభుత్వ సాయాన్ని కోరింది.

ఈ విషయంపై యానాం మాజీ శాసన సభ్యుడు, పుదుచ్చేరి మాజీ ఆరోగ్య శాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు, పుదుచ్చేరి లోని జిప్‌మెర్ డైరెక్టర్ డాక్టర్ వి.యస్.నేగి ఉన్నతాధికారులు రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి, డిఎంఇ డాక్టర్ నరసింహం ఇతర ఉన్నతాధికారులతో సచివాలయంలో చర్చించారు.యానాంలో జిప్‌మెర్ సెంటర్ నిర్మాణం పూర్తయిందని, వివిధ మల్టీ స్పెషాలిటీ విభాగాల్లో సేవలందించడానికి అవసరమైన సిబ్బందిని సమకూర్చాలని కృష్ణారావు కోరారు. యానాం జనాభా 80 వేలు మాత్రమే అయినప్పటికీ ఆనుకుని ఉన్న ఆంధ్రప్రదేశ్ జిల్లాల నుంచి భారీ స్థాయిలో పలు అవసరాల కోసం ప్రతి రోజూ యానాంకు వస్తారని, జిప్ మెర్ కేంద్రం సేవలు తెలుగు ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తాయని, కనుక తగు సాయాన్ని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రూ.91 కోట్ల ఖర్చుతో యానాంలో నెలకొల్పిన జిప్‌మెర్ సూపర్ స్పెషాలిటీ కేంద్రం అందించనున్న సేవలు, తద్వారా రాష్ట్ర ప్రజలకు ఒనగూరే మేలు, ఈ కేంద్రాన్ని నడపటానికి అవసర మైన డాక్టర్లు, నర్సులు, పారా టెక్నికల్ సిబ్బంది వివరాల్ని డైరెక్టర్ నేగి మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు వివరించారు.

ఈ కేంద్రం ద్వారా అందించే సేవల్ని పొందే వారిలో 75 శాతం మంది చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వస్తారు కనుక ఈ కేంద్రాన్ని నడపడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎంతో ప్రయోజనం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రసూతి సేవలు, పిల్లల వైద్యం, మత్తు వైద్యం, శస్త్ర చికిత్స వంటి వివిధ సూపర్‌స్పెషాలిటీ విభాగాల్లో నిపుణులైన డాక్టర్లను, నర్సులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డెప్యుటేషన్ పై నియమించాలని జిప్‌మెర్ డైరెక్టర్ డాక్టర్ నేగి కోరారు. అవసరాల మేరకు సీనియర్ రెసిడెంట్ డాక్టర్లను, డిస్ట్రిక్ట్ రెసిడెన్సీ ప్రోగ్రాం (డిఆర్‌పి)కింద పీజీవిద్యార్థుల్ని యానాం కేంద్రంలో పోస్ట్ చేయాలని కూడా కోరారు. వారికి తగు వసతి సదుపాయాల్ని కల్పించడంతో పాటు, డెప్యుటేషన్ అలవెన్స్‌తో కూడిన జీత >>2

### సింహాగిరిపై కమిటీ దర్యాప్తు షురూ

**సింహాచలం, మే 1, ప్రభాతవార్త :** శ్రీవరహాలక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో చందనోత్సవం సందర్భంగా జరిగిన దుర్ఘటనపై గురువారం దర్యాప్తు మొదలైంది. ప్రభుత్వ నియమించిన ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ గురువారం సింహాగిరి వచ్చి దర్యాప్తు ప్రారంభించారు. 72 గంటల్లో నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆనంద నిలయంలో విచారణ కొనసాగుతుంది. దేవాదాయశాఖ కమిషనర్, రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, జాయింట్ కలెక్టర్, పలువురు అధికారులు సంఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణం జరిగిన తీరు అక్కడున్న శిధిలాలను పరిశీలించారు. అనంతరం విచారణ మొదలుపెట్టారు కేంద్ర ప్రభుత్వ ప్రసాద పథకంలో భాగంగా నిర్మాణ బాధ్యత తీసుకున్న పర్యాటక శాఖ ఇంజనీరింగ్ అధికారులు సింహాచలం దేవస్థానంఇంజనీరింగ్ అధికారులను అడిగి వివరాలు సేకరిస్తున్నారు. >>2




# భానుడి భగభగలు
### రాష్ట్రంలో పెరిగిన ఉష్ణోగ్రతలు

**విజయవాడ, మే1,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో గురువారం గరిష్ట ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయి. ఉత్తరాంధ్ర, రాయలసీమ, ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడతో సహా పలు పట్టణాలో సగటు ఉష్ణోగ్రతలు 24 డిగ్రీలు ఉన్నాయి,అక్కడక్కడ చిన్నపాటి వానలు పడ్డాయి.దాదాపు రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఉక్కపోత కొనసాగుతుంది.వడగాలు అధికంగా ఉన్నాయి. వడగాల్పులకు ఎన్టీఆర్ జిల్లాలో ఇద్దరు మృతి చెందారు.ఈ నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం, చిత్తూరు జిల్లాలు మినహా రాష్ట్ర వ్యాప్తంగా మే నెలలో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణశాఖ తెలిపింది. వర్షాలు కూడా సాధారణం కంటే ఎక్కువగానే ఉంటాయని అంచనా వేస్తోంది. ఉత్తర కోస్తా మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో కోస్తాంధ్రలో ఆకాశం మేఘావృతమై, అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని ఐఎండీ తెలిపింది. శుక్రవారంలో కొన్ని ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుంచి 42 డిగ్రీల మధ్యలో నమోదవుతాయని అంచనా వేసింది. బుధవారం నంద్యాల జిల్లా దొర్నిపాడులో 42.7 ఉష్ణోగ్రత నమోదైంది. అనకాపల్లి, ప్రకాశం, నంద్యాల, కాకినాడ, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. ద్రోణి, ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో దక్షిణాది రాష్ట్రాల్లో ఈ వారంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. భూమధ్య రేఖకు సమీపంలో పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉన్నాయి. రాబోయే నెల రోజుల్లో ఎల్‌నినో తటస్థంగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మే నెల మొదటి వారంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి అనంతపురం, చిత్తూరు, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో తేలికపాటి వానలకు అవకాశముందని పేర్కొంది. రాబోయే ఐదు రోజుల్లో రాయలసీమలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుంచి 45 డిగ్రీల మధ్యలో నమోదవుతాయని అంచనా వేసింది. శని, ఆదివారాల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ తెలిపారు. శుక్రవారం అంటే రేపు పార్వతీపురం మన్యంలో 8 మండలాలు, విజయనగరంలో 5, శ్రీకాకుళంలో 4 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 21 మండలాల్లో వడగాలులు వీయొచ్చన్నారు. గురువారం నంద్యాల జిల్లా దొర్నిపాడులో 43.8, పెద్దదోర్నాల (ప్రకాశం)లో 43.7, అట్లూరు (వైఎస్సార్)లో 43.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

### రూ. 100 కోట్లు దాటిన వెంకన్న
# హుండీ ఆదాయం



**తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నూతన ఏడాదిలో వరుసగా నాల్గవనెల ఏప్రిల్ లోనూ హుండీ ఆదాయం వందకోట్ల రూపాయలు పైగానే చేకూరింది. గత ఏప్రిల్‌నెలలో భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా 107.56కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. భక్తుల సంఖ్య తగ్గినా కానుకల రూపంలో ఆదాయం మాత్రం తగ్గలేదు. దేశవిదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవం శ్రీవేంకటేశ్వం స్వామి దర్శనానికి తిరుమలకు భారీగా తరలివస్తున్నారు. పైగా రానున్న మూడు నెలలు వేసవి సెలవుల నేపథ్యంలో మరింతగా భక్తుల రద్దీ పెరిగే అవకాశంఉంది. తమ మొక్కు బడుల్లో భాగంగా భక్తులు కానుకల రూపంలో హుండీకి నగదు, నగలు సమర్పించుకోవడం జరుగుతుంది. దీనికి నిదర్శనంగా ఏప్రిల్ నెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే ఏప్రిల్ 1న 5.09కోట్లు రూపాయలు, 21వతేదీ హుండీకి 4.79కోట్లు రూపాయలు, 29న 4.35 కోట్లు, 3వతేదీ 4.51కోట్లు రూపాయలు, 7వతేదీ 4.16కోట్లు రూపాయలు, ఏప్రిల్ 8న 3.93కోట్లు, 14న 3.58కోట్లు వరకు ఆదాయం లభించింది.

ఇక నెలలో వరుసగా సరాసరి 3.50కోట్ల రూపాయలవరకు ఆదాయం చేకూరింది. సరాసరి 30 రోజులకు సంబంధించి 107. >>2

### రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిపోయిన
# మీ సేవలు

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవ సేవలు నిలిచి పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కుల ధ్రువీకరణ పత్రం మొదలుకొని స్కాలర్ షిప్ వరకు ఇలా ప్రతి అవసరానికి దరఖాస్తు చేసుకోవాలంటే మీ సేవ కేంద్రానికి వెళ్లక తప్పదు. మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తరువాతే సంబంధిత కార్యాలయాల నుంచి ధ్రువీకరణ పత్రాలు జారీ అవుతాయి. ఈ సర్టిఫికెట్లు కూడా మీ సేవ కార్యాలయాల నుంచే తీసుకోవాల్సి ఉంటుంది. ఈప్రక్రియ ప్రస్తుతం నిలిచి పోయింది. ధ్రువీకరణ పత్రాలకోసం ప్రజలు చెప్పు >>2



### లిక్కర్ స్కాం కేసు
# సిఐడి కస్టడీకి రాజ్ కసిరెడ్డి

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డికి బిగ్ షాక్ తగిలింది. రాజ్ కసిరెడ్డిని సిఐడి కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం నుంచి ఏడు రోజుల పాటు విచారించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు రాజ్ కసిరెడ్డి విచారణకు న్యాయస్థానం అంగీకారం తెలిపింది. ఈ విచారణ ద్వారా రాజ్ కసిరెడ్డి వెనుక ఉన్న సూత్రధారుల వివరాలను రాబట్టాలని సిఐడి అధికారులు చూస్తున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డిని ఇటీవలే పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి కసిరెడ్డికి అనేక మార్లు సిఐడి అధికారులు నోటీసులు జారీ చేశారు. విచారణకు హాజరుకాకుండా >>2

### ఎపిపిఎస్సీ గ్రూప్-1 మెయిన్స్
# పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్సీ) గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలకు చేయవలసిన ఏర్పాట్లపై గురువారం డిఆర్వో యం. లక్ష్మీ నరసింహం నగరంలోని కలెక్టరేట్ ఆయన చాంబర్లో కళాశాలల ప్రిన్సిపాల్స్, ఎపిపిఎస్సీ అధికారులు, లైజనింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ లైజనింగ్ ఆఫీసర్లు, వెన్యూ సూపర్ వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో యం. లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ ఎపిపిఎస్సీ మెయిన్స్ పరీక్షలకు నగరంలో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కేఎస్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల, పడమటలంక, బెంజ్ సర్కిల్. బిఎస్ఆర్కె మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, బిఎస్ఆర్‌కే కాంప్లెక్స్,జమ్మి చెట్టు సెంటర్ మొగల్రాజపురం.గాంధీజీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, పోలీస్ స్టేషన్ పార్క్ రోడ్ ఎదురుగా వన్ టౌన్. సివిఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, గవర్నర్ పేట,బిషప్ అజరయ్య బాలికల జూనియర్ కళాశాల, రెడ్ సర్కిల్.కెవిఆర్ జూనియర్ కళాశాల, మసీద్ స్ట్రీట్, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ భవానిపురంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈపరీక్షలకు 1801 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. పరీ >>2

2-05Pg9exHMNWJQE.qxd:2-05Pg9exHMNWJQE.qxd 1/1/02 7:37 AM Page 1



## పారిశ్రామికనోడ్‌ల అభివృద్ధికి రూ.3035 కోట్లతో టెండర్లు

**రాజంపేట అర్బన్, మే1 ప్రభాతవార్త** రాష్ట్రంలో వైజాగ్ చెన్నై, హైదరాబాద్‌బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధిలో ముందడుగు పడింది. ఈ రెండు కారిడార్ల పరిధిలోని ఉమ్మడి కడప జిల్లాలోని కొప్పర్తి, కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు నోడ్ ల అభివృద్ధికి రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) టెండర్లను ఆహ్వానిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.వైజాగ్ చెన్నై కేంద్ర పారిశ్రామిక కారిడార్ అభివృద్ధిలో భాగంగా కొప్పర్తిలో పారిశ్రామిక నోడ్ ను 2596 ఎకరాలలో 1264.44 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతారు. హైదరాబాద్‌బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ లో భాగంగా ఓర్వకల్ పారిశ్రామిక కారిడార్ను 2624 ఎకరాల విస్తీర్ణంలో 1771.19 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులు చేపడతారు.

ఈ రెండు పారిశ్రామిక రోడ్లను అభివృద్ధి చేసేందుకు ఏపీఐఐసీ టెండర్లు పిలిచింది. ఈ రెండు పార్కుల అభివృద్ధి కోసం డిజైన్లు, నిర్మాణం, మౌలిక సదుపాయాలు, నిర్వహణ కోసం టెండర్లు పిలవడం జరిగింది. బిడ్లు సమర్పించేందుకు జూన్ 12 చివరి గడువుగా నిర్ణయించింది. ఈపీసీ పద్ధతిలో పనులు చేపట్టాల్సి ఉంది.

## రక్తం ధారపోసి పనిచేసేవారు లేకపోతే ఏ నిర్మాణం జరగదు

### ఇక నుంచి ఉపాధి కూలీలను ఉపాధి శ్రామికులుగా పిలుస్తాం

**ఉపాధి హామీ పథకం రాష్ట్రానికి, దేశానికి ఒక వరం : డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్**



**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైన పరిస్థితుల్లో పంచాయతీరాజ్ నిధులు రాష్ట్రానికి ప్రాణవాయువు అయ్యాయని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్రాభివృద్ధికి వెన్నెముకగా మారిందని తెలిపారు. దాదాపు 46 లక్షల 94 వేల కుటుంబాలు 75 లక్షల 23 వేలమంది శ్రామికులు సొంత గ్రామాల్లోనే ఉపాధి పొందుతున్నారని వెల్లడించారు. సి.కె.కన్వెన్షన్ హాలులో మేడే ఉత్సవాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు. ఉపాధి హామీ శ్రామికులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ "ఉపాధి హామీ పథకం రాష్ట్రం, దేశానికి ఒక వరం. గత ఆర్థిక సంవత్సరంలోనే రూ.10,669 కోట్లు ఖర్చు చేశాం. కేవలం వేతనాలకే రూ.6,194 కోట్లు ఖర్చు చేశాం. మెటీరియల్ కింద రూ.4,023 కోట్లు ఖర్చు చేశాం. పల్లెపండుగలో భాగంగా ఇప్పటికి రూ.377.37 కోట్లతో 21,564 గోకులాలు పూర్తి చేశాం. గోకులాల వల్ల ప్రతి రైతుకు నెలకు రూ.4,200 అదనపు ఆదాయం వస్తుంది. రూ.60.75 కోట్లు ఖర్చు పెట్టి 13,500 పశువుల తొట్టెలు పూర్తి చేయగలిగామంటే శ్రామికులకు జై అనాల్సిందే. రూ.317.91 కోట్లతో 63,582 ఎకరాల్లో పండ్ల తోటలు వేశాం. ఉపాధి శ్రామికుల సంక్షేమం మాకు చాలా ముఖ్యం" అని పవన్ కల్యాణ్ తెలిపారు. రక్తం ధారపోసి పనిచేసేవారు లేకపోతే ఏ నిర్మాణం జరగదు. ఇప్పటి నుంచి ఉపాధి కూలీలను ఉపాధి శ్రామికులుగా పిలుస్తాం. మిగతా వృత్తుల్లో ఉన్నవారిలాగా శ్రామికులు కూడా గొప్పవారే. వైఎస్సార్సీపీ హయాంలో ఆంధ్రప్రదేశ్ ను అప్పుల పాలు చేశారు. మద్యనిషేధం పేరు చెప్పి గత ప్రభుత్వం వ్యాపారం చేసింది. మద్యం కుంభకోణానికి పాల్పడి రూ.3,200 కోట్లు కొల్లగొట్టారు. పంచాయతీరాజ్ నిధులు రాష్ట్రానికి ప్రాణవాయివు అయ్యాయి" అని పవన్ కల్యాణ్ తెలిపారు.ఈ ఏడాది లక్షా 55 వేల ఫాం పాండ్లు నిర్మిస్తాం. లక్ష ఎకరాల్లో పండ్లతోటలు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 5 వేల కిలోమీటర్ల డ్రెయిన్లు నిర్మిస్తాం. పనిచేసే వారికి తగిన గౌరవం ఇవ్వాల్సిందే. వేసవిలో నీటి కొరత పరిష్కారం కోసం వార్ రూం ఏర్పాటు చేస్తాం. వర్షపు నీటిని వృథా చేయొద్దు. ఇంటింటా ఇంకుడుగుంతలు ఏర్పాటు చేయాలి. గత ప్రభుత్వంలో గ్రామీణ నీటి సరఫరా పథకాల ఫిల్టర్ బెడ్లు కూడా మార్చలేదు. ప్రైవేటు ఆర్వో ప్లాంట్ల నిర్వహణ సరిగా లేక నాణ్యమైన నీరు రావటం లేదు. ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు నిర్వహించి అధికారులు శుద్ధమైన నీరు అందించాలి" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేన కార్యకర్తల బీమా పరిహారం సొమ్ము పెంచాలని ఆలోచిస్తున్నట్లు ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తెలిపారు. అంతకుముందు మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో సభ్యత్వ కిట్ల పంపిణీలో సేవలు అందించిన వాలంటీర్లతో ఆయన సమావేశమయ్యారు. జన సైనికులు, వీర మహిళల ప్రేరణే జనసేన పార్టీకి శ్వాస అని పవన్ తెలిపారు. కార్యకర్తల బలమే తనకూ ప్రధాన శక్తి అని, వారంతా తన ఆత్మ బంధువులని వ్యాఖ్యానించారు. ఉపాధి శ్రామికులకు బీమా అందించడం వెనక జనసేన స్ఫూర్తి ఉందని చెప్పారు.

# తిరుమల సమాచారం

## ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.17లక్షలు విరాళం



**తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు తమవంతుగా విరాళాలందిస్తున్నారు. గురువారం ఉదయం టిటిడి ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన వారాహి చలనచిత్రం వ్యవస్థాపకుడు, సినీనిర్మాత సాయికూరపాటి 17లక్షలు రూపాయలు డిడిలను విరాళంగా ఇచ్చారు. ఈ విరాళాన్ని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి దాత అందించారు. భక్తులకు మధ్యాహ్నం భోజనం వడ్డించేందుకు వినియోగించాలని దాత కోరారు. కాగా తిరుమలలో అన్నప్రసాదం భవనంలో భక్తులకు ఒకరోజు వితరణకు 44లక్షలు రూపాయలు టిటిడి వెచ్చిస్తోంది. ఈ ఖర్చును కొందరుదాతలు తమ పుట్టినరోజు, పెళ్ళిరోజు, ఇంకా వారికి ఇష్టమైన రోజు వారివారి ఆర్థిక స్థోమతను బట్టి ఒకపూటకు అయ్యే ఖర్చును విరాళాల రూపంలో అందిస్తుండటం అభినందనీయం.

## వెంకన్న దర్శనంతో అందరికీ మంచి జరగాలి



**తిరుమల,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం తెలంగాణ ఎంఎల్‌సి సుంకరిరాజు, ఎంపి అప్పలనాయుడు వేర్వేరుగా తిరుమలకు వచ్చారు. ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కొబ్బరికాయలు నాణ్యత బావుందా?

### - డాలర్లు,అగరబత్తుల అమ్మకాలు ఎలా ఉన్నాయి!

### - భక్తులతో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనం కోసం వచ్చిన మీరు ఆలయం వెలుపల అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకోవడం ఉంటుందని, కౌంటర్లో విక్రయిస్తున్న కొబ్బరికాయలు నాణ్యత బావున్నాయా అంటూ టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి భక్తులను పలకరించారు. కొబ్బరికాయలు పరిమాణం, నాణ్యతను ఆయన ఆకస్మికంగా గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. ఆలయానికి ఎదురుగా ఉన్న టిటిడి ప్రచురణల విక్రయశాలను తనిఖీ చేశారు. ఇక్కడ కొబ్బరికాయల విక్రయాల కౌంటర్‌లో కొబ్బరికాయల నాణ్యత పరిశీలించారు. ఇటీవల కొబ్బరికాయలు చిన్నవిగా ఉండటం, అఖిలాండం వద్ద సమర్పించుకున్న కొన్ని లోపల కుళ్ళిపోయినట్లు ఉండటంతో భక్తుల ఫిర్యాదుతో ఆయన తనిఖీలు చేపట్టారు. కొబ్బరికాయలు నిర్దేశిత పరిమాణంలో ఉన్నాయా అనేది స్వయంగా పరిశీలించడంతో కౌంటర్లో సిబ్బంది మరింత అప్రమత్తమయ్యారు. ఇక్కడే భక్తులను పలకరించి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అలాగే టిటిడి అగరబత్తీల విక్రయాలు, పంచగవ్యఉత్పత్తుల విక్రయాలుపై కూడా గమనించారు. డాలర్ల కౌంటర్‌లను తనిఖీ చేసి అమ్మకాలపై ఆరా తీశారు. భక్తులకు సంయమనంతో సేవలందించి,ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని, ఏదేని సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ తనిఖీల్లో విఎస్ఒ అల్లంసురేంద్ర, అదనపు ఇఒ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. కొబ్బరికాయల నిల్వను పరిశీలించారు. వేసవిసెలవుల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు ఏర్పాట్లుచేసుకోవాలన్నారు.

## తిరుపతిలో ఆన్‌లైన్ మోసం

**తిరుపతి,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** ఆన్‌లైన్‌లో స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడి పెడితే రెండింతలు అవుతుందని నమ్మించిన మోసగాళ్ళు ఓ బిటెక్ విద్యార్థి సైబర్‌నేరస్తుల వలలో పడ్డాడు. ఏకంగా తన తల్లిఅకౌంట్‌నుండి 6లక్షలు రూపాయలు పెట్టుబడిగా పెట్టి మోసపోయాడు. దీనిపై తిరుపతి రూరల్ ఎంఆర్‌పల్లి సిఐ చిన్నగోవిందు కేసునమోదు చేశారు. చంద్రగిరి కొప్పరవాండ్లపల్లికి చెందిన మెకానికల్ డిప్లొమో విద్యార్థి స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడి పెడితే అదిక లాభాలు వస్తాయని ఫేక్‌యాప్ ద్వారా వాట్సాప్‌లింక్ కు అతని తల్లి అకౌంట్ నుండి 6,56,607రూపాయలు లావాదేవీలుగా పెట్టుబడి పెట్టాడు. లాబాలు వచ్చిన సొమ్మును డ్రా చేసుకోవడానికి మరో 10లక్షలు రూపాయలు జమచేయాలని సైబర్‌నేరస్తుడు నమ్మించాడు. అప్పటికే మోసపోయినట్లు గుర్తించిన విద్యార్థి 1930కి ఫిర్యాదు చేయడంతో బాగోతం వెలుగుచూసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చీకటి పనులకు నిలయంగా మార్కెటింగ్ కమిటి ఆవరణ

### పాలకమండలి లేక గాడితప్పుతున్న పాలన!

### బూజుపట్టిన ఛైర్మెన్ ఛాంబర్: ఆవరణలో మద్యం బాటిల్స్

**శ్రీకాళహస్తి, మే 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మార్కెటింగ్ కమిటికి ఏడాదిన్నరగా పాలకమండలి లేదు.దాంతో ఛైర్మెన్ ఛాంబర్ బూజుపట్టింది. ఇక్కడి అధికారి పట్టించుకోక పోవటంతో చాంబర్‌లోని ఛైర్మెన్ కుర్చిలో చెత్తా చెదారం దర్శనమిస్తుంది. ఇక ఆవరణలో ఎక్కడ పడితే అక్కడ మద్దం సీసాలు దర్శనమిస్తున్నాయి.వీటిని శుభ్రం చేసుకునే తీరిక కూడా కమిటి సిబ్బందికి ఉన్నట్టు లేదు. ఇక నిబంధనలకు నీళ్ళొదిలి ఇష్టారాజ్యం చెక్‌పోస్టులు ఏర్పాటు చేసుకొని మామూళ్ల వసూళ్ళు చేసుకుంటూ గడుపుతున్నట్లు ఆరోపణలు న్నాయి. శ్రీకాళహస్తి వ్యవసాయ ఎకమిటికి ఏడాదిన్నరగా పాలకమండలి లేదు.గత ప్రభుత్వ హాయాంలో సుమారు పది నెలల పాటు పాలకమండలి లేకుండానే సాగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు కమిటి నియామకం ఓ కొలిక్కి రాలేదు. అధికారుల పర్యవేక్షణలోనే సాగుతుంది.పాలకమండలి లేకపోవటంతో పరిపాలన అధికారుల ఇష్టారాజ్యంగా మారింది. మార్కెట్ కమిటికి వ్యాపారులు, రైతులు సెస్ రూపంలో ఆదాయ వనరులను కల్పిస్తారు.గతంలో మార్కెట్ కమిటి సారధ్యంలో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే వారు. నేడు ఆ వాతావరణం లేదు.సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో మార్కెట్ కమిటి పరిపాలనా భవనాలు, పక్కనే ఆర్‌డిఓ కార్యాలయం,సంత మార్కెట్, గోదాములు న్నాయి. అయితే మార్కెట్ కమిటి కార్యాలయం పక్కన కొంత స్థలం ఖాళీగా ఉంది. ఇక్కడ పరిస్థితి పరిశీలిస్తే మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. మరి ఇక్కడ మద్యం సీసాలుఎలా వచ్చాయన్నది ప్రశ్నార్థకం. ఏ వ్యవసాయమార్కెట్ కమిటి అధ్వర్యంలో అయినా 25 కిలో మీటర్లకు ఒక చెక్‌పోస్టును ఏర్పాటు చేసుకోవాలి. అయితే శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి అధికారులు నియోజకవర్గం చుట్టూ 'చెక్‌పోస్టులు' ఏర్పాటు చేసుకున్నారు.పరిస్థితి పరిశీలిస్తే బుచ్చినాయుడుకండ్రిగలో తొట్టంబేడు మండలానికి సంబంధించి న వ్యవసాయ మార్కెట్ కమిటి చెక్ పోస్టు ఉండగా ంరెండు కిలో మీటర్ల దూరంలోనే శ్రీకాళహస్తివ్యవసాయమార్కెట్ కమిటి చెక్‌పోస్టుఉ ంది.చెక్‌పోస్టులను పరిశీలిస్తే పల్లమాల,ఎంజిఎం సర్కిల్ వద్ద, బసవయ్య పాళెం ఫ్లైఓవర్ కింద,మేర్లపాక, ఏర్పేడు, మల్లవరం, రేణిగుంట వద్ద ఏర్పాటు చేసుకు న్నారు. ఈ చెక్‌పోస్టుల వద్దఆటోకు రూ.100 లు,లారీకి రూ.500లు మామూళ్ళు వసూలు చేసుకుంటూ పబ్బం గడుపుతున్నారని వాపోతున్నారు. కమిటి(ప్రభుత్వానికి సెస్సు మాట దేవుడెరుగు అక్కడ పని చేసే వారికి మాత్రం రోజూ కాసుల పంట పండుతుందనే విమర్శలున్నాయి. శ్రీకాళహస్తి వ్యవ సాయమార్కెట్ కమిటికి పాలకమండలి నియామకం ఎంతో అవసరం. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచాయి.అయితే ఈ కమిటి పగ్గాలను రిజర్వేషన్ల నేపథ్యంలో మహిళలకు కేటాయించినట్లు సమాచారం.మరో దశలో మార్కెట్ కమిటి నియామకం జరగనున్నట్లు సమాచారం.ఈ నేపథ్యంలో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి



పాలకమండలి లేక గాడితప్పుతున్న పాలన! బూజుపట్టిన ఛైర్మెన్ ఛాంబర్: ఆవరణలో మద్యం బాటిల్స్

## ఎన్టీఆర్ టౌన్‌షిప్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ఫీజుల్లో రాయితీ

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం లోని ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్‌లలో (ఎంఐజీ లేఅవుట్లు) ప్లాట్ల రిజిస్ట్రేషన్ ఫీజులపై ప్రభుత్వం రాయితీ ప్రకటించింది. కొనుగోలుదారులపై ఫీజు భారం తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ప్లాట్ మొత్తం విలువపై 7.5% రిజిస్ట్రేషన్ ఫీజు మధ్య ఆదాయ వర్గాలకు భారం కావడంతో...వారిలో ఆందోళన వ్యక్తమైంది. దాంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నూతన విధానం ప్రకారం ఒకే ప్లాట్ రెండు దస్తావేజుల క్రింద రెండు రకాల ఫీజులతో రిజిస్ట్రేషన్ చేయించుకునే వెసులుబాటు ఉంటుంది. మొత్తం అమ్మకం ధరలో బేస్ ప్రైస్ క్రింద 60%,డెవలప్‌మెంట్ ఛార్జీల క్రింద మిగిలిన 40 శాతం మొత్తానికి రెండు దస్తావేజులు రాసుకోవచ్చు. 60% మొత్తంపై 7.5%,మిగలిన 40% మొత్తానికి 0.5% చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజులను సర్కారు వసూలు చేయనుంది. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా మధ్య ఆదాయ వర్గాల (ఎంఐజీ) కోసం రాజధాని ప్రాంత ప్రాధికార సంస్థ(సిఆర్‌డీఏ),విశాఖ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ తదితర పరిధిల్లో ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్‌లు ప్రారంభించారు. వీటిలో ఇప్పటికే లాటరీ ద్వారా ప్రజలకు ప్లాట్లు కేటాయించారు.

## తుమ్మా విజయకుమార్‌రెడ్డి విచారణకు సహకరించకపోయినా చర్యలు తీసుకోవచ్చు

### - ఎసిబి అధికారులకు స్వేచ్ఛనిచ్చిన హైకోర్టు

విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి: ఐ అండ్ పీ ఆర్ పూర్వ కమీషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డిపై అవినీతి ఆరోపణలతో ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తుకు సహకరించకపోతే్డపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు ఆ శాఖ అధికారులకు స్వేచ్ఛనిస్తున్నట్లు హైకోర్టు పేర్కొంది. ఎప్పుడు అవసరమైతే అప్పుడు దర్యాప్తునకు సహకరిస్తానని విజయకుమార్‌రెడ్డి తరపు న్యాయవాది ఇచ్చిన హామీని నమోదు చేసింది.ముందస్తు బెయిలు పిటీషన్‌ను పరిష్కరించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లిఖార్జునరావు ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. వైకాపా హయాంలో ప్రకటనల జారీ,బిల్లుల చెల్లింపుల్లో ఒక ప్రచురణ, ప్రసార సంస్థకు దోచిపెట్టేలా తుమ్మా విజయకుమార్‌రెడ్డి వ్యవహరించారంటూ ఏపీ మీడియా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఢిల్లీబాబు రెడ్డి ఏసిబీకి ఫిర్యాదు చేశారు. ప్రాథమిక విచారణ .జరిపిన ఏసిపి విజయ్‌కుమార్‌రెడ్డిని ప్రధాన నిందితునిగా పేర్కొంటూ కేసు నమోదు చేసింది.ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం ఆయన హైకోర్టును ఆశ్రయించారు. విచారణలో ఏసిబీ తరపున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ,దర్యాప్తునకు సహకరించేలా పిటీషనర్‌ను ఆదేశించాలన్నారు. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి.ముందస్తు బెయిలు పిటీషన్‌ను పరిష్కరిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

## భద్రత మరింత పటిష్టం! అలిపిరి వద్ద ప్రత్యేకంగా ఎపిఎస్‌పి చెక్‌పోస్టు

### తిరుమలకొచ్చే అన్ని మార్గాల్లో నిరంతర తనిఖీ - ఎస్పీ హార్షవర్ధన్‌రాజు

**తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ యాత్రాస్థలంగా, ఆధ్యాత్మిక్షేత్రంగా విరాజిల్లుతున్న తిరుపతినగరంతోబాటు హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో భద్రతను మరింతగా పటిష్టంచేసేదిశగా తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చే అన్ని ప్రవేశ మార్గాల్లో వాహనాలను, భక్తును క్షుణ్ణంగా నిరంతరం తనిఖీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటికే తిరుపతి అలిపిరిలో సప్తగిరి తనిఖీ కేంద్రం ఉండగా అదనంగా కొత్తగా ఏపిఎస్‌పి చెక్‌పోస్టును ఏర్పాటుచేయాలని కూలంకుషంగా చర్చించి నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల తిరుమలకు అసాంఘిక శక్తులు, నిషేధిత పదార్థాలు తీసుకురాకుండా నియంత్రించడమేగాక పూర్తిగా తిరుమలను భద్రతావలయంలో ఉంచేందుకు దోహదపడుతుంది. ప్రస్తుత పరిణామాలు, పరిస్థితుల్లో తిరుపతి,తిరుమల భద్రతపై జిల్లా పోలీసుయంత్రాంగం కఠినమైన నిర్ణయాలు తీసుకుని అమలుచేయాలని భావించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆధ్వర్యంలో అదనపు ఎస్పీలు ఐ.రామకృష్ణ, రవిమనోహరచారి, డిఎస్పీలు భక్తవత్సలం, రామకృష్ణాచారి, రవీంద్రారెడ్డి, సిఐలు పిఎస్ రామకిశోర్, మురళీమోహన్‌రావు, ఇంటెలిజెన్స్,విజిలెన్స్ అధికారులుతో సమావేశమయ్యారు. అందరి అభిప్రాయాలుతో భద్రతావిషయంలో ముందుకు వెళ్ళనున్నారు. ఇప్పటికే తిరుమల,తిరుపతిలో భద్రతను పటిష్టంచేసి 24గంటలూ డేగకళ్ళతో పహారాకాస్తున్నారు. ఇంకా తిరుపతిలో 24గంటలూ యాత్రికుల రాకపోకలతో కిటకిటలాడుతోంది. అయితే ఇకపై అర్థరాత్రి దాటిన తరువాత అనుమానాస్పదంగా సంచరించే, కొత్తవ్యక్తులపై మరింత నిఘా ఉంచి వారి వేలిముద్రలు తీసుకునేందుకు పోలీసులు అడుగులు వేస్తున్నారు. తిరుపతి,తిరుమలలో నిత్యం తనిఖీలు చేయాలని, అనధికారిహాకర్ల భరతం పట్టాలని జిల్లా ఎస్పీ వి.హార్షవర్ధన్‌రాజు ఆదేశించారు. తిరుమలకొండదిగువన 3 సిసికెమెరాలు, కొండకు వేళ్ళేమార్గంలో 3 సిసికెమెరాలు ఏర్పాటుచేసి 24గంటలూ పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాల మధ్య సమాచారం ఉంటే నేరస్తుల కదలికలను పసిగట్టి పట్టుకోవడం సులభమవుతుందన్నారు. కీలక ప్రదేశాల్లో నిరంతరం తనిఖీలు తప్పవన్నారు.

## ప్రధాని అమరావతి సభకు వైద్య ఆరోగ్య శాఖ విస్తృత వైద్య సేవలు

**ప్రధాని అమరావతి సభకు వైద్య ఆరోగ్య శాఖ విస్తృత వైద్య సేవలు** విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి: వైద్య సేవల ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఇతర ఉన్నతాధికారులతో వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్ సమీక్షను నిర్వమించారు.ఈ సందర్భంగా అధికారులకు మంత్రికి పలు అంశాలు వివరించారు.పర్యటన ఏర్పాట్లులో భాగంగా 30 వైద్య బృందాలు, అంబులెన్సులు, 3 తాత్కాలిక ఆసుపత్రులుఎమెర్జెన్సీ స్పందనకు పూర్తి స్థాయి ఏర్పాట్లుచేసామన్నారు. సభకు హాజరయ్యే ప్రముఖులు, అతిథులు, ప్రజానీకం కోసం వైద్య సేవలందించేందుకు విస్తృత ఏర్పాట్లు చేసిన వైద్య,ఆరోగ్య శాఖ వివిధ ప్రాంతాల్లో సూపర్ స్పెషాలిటీ, స్పెషాలిటీ వైద్యులతో కూడిన 30 వైద్య బృందాల ఏర్పాటుపలు చోట్ల అందుబాటులో అడ్వాన్స్‌డ్ లైఫ్ సిస్టమ్స్ తో కూడిన 6 అంబులెన్సులు, బేసిక్ లైఫ్ సిస్టమ్స్ కూడిన మరో 21 అంబులెన్సులువిమానాశ్రయం, హెలీప్యాడ్, కాన్వాయ్ మార్గం, గ్యాలరీలు,పార్కింగ్ ప్రాంతాల్లో అంబులెన్సులతో కూడిన వైద్య బృందాలుసభాస్థలి ప్రాంతంలో ఒక్కోటి 10 పడకలతో కూడిన 3 తాత్కాలిక ఆసుపత్రులు అదనంగా అందుబాటులో 20 మెడికల్ క్యాంపులు 10 పడకల ఈ ఆసుపత్రులలో కార్డియాక్ డిఫిబ్రిలేటర్, గ్లూకో మీటరు, ఇసిజి మెషీన్, ఆక్సిజన్ సిలిండర్, నెబ్యులైజర్ వంటి 11 పరికరాలతో పాటు అందుబాటులో మందులు సభకు హాజరయ్యే వారికి మజ్జిగ, ఒఆర్‌యస్ ద్రావకం ప్యాకెట్లను అందించడానికి ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లతో కూడిన 31 బృందాల నియామకం చేసినట్లు అధికారులు వివరించారు

## నల్లమలలో అనారోగ్యంతో పెద్దపులి మృతి

### పులిమృతిపై అన్ని విధాలుగా దర్యాప్తు చేస్తాం

### ఆత్మకూరు డిప్యూటి డైరెక్టర్ సాయిబాబ



**ఆత్మకూరు,మే01,ప్రభాతవార్త:** నల్లమల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలోని ఆత్మకూరు రేంజ్‌లో గుమ్మడాపురం బీట్ సమీపంలో ఆనారోగ్యంతో పెద్దపులి మృతి చెందడం జరిగిందని ఆత్మకూరు వన్యప్రాని డిప్యూటి డైరెక్టర్ సాయిబాబ గురువారం వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా డిప్యూటి డైరెక్టర్ మాట్లాడుతూ పెద్దపులి మృతిపై అన్ని విదాలుగా దర్యాప్తు చేస్తున్నామన్నారు. పోర్‌ఎక్స్ ల్యాబ్ ద్వారా వివరాలను వెల్లడిస్తామని మీడియాకు తెలిపారు. ఈ పులి నెలరోజుల క్రితం మృతి చెందిన్నట్లు తెలిపారు. 30వతేది సాయంత్రం పులి మృతి చెందిన సమాచారం రావడంతో వెంటనే తమ సిబ్బందితో కలసి సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగిందని గుర్తు చేశారు. వెంటనే ఈ విషయాని రాష్ట్ర అటవీశాఖ ఉన్నతాధికారులకు ఎన్‌టిసిఎ పెద్దపులుల సంరక్షణ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. పెద్దపులి మృతి చెందిన ప్రదేశానికి వెళ్లి పులి యెక్క ఎముకలు, గోర్లు వాటికి సంబందించిన చర్మం స్వాదీనం చేసుకోని వన్యప్రానుల వెటర్నరి సిబ్బందితో కలసి వాటి నమునాలను సేకరించి పోర్‌ఎక్స్ ల్యాబ్‌కు పంపించే విదంగా చొరవ తీసుకున్నామన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో పెద్దపులి మృతిపై అన్ని విదాలుగా దర్యాప్తు చేసి పోర్ ఎక్స్ వివరాలను పూర్తి స్థాయిల అందిస్తామన్నారు.

## పుణ్యక్షేత్రాల్లో భద్రతా లోపాలపై కేంద్ర హోం మంత్రికి ఎంపి గురుమూర్తి ఫిర్యాదు

**వెంకటగిరి, మే 1, ప్రభాతవార్త** రాష్ట్రంలోని ముఖ్యమైన దేవాలయాల్లో పరిపాలన లోపాలు, తరచూ జరుగుతున్న భద్రతా వైఫల్యాలపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని ఎంపీ డా.మద్దిల గురుమూర్తి కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి మరోసారి లేఖ రాశారు. విశాఖపట్నం జిల్లా సింహాచలం దేవాలయంలో చందనోత్సవం సందర్భంగా గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గూర్చి ఆయనకి ఈ లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. గోడ నిర్మాణంలో సరైన ఇంజనీరింగ్ పద్ధతులు పాటించకపోవడం, నాణ్యత లేని మెటీరియల్ ఉపయోగించడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ఎంపీ ఈ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు పుణ్యక్షేత్రాలలో ఇటీవల జరిగిన సంఘటనలని ఈ లేఖ ద్వారా ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

శ్రీకాకుళం జిల్లా శ్రీకూర్మంలోని శ్రీ కూర్మనాథ స్వామి ఆలయంలో భక్తులు పవిత్రంగా బావించే అరుదైన నక్షత్ర తాబేళ్ల అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించడం, పోస్టుమార్టం చేయకుండానే వీటి దహనం చేయడం చట్టాలను, సంప్రదాయాలను ఉల్లంఘించడమే అని తెలిపారు. తిరుమలలో భద్రతా వ్యవస్థ పూర్తిగా తలకిందులైందని, జనవరి 8న వైకుంఠ ద్వార దర్శన కౌంటర్ల క్యూ లైన్లలో జరిగిన దురదృష్టకరమైన తొక్కిసలాట తర్వాత కూడా టీటీడీ పరిపాలనలో ఎలాంటి మార్పు రాకపోవడం బాధాకరం అన్నారు. ఇటీవల కాలంలో మూడంచెల భద్రతా వ్యవస్థను దాటి ఒక భక్తుడు పాద రక్షలతో సింహ ద్వారం వరకు వెళ్లడం వ్యవస్థ లోని లోపాలు కొట్టొ చ్చి నట్లు కనపడుతున్నా యని తెలిపారు. అలాగే టిటిడి గోశాలలో 100 కంటే ఎక్కువ గోవులు మరణించిన ఘటన గురించి ప్రస్తావిస్తూ గోశాల నిర్వహణలో నిర్లక్ష్యం, గోవులకి నాణ్యతలేని దాణా అందించడం, వైద్య సేవల లోపం, అజాగ్రత్త వెరసి గోవుల మరణానికి కారణమయ్యాయని ఇవన్నీ కూడా పాలనా విఫలమయింది అనేందుకు నిదర్శనాలని ఈ లేఖలో పేర్కొన్నారు.



ఎంపీ మద్దెలగురుమూర్తి

ఈ నేపథ్యంలో భద్రతా వైఫల్యలపై వెంటనే ప్రత్యేక విచారణకు ఆదేశించాలని, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి విజ్ఞప్తి చేశారు. భక్తుల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు, భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరమని ఎంపీ కోరారు.

త భారత దేశం యొక్క ఆధ్యాత్మిక వారసత్వాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరి మీద ఉందని ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి తెలియజేశారు.

2-05pg5.qxd:2-05pg5.qxd 1/1/02 6:11 AM Page 1



# పహాల్గాంకు ముందు 3 ప్రాంతాలు టార్గెట్



**శ్రీనగర్, మే 1:** పహాల్గాం దాడికి రెండు రోజుల ముందు నుంచే బైసరన్ లోయలో ఉగ్రవాదులు ఉన్నారని తెలుస్తోంది. వాస్తవానికి ఉగ్రవాదులు వేరే మూడు చోట్ల మారణకాండ సృష్టించాలని నిర్ణయించుకున్నారు. అసలు దాడి చేయాలనుకున్నది ఈ మూడు చోట్ల.. 2 రోజుల ముందే పహాల్గాంకు ఏప్రిల్ 22న, జమ్ము కశ్మీర్ లోని పహాల్గాంలో పర్యాటకులపై సాయుధ ఉగ్రవాదులు కాల్పులు జరిపిన ఘటనకు సంబంధించి సంచలన విషయాలు ఒక్కక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఉగ్రమూకలు దాడికి పాల్పడ్డ పహాల్గాంలోని బైసరన్ లోయకు రెండు రోజుల ముందే చేరుకున్నట్టు తెలుస్తోంది. ఏప్రిల్ 22 దాడికి రెండు రోజుల ముందు బైసరన్ లోయలో ఉగ్రవాదులు ఉన్నారని కూడా నివేదిక పేర్కొంది. అంతేకాదు, వాస్తవానికి ఉగ్రవాదులు మరో మూడు చోట్ల మారణకాండ సృష్టించాలని భావించినట్టు తెలుస్తోంది. అరు వ్యాలీ, ఎమ్యూజ్ మెంట్ పార్క్, బేతాబ్ వ్యాలీ ప్రదేశాలపై దాడి చేయాలని ఉగ్రవాదులు మొదట ప్రణాళిక వేసుకున్నారని నిఘా వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ ప్రదేశాలలో భద్రతా దళాలు ఉండటం వల్ల వారి ప్రణాళిక విఫలమైందని సమాచారం. బైసరన్ లోయ దాడికి సంబంధించి ఉగ్రవాదులకు నలుగురు భూగర్భ కార్మికులు సహాయం చేసినట్లు సమాచారం. దీనికి సంబంధించి అధికారులు దాదాపు 20 మంది ఉగ్రవాదులను గుర్తించగా, మరికొందరిని కూడా అరెస్టుచేశారు. దాడికి సంబంధించి మొత్తం 186 మందిని విచారిస్తున్నారు. బైసరాన్ వ్యాలీలో నరమేధానికి పాల్పడిన ఉగ్రవాదులు ఇంకా జమ్ము కశ్మీర్‌లోనే ఎన్ఐఎ అధికారులు అనుమానిస్తున్నారు. ఉగ్రఘటన జరిగి వారం రోజులు గడిచినా దాడికి పాల్పడిన

## భద్రతా దళాలతో వెనుకంజవేసిన ముష్కరులు

ముష్కరులు మాత్రం ఇంకా కశ్మీర్‌లోనే దాగి ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు ఎన్ఐఏ వర్గాలు తాజాగా వెల్లడిం చాయి. ముష్కరులు దక్షిణ కశ్మీర్‌లో తలదాచుకు న్నట్లు ఎన్ఐఏ వర్గాలు భావిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన బలమైన ఆధారాలు ఉన్నట్లు తాజాగా వెల్లడించాయి. ఒకవేళ భద్రతా బలగాలు వారిని గుర్తించి కాల్పులు జరిపితే.. కవర్ ఫైర్ చేసేలా మరింతమంది ముష్కరులను వీరికి బ్యాకప్‌గా ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తమ ఉనికి బయటపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు సదరు వర్గాలు గుర్తించాయి. ఆహార సామగ్రితోపాటు ఇతర ముఖ్యమైన వస్తువులను తమవెంట తీసుకెళ్లినట్లు గుర్తించామని ఎన్ఐఏ వర్గాలు తెలిపాయి. అటవీ ప్రాంతంలో ఎక్కువ కాలం గడిపినా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లూ చేసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. అంతేకాదు దక్షిణ కశ్మీర్ ప్రాంతంలో మరింత మంది ఉగ్రవాదులు దాక్కుని ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**మరో ఉగ్రకుట్ర గుట్టురట్టు**

దేశంలో మరో ఉగ్రదాడి గుట్టు చేసారు. పంజాబ్ పోలీసులు జాయింట్ ఆపరేషన్తో ఈ ముప్పు తప్పింది. పంజాబ్ రాష్ట్రం అమృత్‌సర్‌లోని భరోపాల్ గ్రామంలో ఈ ఉగ్రమూక బాగోతం బట్టబయలైంది. దుండగులు ఆయుధాల అక్రమ రవాణాకు ఉపక్రమిస్తోన్న తరుణంలో బీఎస్ఎఫ్, పంజాబ్ పోలీసులు చాకచక్యంగా ఉగ్రమూక ఉనికిని పసిగట్టి పెద్ద ముప్పును తప్పించారు. సరిహద్దు భద్రతా దళం, పంజాబ్ పోలీసుల సంయుక్త ఆపరేషన్లో భాగంగా అమృత్‌సర్ జిల్లాలోని సదరు గ్రామం నుండి రెండు హ్యాండ్ గ్రెనేడ్‌లతో సహా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఇవాళ బిఎస్ఎఫ్ అధికారి ఒకరు తెలిపారు. భరోపాల్ గ్రామం సమీపంలో ఈ ఆపరేషన్ జరిగింది. స్వాధీనం చేసుకున్న వస్తువులలో రెండు హ్యాండ్ గ్రెనేడ్‌లు, ఆరు మ్యాగజైన్‌లతో మూడు పిస్టళ్లు ఇంకా 50 లైవ్ రౌండ్లు ఉన్నాయి. పంజాబ్ పోలీసులతో వేగంగా సమన్వయం చేసుకోవడం వల్లే ఒక పెద్ద ఉగ్రవాద ఘటన జరగకుండా నిరోధించాం" అని బిఎస్ఎఫ్ అధికారి తెలిపారు. గత వారం రోజుల్లో భారత అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో భారీగా పట్టుబడ్డ ఆయుధాలు, పేలుడు పదార్థాల రికవరీలలో ఇది ఒకటి. కొన్ని రోజుల క్రితం, అమృత్‌సర్‌లోని సహోవాల్ గ్రామంలో ఇలాంటి ఉమ్మడి ఆపరేషన్‌లో ఐదు హ్యాండ్ గ్రెనేడ్‌లు, 4.50 కిలోల ఆర్‌డిఎక్స్, నాలుగు పిస్టళ్లు, 220 రౌండ్లు, రెండు రిమోట్ కంట్రోల్‌లు, బ్యాటరీ ఛార్జర్ స్వాధీనం చేసుకున్నారు.



# బంగ్లా బోర్డర్ వెంబడి నిరంతర పహారా

## మరింత భద్రతాకార్యాచరణ పెంచిన కేంద్రం

**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో మరిన్ని అలజడులు సృష్టించేందుకు పాకిస్థాన్ ప్రయత్నించే అవకాశాలున్నాయని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఆక్రమంలో పొరుగునున్న బంగ్లాదేశ్, మయన్మార్ సరిహద్దుల వద్ద సైతం భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని సైనిక అధికారులను నిఘా వర్గాలు అప్రమత్తం చేశాయి. బంగ్లాదేశ్‌లో కొలువు తీరిన మహ్మద్ యూనస్ సర్కార్ పాకిస్థాన్‌తో స్నేహ సంబంధాలను కొనసాగిస్తోంది. అదీకాక బంగ్లాదేశ్‌లోని తీవ్రవాద వర్గాలతో సంబంధాలు బలోపేతం చేసుకొనేందుకు పాకిస్థాన్ తీవ్రంగా ప్రయత్నిస్తోందని స్పష్టం చేశాయి. దీంతో బంగ్లాదేశ్‌ను స్థావరంగా చేసుకొని ఈతీవ్రవాద గ్రూప్‌ల ద్వారా భారత్‌లో అలజడులు రేపే అవకాశ ముందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ సరిహద్దు ప్రాంతంలో గస్తీని మరింతపెంచాలని సైనిక అధికారులను నిఘా వర్గాలు సూచించాయి. అదీకాక భారత్‌లో వక్ఫ్ సవరణ బిల్లు ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందింది. సదరు బిల్లు ఆమోదాన్ని పొందడాన్ని వ్యతిరే కిస్తూ.. భారత్, బంగ్లాదేశ్ సరిహద్దు.. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో పలు హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో ముగ్గురు మరణించగా.. వందలాది మంది తీవ్రంగాగాయపడ్డారు. మర్షిదాబాద్ జిల్లాలో ఈ హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోవడానికి బంగ్లాదేశ్‌లోని దుండగులుకారణమంటూ కేంద్రానికి నిఘా వర్గాలు ఇప్పటికే నివేదిక అందించింది. ఇదే విషయాన్ని ఆర్మీ అధికారులకు నిఘా వర్గాలు తాజాగా వివరిం చాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో మళ్లీ అలజ డులు జరిగే అవకాశముందని అభిప్రాయం వ్యక్త మవుతోంది. దీంతో బంగ్లాదేశ్, మయన్మార్ దేశా లతో సరిహద్దులుగా ఉన్న భారత్ భూభాగంగా మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అంతేకాకుండా దాడికిముందు మిలిటెంట్లలో ఒకరితో బంగ్లాదేశ్ కేర్‌టేకర్ ప్రధాని మహ్మద్ యూనస్‌మాట్లాడారన్న వార్తలు గుప్పుమన్నాయి. ఈపరిణామాల నేపథ్యంలో ఇపుడు బంగ్లాదేశ్ భారత్‌తో కయ్యానికి కాలుదువ్వుతోంది. అటుచైనా, ఇటు పాకిస్థాన్‌లు బంగ్లాకు చేరు వయ్యేందుకు తహతహలాడుతున్న క్రమంలో భారత్ సరిహద్దు మొత్తం గస్తీని, భద్రతను మరింతపెంచాలని ఆదేశాలు జారీ అయ్యాయి.



# పహాల్గాంలో మళ్లీ పర్యాటకుల సందడి

**శ్రీనగర్, మే 1:** జమ్ము కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పెహల్‌గామ్‌లో గల మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో ఉగ్ర దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడితో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ముష్కరులు సృష్టించిన నరమేధంలో 26 మంది బలయ్యారు. అయితే, ఈ దాడి తర్వాత జనం ఆ ప్లేస్‌కు వెళ్లేందుకు కాస్త వెనకడుగు వేసినప్పటికీ.. మళ్లీ పెహల్‌గామ్‌కు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో ఆ ప్రాంతానికి పర్యాటకులు క్యూ కడుతున్నారు. దాడి అనంతరం రెండు మూడు రోజులు నిర్మానుష్యంగా మారిపోయినపెహల్‌గామ్ ప్రాంతం.. ప్రస్తుతం టూరిస్టులతో కళకళలాడుతోంది. వేసవిలో కశ్మీర్ అందాలను ఆస్వాదించేందుకు టూరిస్టులు మళ్లీ పహల్‌గామ్ బాటపడుతున్నారు. అక్కడ అందమైన ప్రదేశాల్లో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు. ఫ్యామిలీతో కలిసి వ్యాలీని చుట్టేస్తున్నారు. ఫొటోలు, సెల్ఫీలు తీసుకుంటూ తెగ ఎంజాయ్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

మరోవైపు కశ్మీర్ లోయలో మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికలతో జమ్ము కశ్మీర్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ మేరకు కశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలను మూసివేసింది. లోయలో మొత్తం 87 పర్యాటక ప్రాంతాలుండగా.. అందులో 48 ప్రాంతాలను మూసివేసింది. ఆ ప్రాంతాల్లో సాయుధ బలగాలతో భద్రత కల్పించిన తర్వాతే వాటిని తిరిగి ఓపెన్ చేస్తామని వెల్లడించింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న టూరిస్ట్ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

# భారత్‌లోని పాకిస్తానీలకు కేంద్రం గుడ్‌న్యూస్!



**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో భారత్‌లోని పాకిస్థానీయులంతా స్వదేశానికి వెళ్లిపోవాలంటూ కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 30వ తేదీ లోపు వారంతా భారత్ విడిచి వెళ్లాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. అయితే ఈ ఆదేశాలపై భారత్ కాస్తా వెనక్కి తగ్గింది. ఆ క్రమంలో పాకిస్థానీయులు దేశం విడిచి వెళ్లాలంటూ జారీ చేసిన ఆదేశాలను కేంద్రం గురువారం కొంతమేర సవరించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు.. వాఘా అట్టారీ సరిహద్దు నుంచి పాకిస్థానీలు స్వదేశానికి వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులోభాగంగా సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. సరిహద్దులోని అట్టారీ, వాఘా సరిహద్దును సైతం మూసివేస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీలు దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. అందుకు ఏప్రిల్ 30వ తేదీ తుది గడువుగా నిర్ణయించింది. ఇక న్యూఢిల్లీలోని పాక్ రాయబారిని సైతం భారత్ వీడి వెళ్లాలని స్పష్టంచేసింది. అందుకు వారం రోజులు గడువు విధించింది. దీంతో చాలా వరకు భారత్‌లోని పాకిస్థానీలు దేశం వీడి స్వదేశానికి పయనమయ్యారు. అలాగే వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీల ఆచూకీ కనుగొని వారి వివరాలను సైతం కేంద్రానికి ఇవ్వాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దేశంలోని సీఎంలకు ఫోన్ చేసి మరి స్పష్టం చేశారు.

# భారత్‌తో యుద్ధమంటే పాక్‌కు వణుకే



## 1993లో సిఐఎ పత్రం

**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో భారత్ 36 గంటల్లో తమపై దాడి చేస్తుందని పాకిస్థాన్ సమాచార మంత్రి అలావుల్లా తరార్ పేర్కొనడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఈ పరిస్థితుల్లో 1993లో భారత్-పాక్ సంబంధాలపై అమెరికా నిఘా సంస్థ ఓ రహస్య అంచనాలు ప్రచురించింది. ఇస్లామాబాద్‌కు న్యూఢిల్లీ అంటే లోలోపల ఉన్న భయాలను దీనిలో వెల్లడించింది. నేషనల్ ఇంటెలిజెన్స్ ఎస్టిమేట్ (ఎన్ఐఇ) ఇరు దేశాల సంబంధాలను పరిశీలించి ఈ పత్రాన్ని తయారుచేసింది. ఒకవేళ యుద్ధం మొదలైతే.. దానికి కశ్మీర్ కారణం ఉంటుందని అంచనా వేసింది. పాకిస్థాన్ ఆ సమయంలో కచ్చితంగా వెనుకంజ వేస్తుందని తెలిపింది.

**1993 అంచనాలు ఇవి..**

నాడు ఎన్ఐఇ సిఐఎకు పనిచేసే బ్రూస్ రీడెల్ నేతృత్వంలో పత్రాన్ని సిద్ధం చేశారు. నాటికి భారత్‌లో బాబ్రీ మసీద్ ఘటన చోటుచేసుకోగా.. పాక్ అంతర్గత కలహాలతో సతమతమవుతోంది. అణ్వాయుధాల విషయం ఇంకా బాహ్య ప్రపంచానికి తెలియలేదు. నాడు సిఐఎ అంచనా ప్రకారం ఇరు దేశాల మధ్య పూర్తి స్థాయి యుద్ధం జరగడానికి 20 శాతం అవకాశం ఉంది. దీనికి తప్పుడు అంచనాలు, కవ్వింపు చర్యలు, ప్రతిచర్య, పెద్ద ఉగ్రదాడి, సైనిక విన్యాసాలపై అపోహలు, హఠాత్తుగా చెలరేగే మత విద్వేషాలు వంటివి కాణం కావచ్చని పేర్కొంది.

ఇక ఇటు భారత్ కానీ అటు పాకిస్థాన్ కానీ యుద్ధం కోరుకోవడం లేదని ఆ పత్రం వెల్లడించింది. కానీ, భారత్ ఎదుగుదలను చూసి పాక్ నిర్ఘాంతపోయి.. కశ్మీర్‌లో వేర్పాటువాద శక్తులతో చేతులు కలపడం, ఉగ్రవాదులతో జట్టు కట్టడం వంటివి చేసే అవకాశం ఉందని వెల్లడించింది. కశ్మీర్‌ను వేరు చేసేందుకు సాయుధ ఉగ్రమూకలకు శిక్షణ, ఆయుధాలు సమకూర్చడం వంటివి చేస్తుందని పేర్కొంది.

**పాక్ వ్యూహాత్మక భయం..**

అప్పటికే ఆధిపత్యం భారత్‌వైపు మొగ్గిందని పేర్కొంది. ఆర్థికంగా, సైనిక పరంగా, దౌత్యపరంగా న్యూఢిల్లీ వేగంగా ఎదుగుతోందని అభివర్ణించింది. ఇరు దేశాల మధ్య ఆ అంతరాన్ని పాక్ అందుకోలేదని వెల్లడించింది. ఆ సమయంలో భారత్‌కు కేవలం అంతర్గత సమస్యలు, ఆర్థిక వృద్ధి సవాలుగా ఉంది. నాడు పివి నరసింహారావు ప్రధానిగా, మన్మోహన్‌సింగ్ ఆర్థిక మంత్రి ఉన్నారు. ఇక పాకిస్థాన్ మాత్రం సైనిక పాలన, రాజకీయ అస్థిరత, ఆర్థిక పతనం మధ్య ఊగిసలాడుతోంది. ఆ దేశంలో భయంతోనే.. కశ్మీర్‌లో విద్వేషాలను మరింత ఎగదోసింది. ఇక ఈపత్రం కేవలం సిఐఎ మాత్రమే విశ్లేషించకుండా శ్వేతసౌధం, విదేశాంగ శాఖకు బ్రీఫింగ్ ఇచ్చేందుకు వినియోగిస్తారు. బిల్ క్లింటన్ హయాం నుంచి దక్షిణాసియాకు ప్రాధాన్యం పెరిగింది.



# అయోధ్య శిఖరంపై బంగారు కలశం

**అయోధ్య, మే 1:** అయోధ్య రామాలయ శిఖరంపై బంగారు తాపడంతో చేసిన కలశాన్ని త్వరలోనే ఏర్పాటు చేయనున్నారు. 20 గేజ్ రాగి షీట్‌కు బంగారు పూత వేసి దాన్నే ఆలయ శిఖరంపై ప్రతిష్ఠించనున్నారు. మరోవైపు, ఆలయ మొదటి అంతస్తులోని రామ దర్బార్‌లో బంగారు తలుపును ఏర్పాటు చేయనున్నారు. రామ భక్తులు కోరుకున్నట్లుగానే ఆలయ శిఖరంపై కలశాన్ని ఏర్పాటు చేయబోతున్నామని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుడు డాక్టర్ అనిల్ మిశ్రా తెలిపారు. భక్తుల కల త్వరలో నెరవేరబోతోందని చెప్పారు. కలశంపై బంగారు పూత పూసే పని జరుగుతోందని వెల్లడించారు. ప్రాకార నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని వివరించారు. బంగారు తాపడం చేయనున్న కలశం శరవేగంగా రామాలయ నిర్మాణ పనులు మరోవైపు, రామ దర్బార్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు. రామ దర్బార్‌లో బంగారు తలుపును త్వరలో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రామమందిరంలో ఏడు మండపాల నిర్మాణం త్వరలోనే పూర్తికానున్నట్లు వెల్లడించారు. రామ్ దర్బార్‌లోని విగ్రహాలు ఈ నెలలో వచ్చే అవకాశం ఉందన్నారు. ఆలయ ఈశాన్యంలో శివాలయం నిర్మాణం జరుగుతోంది. నైరుతిలో సూర్యదేవుని ఆలయం నిర్మితమవుతోంది. రామమందిరంలో ఏడు మండపాల నిర్మాణం త్వరలోనే పూర్తికానున్నాయి. అన్ని విగ్రహామూర్తులు ఆలయ సముదాయానికి చేరుకున్నాయి.

# అక్కను ప్రేమిస్తున్నాడని తమ్ముళ్ల ఘాతుకం

**న్యూఢిల్లీ, మే 1:** తమ అక్కను ప్రేమిస్తున్నాడన్న కోపంతో ఇద్దరు మైనర్లు దారుణానికి ఒడిగట్టారు. వార్నింగ్ ఇచ్చినా వినకపోవడంతో అక్క ప్రియుడ్ని చంపడానికి సిద్ధమయ్యారు. స్నేహితుడితో కలిసి ప్లాన్ వేశారు. అక్క ప్రియుడ్ని దొరకబుచ్చుకుని నడిరోడ్డుపై కత్తులతో దాడి చేశారు. ఇష్టం వచ్చినట్లు పొడిచారు. తీవ్రంగా గాయపడ్డ బాధితుడు ఆస్పత్రిలో ప్రాణాలతో పోరాడుతున్నాడు. ఈ సంఘటన ఢిల్లీలో ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే ఢిల్లీకి చెందిన లావిష్ తన కటుంబంతో కలిసి రానా పార్క్‌లోని లిబాస్‌పూర్‌లో ఉంటున్నారు. లావిష్ బదార్ పూర్‌కు చెందిన ఓ బిల్డర్ దగ్గర పని చేస్తున్నాడు. షాలీమార్ భాగ్‌లోని లయన్ బ్లడ్ సెంటర్‌లో పని చేస్తున్న ఓ యువతితో అతడికి పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఈ ప్రేమ విషయం యువతి ఇద్దరు తమ్ముళ్లకు తెలిసింది. వారు ఈ ప్రేమను వ్యతిరేకించారు. తమ అక్కకు దూరంగా ఉండాలంటూ గతంలో కొన్నిసార్లు లావిష్‌కు వార్నింగ్ ఇచ్చారు. అయితే, లావిష్‌మాత్రం వారి వార్నింగ్ పట్టించుకోలేదు. దీంతో అతడ్ని చంపాలని నిశ్చయించుకున్నారు. మరో మిత్రుడి సాయం తీసుకున్నారు. మంగళవారం నాలుగు గంటల సమయంలో అతడిపై దాడికి తెగబడ్డారు. పట్ట పగలు నడిరోడ్డుపై అతడ్ని కత్తులతో పొడిచారు. లావీష్‌కు వారి నుంచి తప్పించుకోవడానికి పరుగులు పెట్టాడు. ఒంటి నిండా గాయాలతో ఉన్న అతడ్ని చూసిన పాదచారులు.. వెంటనే దగ్గరలోని బాబా సాహెబ్ అంబేద్కర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు.

# రాణా నమూనాలు సేకరణకు కోర్టు అనుమతి



**న్యూఢిల్లీ, మే 1:** ముంబయి ఉగ్రదాడి కేసులో ప్రధాన సూత్రధారి తహవ్వుర్ హుస్సేన్ రాణా వాయిస్, చేతిరాత నమూనాలను సేకరించేందుకు దిల్లీ కోర్టు అనుమతి ఇచ్చింది. నమూనాలను సేకరించాలని బుధవారం ఎన్ఐఏ అభ్యర్థించగా, ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి చందర్ జిత్ సింగ్ ఈ మేరకు ఆమోదం తెలిపారు. ఇక సోమవారమే రాణా ఎన్ఐఏ కస్టడీని దిల్లీ కోర్టు పొడిగించింది. ఇదివరకు విధించిన 18రోజుల కస్టడీ గడువు ముగియడం వల్ల రాణాను కోర్టు ముందు హాజరుపర్చారు. ఈ క్రమంలోనే ప్రత్యేక కోర్టు మరో 12 రోజులపాటు కస్టడీకి పొడిగించింది. ఇక ఎన్ఐఏ కస్టడీలో ఉన్న రాణాను ఇటీవల ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు విచారించగా, తప్పించుకునే విధంగా సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. విచారణకు ఏ మాత్రం సహకరించలేదని సమాచారం. 26/11 ముంబయి ఉగ్రదాడులతో తనకు ఎలాంటి సంబంధం లేదని విచారణలో రాణా వెల్లడించినట్లు తెలుస్తోంది. ఇక తహవ్వుర్ రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. ముంబయి దాడులకు ముందు ఆకుట్రకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబయిలో రెక్కీ నిర్వహించాడు. అతడికి తహవూర్ రాణా సహకరించినట్లు ఆరోపణలున్నాయి. 15ఏళ్ల క్రితం ట్రావెల్ ఏజెన్సీ నిర్వహి స్తున్నపుడు అతడికి హెడ్లీ పరిచయమయ్యాడు. ముంబయిలో ఉగ్రదాడులకు అవసరమైన బ్లూప్రింట్ తయారీలో రాణా హస్తం ఉన్నట్లు తెలియడం వల్ల రాణా, హెడ్లీపై ఉగ్రదాడులు, కుట్ర కేసులు నమోదు చేశారు.

26/11 దాడులు జరిగిన ఏడాది తర్వాత షికాగో ఎఫ్‌బీఐ అధికారులు రాణాను అదుపులోకి తీసుకున్నారు. దాదాపు 14 ఏళ్ల పాటు అమెరికా జైల్లో శిక్ష అనుభవించిన అతడిని అప్పగింత ప్రక్రియలోభాగంగా భారత్ తీసుకొచ్చారు. అయితే అంతకుముందు విచారణలో పలువు కీలక విషయాలు చెప్పినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ ఆర్మీ వైద్యదళంలో కొంత కాలం పనిచేసి బయటికొచ్చినట్లు, ఆ తర్వాత కూడా లష్కరే ఉగ్రవాదులు, పాకిస్తాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ సంబంధీకులను కలిసేటప్పుడు ఆర్మీ యూనిఫాంనే రాణా ధరించేవాడని సమాచారం.

# ఖనిజాల ఒప్పందంపై ఎట్టకేలకు ఉక్రెయిన్-యుఎస్ సంతకం

**వాషింగ్టన్, మే 1:** ఉక్రెయిన్-అమెరికా మధ్య ఎట్టకేలకు అరుదైనఖనిజాల తవ్వకాల ఒప్పందం కుదరింది. యుఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బీసెంట్, ఉక్రెయిన్ ఫస్ట్ డిప్యూటీ ప్రధాని యులియా సిర్దెంకో ఈ ఒప్పందంపై సంతకం చేశారు. దీంతో ఉక్రెయిన్‌లో అరుదైన సహజ వనరులు అయిన అల్యూమినియం, గ్రాఫైట్, చమురు, సహజవాయువు, ఇతర ఖనిజాలను తవ్వుకునేందుకు అమెరికాకు అనుమతి లభించినట్టయింది.

ఈ ఒప్పందం కుదరడం వల్ల ఉక్రెయిన్‌లో అమెరికా సంయుక్త నిధిని ఏర్పాటు చేయనుంది. ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి చేపట్టాల్సి పలు అభివృద్ధి ప్రాజెక్టుల్లో యుఎస్ పెట్టుబడిదారులకు ప్రాధాన్యత లభించనుంది. ఈ ఒప్పందం కుదరడంపై అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఎక్స్‌లో పోస్టు చేసింది. 'ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి కావాల్సిన ఉమ్మడి పెట్టుబడి నిధిని స్థాపించడానికి ఉక్రెయిన్, అమెరికాలు సంతకం చేశాయి. స్వేచ్ఛాయుత, సార్వభౌమ, సంపన్నమైన ఉక్రెయిన్ కోసం ట్రంప్ నిబద్ధతను ఈ చరిత్రాత్మక ఆర్థిక భాగస్వామ్యం సూచిస్తుంది' అని తెలిపింది.

రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు తాము చొరవ తీసుకుంటామని, అందుకు బదులుగా ఉక్రెయిన్‌లో ఖనిజాల తవ్వకానికి తమను అనుమతించాలని యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ గతంలో ప్రతిపాదించిన విషయం విదితమే. ఈ యేడాది ఫిబ్రవరిలోనే ఈ ఒప్పందంపై ఇరు దేశాలుసంతకం చేయాల్సి ఉండగా, ఓవల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ట్రంప్, జెలెన్‌స్కీ మధ్య మీడియా ముందే మాటల యుద్ధం జరిగింది. దీంతో అప్పటి నుంచి ఇది అలాగే ఉండిపోయింది. అయితే ఈ ఒప్పందం కోసం ఇరుదేశాలు చాలా రోజులుగా తెరవెనుక ప్రయత్నాలు సాగించాయి.

# ఇజ్రాయెల్‌లో భీకర కార్చిచ్చు.. జెరూసలెంను అలుముకున్న పొగ

**జెరూసలెం, మే 1:** ఇజ్రాయెల్‌లో భీకర కార్చిచ్చు చెలరేగింది. జెరూసలెం శివారులోని అడవుల్లో మంటలు ఎగసిపడుతున్నాయి. ఆ నగరంలో దట్టమైన పొగ అలముకుంది. దీంతో దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడింది. 24 గంటల్లో వేలాది మంది స్థానికులను అధికారులు సురక్షిత ప్రాంతానికి తరలించారు. దేశ చరిత్రలో అతిపెద్ద అగ్నిప్రమాదాల్లో ఒకటిగా దీనిని అధికారులు అభివర్ణిస్తున్నారు. కార్చిచ్చు కారణంగా 13 మంది గాయపడ్డారు. అయితే ప్రాణనష్టం ఇంకా తెలియరాలేదు. ప్రస్తుతం ఈ కార్చిచ్చు దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. వాతావరణం పొడిగా ఉండటం, బలమైన గాలుల వల్ల ఈ మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. ఈ అగ్ని కీలలు జెరూసలెం నగరానికి చేరుకోవచ్చని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించారు. ఇది జాతీయ అత్యవసర పరిస్థితి అని అన్నారు. జెరూసలెంను రక్షించుకోవడం ప్రస్తుత ప్రాధాన్యం అని పిలుపునిచ్చారు. టెల్ అవీవ్, జెరూసలెంను కలిపే రోడ్డును మూసివేశారు. రహదారులు మొత్తం దట్టమైన పొగ కమ్ముకుంది. రోడ్డు మార్గంలో మంటలు చుట్టుముట్టడంతో, పలువురు తమ వాహనాలు విడిచిపెట్టి పెరుగెడుతున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. సహాయక చర్యల కోసం సైన్యం కూడా రంగంలోకి దిగింది. అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు.

# ఐదు బాటిళ్ల లిక్కర్‌తాగి ప్రాణం తీసుకున్న యువకుడు

**కోలార్, మే 1:** మద్యం ఆరోగ్యానికి హానికరం అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. రెగ్యులర్‌గా తాగితే లివర్ డామేజ్ అవ్వడంతో పాటు, హార్ట్ ఫెయిల్ అవుతుందని తెలిసినా కూడా కొంతమంది తాగేవాళ్లు ఉన్నారు. ఇక, స్పీడుగా మద్యం తాగితే ఉన్నపళంగా ప్రాణాలే పోతాయి. అయితే, ఈ విషయం తెలియక కర్నాటకలోని కోలార్ జిల్లా పూజారహళి గ్రామానికి చెందిన ఓ యువకుడు తన ప్రాణం కోల్పోయాడు. వివరాల్లోకి వెళ్తే.. కార్తీక్ అనే 21 ఏళ్ల యువకుడు నీళ్లు కలపకుండా 5 క్వార్టర్ల మద్యం బాటిల్లు తాగుతానంటూ తన స్నేహితులతో పందెం వేశాడు. ఓడిపోతే తాను రూ. 10 వేలు ఇస్తానని వెంకట రెడ్డి అనే వ్యక్తితో సవాలు కూడా చేసినట్లు తెలుస్తోంది. పందెం కుదరడంతో కార్తీక్ తన దగ్గర ఉన్న డబ్బుతో ఐదు బాటిళ్ల మద్యాన్ని తెచ్చుకున్నాడు. ఒక్క చుక్క నీరు కూడా కలపకుండా ఏకంగా 5 బాటిళ్ల మద్యాన్ని గడగడా తాగేశాడు. ఆ ఆల్కహాల్ అతని శరీరంలోకి చేరడంతో కార్తీక్ ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించింది. వెంటనే అతడిని కోలార్ జిల్లాలోని ముల్బాగల్‌లోని ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ కార్తీక్ చికిత్స పొందుతూ తన ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంకట రెడ్డి సహా ఆరుగురు వ్యక్తులపై నంగలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

2-5Pg6exHMNWJQE.qxd:2-5Pg6exHMNWJQE.qxd 1/1/02 7:35 AM Page 1



# యోగసాధనతో అనారోగ్య సమస్యలను అధిగమించవచ్చు : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

## - యోగా ఆసియన్ స్వర్ణపతక విజేత బాలశిరీషకు సన్మానం



**జగ్గయ్యపేట, మే 1, ప్రభాతవార్త :** నేడు ప్రపంచమంతా భారతీయ యోగాను అభ్యసిస్తూ, సాధనకు ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో యోగా ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన విస్తరిస్తోందని, యోగసాధనతో అనారోగ్య సమస్యలను అధిగమించవచ్చునని జగ్గయ్యపేట ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని లయన్స్‌క్లబ్ సమావేశ మందిరంలో గాయత్రి మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జరిగిన అభినందన, సన్మాన సభకు రాజగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇటీవల భారతదేశం తరపున ఢిల్లీలో జరిగిన రెండవ ఆసియన్ యోగ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని స్వర్ణ పతకాన్ని సాధించిన విజయవాడకు చెందిన యోగసాధకురాలు బాలశిరీషను ఎంఎల్ఏ రాజగోపాల్ అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఇదే స్ఫూర్తితో యువత ఇలాంటి విజయాలను సాధించి మంచి భవిష్యత్తును సొంతం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్య క్రమంలో రాష్ట్ర సూర్య యోగ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు కరణం లుగేంద్ర పిళ్ళై, జగ్గయ్యపేట టిడిపి నేత మైనేని రాధాకృష్ణ, గాయత్రి మహిళా సంఘ అధ్యక్షురాలు సిరిపిరెడ్డి లీలావతి, సంఘ సభ్యులు, సాధకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 50ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు శ్రీకారం



పైలాన్‌ను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**ఆత్మకూరు,(నెల్లూరు) మే1,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా మొదటిదశలో 50 ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు పురపాలక సంఘం పరిధిలోని నెల్లూరుపాళెం గ్రామ ఎస్టీ కాలనీలో పేదల నివాసాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో గురువారం ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా చలంచర్ల సుస్మితకు ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద వితంతువు పెన్షన్ నగదును ఆయన అందజేశారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖా ముఖి మాట్లాడారు. అనంతరం నారంపేట వద్ద ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంయు పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 50ఎంఎస్ఎంఇ పార్కులకు గాను అభివృద్ధిచేసిన 10 ఎంఎస్ఎం పార్కులకు ప్రారంభోత్సవాలు చేశారు. 40ఎంఎస్ఎంఇ పార్కులను నారంపేట నుంచి వర్చువల్‌గా ముఖ్యమంత్రి శంఖుస్థాపన గావించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 175నియోజకవర్గాల్లో ఎన్‌డిఎ ప్రభుత్వం 175 ఎంఎస్ఎంఇ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలకు కట్టు బడి ఉందన్నారు. నారంపేటలో ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు రైతాంగం సహకారం ఎంతో అవసరమన్నారు. మొత్తం 40నియోజకవర్గాల్లో మొదటి దశలో ఈ పార్కులు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఒక్కో నియోజకవర్గానికి ఎంఎస్ఎంఇ పార్కుతో మొత్తం 2వేల కోట్లుకు పైగా పెట్టుబడులు కార్యరూపం దాల్చనున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 2027-28 ఆర్థిక సంవత్సరానికి 15వేల ఎంఎస్ఎంఇ యూనిట్లు నెలకొల్పడం ద్వారా 2లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. రైతులు పారిశ్రామిక వేత్తలుగా కావచ్చన్నారు. 20లక్షల మందికి ఉపాది కల్పిస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దీనివలన యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాల్లో యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకోవాలన్నారు. రైతులు పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని,రైతులు కూడా ఎంఎస్ఎంఇ పార్కులు పెట్టవచ్చని అందుకు అవసరమైన అనుమతులను ఇస్తామన్నారు. మనదేశంలో 80శాతం అసంఘటిత కార్మికులున్నారని ఇందులో 65శాతం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారన్నారు. కేంద్రం ద్వారా పేదలకు 100రోజులు పనిచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. భవన నిర్మాణ కార్మికుల కష్టాలను తాను స్వయంగా చూశానని, మండుటెండలో ఇనుపరాడ్లతో వారు పనిచేస్తున్నారన్నారు.

# ఇంద్రకీలాద్రిలో నేడు శంకరజయంతి వేడుకలు



దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మే 1, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి వేడుకలను సందర్భంగా మే 2న ఉదయం 8 గంటలనుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. నూతనంగా నిర్మించిన పూజామండపంలో జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 5 గంటలకు మహామండపం నుండి నగరోత్సవం జరుగుతుందన్నారు. అర్జునవీధి, రథం సెంటర్, కెనాల్‌రోడ్, వినాయక ఆలయం మీదుగా ఈ నగరోత్సవం తిరిగి దేవస్థానం చేరుతుందన్నారు. కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని ఆదిశంకరాచార్య స్వామి వారి కృపకు పాత్రులవ్వాలన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన జి నాగకుమారి రు.1లక్ష విరాళం, మరియు చెన్నయ్‌కు చెందిన డి ఫణీంద్రరావు రు.1లక్ష 116ల విరాళాలను గురువారం ఆలయాధికారులకు అందించారు. దాతలకు మరియు వారి కుటుంబ సభ్యులకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో, ప్రసాదాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



# తిరుమల పాపవినాశనం అడవిలో మంటలు

**తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అడవులు విస్తరించిన తిరుమలలోని పాపవినాశనం ప్రాంతంలో గురువారం రాత్రి మంటలు వ్యాపించాయి. రాత్రి 9గంటల ప్రాంతంలో మంటలు వ్యాపించగా డ్యామ్‌వైపునుండి అగ్నికీలలు అడవిని దహిస్తున్నాయి. సమాచారం అందుకున్న టిటిడి అటవీశాఖ, విజిలెన్స్, అగ్నిమాపక సిబ్బంది భారీసంఖ్యలో అక్కడకు చేరుకుని మంటలు అదుపుచేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. చీకటికావడం, దట్టమైన అడవికావడంతో వేసవిలో ఎండిన చెట్లు, ఆకులు మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి.

# రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోసం పోలీసులు గాలింపు

**అనంతపురం, మే 1, (ప్రభాతవార్త బ్యూరో)** (ప్రభాతవార్త బ్యూరో) వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏప్రిల్ రెండో తేదీన రామగిరి మండల టూర్లో హెలికాప్టర్ దెబ్బతిన్న సంఘటన సంబంధించి వైసీపీ నేత, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. ప్రకాశ్ రెడ్డి కార్యకర్తలను రెచ్చగొట్టడం వల్లే ఈ సంఘటన చోటు చేసుకుందని పోలీసులు అనుమానిస్తూ ప్రకాష్ రెడ్డి పైన నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసారు. ప్రకాష్ రెడ్డి రెచ్చగొట్టలేదు మా వద్ద వీడియోలే సాక్ష్యం ఉన్నాయని వైసిపి వారు చెబుతున్నప్పటికీ పోలీసులు మాత్రం తమదైన శైలి లో ప్రకాశ్ రెడ్డి పై కేసు నమోదు చేసి పోలీసు బృందాలు విచారణకు రంగంలో దిగాయి. అయితే తనపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసినప్పటి నుంచి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సెల్లు స్విచ్ ఆఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్ళినట్లు తెలియ వచ్చింది. తగిన ఆధారాలతో కోర్టుకు సమర్పించి ముందస్తు బెయిల్ కోసం ప్రకాష్ రెడ్డి ప్రయత్నిస్తున్నట్లు తెలియ వచ్చింది. ఇదిలా ఉండగా వైఎస్ జగన్ పర్యటనలో దెబ్బతిన్న హెలికాప్టర్ కి సంబంధించి ఇప్పటికే ఒకసారి సికే పల్లె పోలీసులు బెంగళూరులోని సంబంధిత సంస్థ పైలెట్ కు, కో పైలెట్ కు విచారణకు రావాలని నోటీసులు ఇవ్వగా కో పైలట్ మాత్రమే విచారణకు హాజరయ్యారు. పైలెట్ విచారణకు హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో మే నెల రెండో తేదీన విచారణకు రావాలని సంబంధిత పైలెట్ కు, కో పైలెట్ కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. మే రెండో తేదీ అంటే శుక్రవారం అయినా పైలెట్ విచారణ కు హాజరవుతారా లేదా అన్నది సస్పెన్స్ గా ఉంది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రయాణించిన హెలికాప్టర్ దెబ్బతిన్న ఘటనపై శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు చేపట్టిన విచారణ ఇంకా కొనసాగుతోంది. బెంగళూరులోని చిప్సన్ ఏవియేషన్ హెలికాప్టర్ కో పైలెట్ లను సుమారు నాలుగున్నర గంటల పాటు గతంలో పోలీసులు విచారించారు. ఇప్పుడైనా పైలెట్ విచారణకు వస్తే విచారణ ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త కురుబ లింగమయ్య ఇటీవల దారుణహత్య కు గురయ్యారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 8వ తేదీన రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా కుంటిమద్ది వద్ద హెలిపాడ్ ఏర్పాటు చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ను చూసేందుకు వేలాది గా తరలివచ్చిన ప్రజలు, వైఎస్సార్ సీపీ శ్రేణులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ఇదే సమయంలో కుంటిమద్ది హెలీపాడ్ వద్ద కు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాగానే.. హెలికాప్టర్ ను వేలాది మంది చుట్టుముట్టారు. ఈ నేపథ్యంలో హెలికాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతింది. విషయాన్ని గుర్తించిన పైలెట్... తిరుగు ప్రయాణంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని తీసుకెళ్లలేమని చెప్పడంతో రోడ్డు మార్గాన బెంగళూరుకు తిరిగి వెళ్ళారు. వైఎస్ జగన్ అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత ఆ హెలికాప్టర్ లోనే పైలట్ కో పైలట్లు బెంగళూరుకి వెళ్లిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రయాణించిన చిప్సన్ ఏవియేషన్ హెలికాప్టర్ పైలెట్ అనీల్ కుమార్, కో పైలెట్ శ్రేయాస్ జైన్ లు పోలీసుల విచారణలో ఏమి చెప్తారు అన్నది ఆసక్తికరంగా ఉంది.

# తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి హైకోర్టు అనుమతి



**అనంతపురం, మే 1, ప్రభాతవార్త బ్యూరో** వైసీపీ నేత, అనంతపురం జిల్లా తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడపత్రి లో నివాసం ఉండేందుకు,తాడపత్రి నియోజకవర్గంలో పర్యటించేందుకు గురువారం రాష్ట్ర హై కోర్టు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఊరట కలిగించి నట్లు అయ్యింది.. ఇప్పటివరకు శాంతి భద్రతల సమస్యగా ఉంటుందని చెబుతూ తాడపత్రిలో పర్యటించేందుకు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి జిల్లా పోలీసు అధికారులు అనుమతి నిరాకరిస్తూ వచ్చారు.. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పు చర్చనీయాంశంగా మారింది. ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత రాష్ట్ర హైకోర్టు జడ్జి హరినాథ్ తీర్పిస్తూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ను తాడపత్రి నియోజకవర్గంలో తిరిగేందుకు అనుమతి ఇవ్వడంతోపాటు శాంతి పద్ధతుల సమస్య తలెత్తకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని తీర్పు చెబుతూ ఉత్తర్వులు ఇచ్చారు. ఐదు వాహనాల కంటే ఎక్కువగా వెళితే తాడపత్రి డిఎస్పీ అనుమతి తీసుకోవాలని హైకోర్టు తీర్పించింది. రిట్ పిటిషన్ నెం: 23241/2024 మేరకు ఇరు వర్గాల వాదన విన్న తర్వాత పై విధంగా హైకోర్టు తీర్పించింది. 2024 శాసనసభ ఎన్నికల తర్వాత తాడపత్రి నియోజకవర్గంలోకి అనుమతించడం లేదని, తాడపత్రిలో తన ఇంటికి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, తాడపత్రిలో తన ఇంటి పై దాడి జరిగిన పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.. ఈ పిటిషన్ పై ఇరువర్గాల వాదనలు హైకోర్టు జడ్జి విన్న తర్వాత పై మేరకు తీర్పించినట్లు సమాచారం.

# రైలు ఢీకొని మహిళ మృతి

**నెల్లూరు క్రైమ్, మే 1, ప్రభాతవార్త :** రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందిన సంఘటన నెల్లూరు నగరంలోని సౌత్ రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. సుమారు 35 - 40 ఏళ్ళ మధ్య వయసు కలిగిన మృతురాలు నలుపు తెలుపు టాప్, బ్లాక్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహన్ని పోస్టుమార్టెం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

# రూ.400 కోట్లతో రోడ్ల ఆధునీకరణ : మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**సచివాలయం,మే 1,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రహదారులకు తిరిగి పూర్వవైభవం తీసుకొస్తామని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు,మౌలిక సదుపాయాల శాఖమంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. రాష్ట్రంలోగ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా..ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు రూ.400కోట్లతో రాష్ట్రంలోని రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు.నాబార్డు పథకంలో భాగంగా గ్రామీణ రహదారుల అభివృద్ధి నిధి ద్వారా రూ.400కోట్లతో 192 పనులను చేపట్టి 1246కిమీ జిల్లా ప్రధాన రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా గత వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా ధ్వంసమైన రహదారులు- ఇంకా మరమ్మత్తులు చేయాల్సి ఉన్న రోడ్లను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేసేందుకు నిర్దిష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత,ప్రజలకు మెరుగైన రహదారులను అందించాలనే ఆలోచనలతో మా ప్రభుత్వం నిరంతరం శక్తివంచన లేకుండా పనిచేస్తుంది. రాష్ట్రాన్ని అర్థిక ఇబ్బందులు వెంటాడుతునా ,ప్రభుత్వం అధకారంలోనికి వచ్చిన తర్వాత రూ.861కోట్లతో దాదాపు 20వేల కిమి రోడ్లను గుంతల రహితంగా నిర్ణీత కాల వ్యవధిలో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అలాగే రూ.600కోట్లతో అభివృద్ధి చేస్తున్నరు.

# పాముకాటుతో బాలుడు మృతి

**చేజర్ల (నెల్లూరు), మే 1, ప్రభాతవార్త :** చేజర్ల గిరిజన కాలనీలో గత రాత్రి పాముకాటుకి గురై 8 సంవత్సరాల బాలుడు నాగులూరు . ఉమామహేష్ గిరిజన బాలుడు మృతి చెందడం జరిగింది. ఇంట్లో ఉండగా అకస్మాత్తుగా పాముకాటుకు గురై మృతి చెందాడు. దీంతో బాలుడు తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగి పోయారు.

# కార్మిక, కర్షక సోదరులకు సిఎం చంద్రబాబు మేడే శుభాకాంక్షలు

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక, కర్షక సోదరులకు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు ట్విట్టర్ వేదికగా తెలిపారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఎందరో మహానుభావులు జరిపిన పోరాటాల ఫలితంగా కార్మిక లోకంలో చైతన్యం వెల్లివిరిసిందన్నారు. "ఆనాటి దోపిడి విధానాలను సమూలంగా మార్చుకుని కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు ఇది. కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకు వెళ్ళదు." అని అన్నారు.

కార్మిక వర్గం పక్షాన నిలబడి వారికి మేలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. నాలా చట్టం రద్దు, ఉచిత ఇసుక విధానం, భవన నిర్మాణాలకు, లే అవుట్లకు అనుమతులు సరళతరం చేయడం వంటి నిర్ణయాలతో ఇప్పటికే నిర్మాణ రంగాన్ని నిలబెట్టి లక్షల మంది జీవితాలకు భద్రత కల్పించామన్నారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, అన్ని ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుతో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని తేల్చి చెప్పారు. కూటమి ప్రభుత్వం కార్మికుల ప్రభుత్వంగా, కష్టజీవుల ప్రభుత్వంగా ఉంటుందన్నారు.

# ప్రధాన వేదికపై 14 మందికే చోటు..

**విజయవాడ మే 01 ప్రభాతవార్త ప్రతినిధి:** భద్రతా కారణాల దృష్ట్యా ప్రధాని సభలో ప్రధాన వేదికపై 14 మందికే చోటు కల్పించనున్నారు. ప్రధాని నరేంద్రమోదీతో పాటు గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్, రాష్ట్ర మంత్రి లోకేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రులు కె రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పురపాలక శాఖమంత్రి పి నారాయణ, పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధ్వేరి వేదికపై ఉంటారని అధికారులు చెబుతున్నారు. మొత్తం 31 గ్యాలరీలను ఏర్పాటు చేశారు. అమరావతి రైతుల కోసం ఐదు గ్యాలరీలను సిద్ధం చేశారు. ముఖ్యమైన పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ఆహ్వానాలు పంపించింది. దాదాపు 500 మంది వస్తారని అంచనా వేస్తున్నారు. హెలిప్యాడ్ నుంచి ప్రధాని నేరుగా వేదిక పైకి చేరుకుంటారు. అక్కడి నుంచే వేదిక వెనుక వైపు ఉన్న పైలాన్‌ను రిమోట్ ద్వారా ఆవిష్కరిస్తారు. ప్రధాని రోడ్డుషోను రద్దు చేశారు. సభావేదిక వరకు కారు నుంచే రాజధాని రైతులు ప్రజలకు అభివాదం చేస్తారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరయ్యే ఏ ఒక్కరికి చిన్నపాటి ఇబ్బంది కూడా తలెత్తడానికి వీల్లేదని ఏర్పాట్లన్నీ పక్కాగా జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. మొత్తం అధికారుల మీదే వదిలేయకుండా మంత్రులు, ప్రజాప్రతినిదులు చొరవ తీసుకుని పనిచేయాలని స్పష్టం చేశారు. ఆయన మంత్రులు ఉన్నతాధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. రాష్ట్ర రాజధాని అమరావతి నగర నిర్మాణ పనులు రేపు (శుక్రవారం) పున: ప్రారంభం కానున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాల్గొనే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తోంది.

# జి.అయ్యవారిపల్లెలో పిడుగు పాటు

**ఉదయగిరి (నెల్లూరు), మే 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండ కింద గ్రామాలలో ఒకటైన జి.అయ్యవారిపల్లి గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం భారీగా పిడుగు పాటు చోటు చేసుకుంది. ఇప్పుడు పాటు వల్ల మానవాళికి జంతుజలానికి ఎలాంటి ప్రమాదం లేకపోయినప్పటికి వ్యవసాయ పొలాల కంచ మాత్రం పూర్తిగా దగ్ధమైపోయింది. అంతే కాకుండా ఆ గ్రామంతో పాటు పరిసర గ్రామాలలోని విద్యుత్ పరికరాలు పూర్తిగా కాలిపోయాయి. పిడుగు పడిన ప్రదేశాన్ని చూసి గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా విరివిగా తరలివచ్చారు. ప్రతినిత్యం కంచె వెంబడి గేదులు, ఆవులు మేస్తూ ఉంటాయని అదృష్టవశాత్తు ఈ రోజు అవి లేకపోవడంతో అపార నష్టం తప్పిందని గ్రామస్తులు అంటున్నారు.

# పర్యాటక కేంద్రంగా జగ్గయ్యపేటకు ఎన్నో అవకాశాలు

## పురావస్తు పరిశోధకులు, ప్లీచ్ ఇండియా సిఇఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి


ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుకునేందుకు పుష్కలంగా అవకాశాలున్నట్లు పురావస్తు పరిశోధకులు, ప్లీచ్ ఇండియా సిఇఒ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి అన్నారు. గురువారం జగ్గయ్యపేటలోని ప్రాచీన బౌద్ధస్తూపాన్ని ఆయన సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీమంత్రి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ సూచనలతో తాము జగ్గయ్యపేట బౌద్ధస్తూపాన్ని పరిశీలించేందుకు విచ్చేసినట్లు విలేకరులకు తెలిపారు. 2,000 సంవత్సరాల నాటి బౌద్ధక్షేత్రానికి రవాణా, పర్యాటక సౌకర్యాలు కల్పించేందుకు తగు ప్రణాళికలను సిద్ధం చేయటంలో తమ వంతు సహకారం అందిస్తామన్నారు. రాష్ట్ర పర్యాటక, కేంద్ర పురావస్తు శాఖలతోపాటు జగ్గయ్యపేట మున్సిపాల్టీతో కలిసి తగిన అంచనాలతో నివేదిక రూపొందించి కేంద్రం ద్వారా కూడా నిధులు మంజూరు చేయించేందుకు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సహకారం కూడా తీసుకుంటామన్నారు. జగ్గయ్యపేట ప్రాంతంలోని సుప్రసిద్ధ హిందూ ఆధ్యాత్మిక క్షేత్రాలు కూడా ఉండటంతో పర్యాటకులను మరింతగా ఆకర్షించే అవకాశాలపై కూడా అధికారులు దృష్టి సారిస్తున్నారు. యుగాల నాటి వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీనరసింహక్షేత్రం, తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి క్షేత్రాలతోపాటు, ముక్త్యాల భవానీ ముక్తేశ్వరస్వామి క్షేత్రం, పెనుగంచిప్రోలు గోపయ్య సమేత లక్ష్మీతిరుపతమ్మవారి క్షేత్రాలు, ముక్త్యాల కోటిలింగ హరిహార మహాక్షేత్రాలకు నిత్యం ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు తరలివస్తున్న నేపథ్యాన్నికూడా అధికార యంత్రాంగం పరిగణలోకి తీసుకోవాల్సి వుంది. కాగా సిఇఓ పర్యటనలో మీసాల బాలాజీరావు, సుంకర సాంబశివరావు, వెంకటరెడ్డి కూడా పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలోని ప్రాచీన బౌద్ధస్తూపాన్ని పరిశీలిస్తున్న పురావస్తు పరిశోధకులు, ప్లీచ్ ఇండియా సిఇఓ డాక్టర్ ఈమని

# కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా చంద్రబాబు పాలన: మంత్రి సవిత..

**విజయవాడ,మే1.ప్రభాతవార్తప్రతినిధి:** కార్మికుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. తన కుటుంబ సభ్యుల మాదిరిగా కార్మికుల బాగోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతారన్నారు. కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన మే డే ఉత్సవాల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. సంపద సృష్టికి మూలమైన కార్మికుల క్షేమం, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలోని నాలుగు ఈఎస్ఐ ఆసుపత్రులను మరింత బలో పేతం చేస్తున్నామన్నారు. ముఖ్యంగా కార్మికుల ఆరోగ్య భద్రత, కాలుష్య నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టామని, దీనిలో భాగంగా ఫ్యాక్టరీల్లో భద్రతా ప్రమాణాలపై థర్డ్ పార్టీతో ఆడిట్ చేయిస్తున్నామని తెలిపారు. ఇబ్రహీం పట్నం థర్మల్ విద్యుత్ ప్లాంట్ (వీటీపీఎస్) కాలుష్యం నియంత్రణతో పాటు ప్లాంట్ నుంచి విడుదలయ్యే కాలుష్య కారకాలను తగ్గించడానికి రూ.600 కోట్లతో ప్రణాళికలు రూపొందించామన్నారు.



గొల్లపూడి ఇంటికి ఇంటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేస్తున్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

# హత్యకేసులో ఇద్దరికి యావజ్జీవకారాగారశిక్ష

**నంద్యాల, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి**

డోన్ మండలం గుండాల గ్రామానికి చెందిన బోయగుడిమిరాళ్ల కొలుట్లను 2016 మే 15న రైల్వేస్టేషన్ సమీపంలో మురికికాలువ వద్ద తలపై బండరాయితో విచక్షణా రహితంగా కొట్టి హత్య చేసి కాలువలో పడవేశారు. ఈ మేరకు మృతుడి కుమారుడు బోయగుడిమిరాళ్ల కాంతారావు ఫిర్యాదు మేరకు డోన్‌మండలం మాదిగనరేష్,బాలమద్దులేటి కేసు నమోదైంది.

# కృష్ణా నదిపై బ్రిడ్జి నిర్మాణానికి డిపిఆర్ టెండర్లు పిలిచిన అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్

**రాజంపేట అర్బన్, మే1 ప్రభాతవార్త** రాష్ట్ర రాజధానికి తలమానికంగా మారనున్న అమరావతి ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి ఎట్టకేలకు ముందడుగు పడింది. అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ గురువారం అమరావతి ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి డిపిఆర్ రూపొందించేందుకు టెండర్లు పిలిచింది. కృష్ణా నదిపై ఈ ఐకానిక్ బ్రిడ్జిని భారత దేశంలోనే ఒక వినూత్నంగా అద్భుత డిజైన్తో రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇప్పటికే పలు ఆకృతులను ఎల్ అండ్ టి సంస్థ, ఎస్పీ సింగ్లా మరో సంస్థ కలిసి రూపొందించాయి. వివిధ యూనివర్సిటీకు చెందిన ఐఐటి విద్యార్థులు కూడా ఈ ఆకృతులను రూపొందించారు. ఈ ఆకృతులను ఇప్పటికే సీఎం ముందు ఉంచారు. ఈ నేపథ్యంలో ఏడిసిఎల్ తాజాగా టెండర్లను ఆహ్వానించింది. కృష్ణా నదిపై నిర్మించే ఈ ఐకానిక్ బ్రిడ్జి హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారితో అనుసంధానం చేస్తారు. ముళ్లపూడి వద్ద ఎన్ హెచ్ 65 ను రాజధాని అంతర్గత రోడ్డు అయిన ఎన్13 కు కలుపుతారు. 3.8 కిలోమీటర్ల పొడవున కృష్ణా నదిపై ఈ ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడతారు. బిడ్లు దాఖలు చేసేందుకు ఈనెల 15 చివరి గడువుగా నిర్ణయించారు. ఇదే రోజున టెక్నికల్ బిడ్ కూడా ఓపెన్ చేస్తారు. వివిధ నిర్మాణ సంస్థల అంచనాలను పరిశీలించిన తర్వాత అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణ ప్రాథమిక అంచనా వ్యయం సుమారు 800 కోట్లు దాటవచ్చని భావిస్తున్నట్లు సమాచారం.



# నర్సీపట్నం అభివృద్ధికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృషి

**6.55 కోట్ల విలువైన 9 రోడ్డు పనులకు నిధులు మంజూరు**

వివరాలు 8లో..

# సింహగిరిపై మొదలైన దర్యాప్తు



**కమిటీ ముందు కాంట్రాక్టర్ సంచలన నిజాలు - గోడ కట్టనని చెప్పా... అధికారులు వత్తిడి చేసారు**





సింహాచలం ప్రభాతవార్త మే 1...
శ్రీ వరహా లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో చందనోత్సవం సందర్భంగా జరిగిన దుర్ఘటనపై గురువారం దర్యాప్తు మొదలైంది. ప్రభుత్వ నియమించిన ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ గురువారం సింహగిరి వచ్చి దర్యాప్తు ప్రారంభించారు. 72 గంటల్లో నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆనంద నిలయంలో విచారణ కొనసాగుతుంది. దేవాదాయశాఖ కమిషనర్, రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, జాయింట్ కలెక్టర్, పలువురు అధికారులు సంఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణం జరిగిన తీరు అక్కడున్న శిధిలాలను పరిశీలించారు. అనంతరం

తరువాయి 8లో..

## స్టీల్ ప్లాంట్ ఘటనలో గాయపడిన కార్మికుడిని పరామర్శించిన విశాఖ ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం, మే 1, ప్రభాత వార్త :
విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ విశాఖ స్టీల్ ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నేస్ హౌస్‌లో పైప్ మార్పే పనుల క్రమంలో గ్యాస్ లీక్ కావడంతో అస్వస్థతకు గురైన వెంకటేశ్వరరావు గారిని గురువారం సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో సందర్శించి పరామర్శించారు. వైద్యుల నుండి ఆయన ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్న ఎంపీ , కుటుంబ సభ్యులను ఆత్మవిశ్వాసంతో ఉండమని కోరారు. అవసరమైన అన్ని సహాయాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, "జరిగిన ఘటనపై పూర్తి వివరాలను సేకరించాను. సంబంధిత అధికారులతో మాట్లాడి బాధ్యులను గుర్తించడమేగాక, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకునేలా చూస్తాను. ప్రతి కార్మికుడి ప్రాణం విలువైనది. భద్రతా ప్రమాణాలు అనుసరించడంలో ఎలాంటి నిర్లక్ష్యం కూడా సహించం." అని అన్నారు. పరిశ్రమల్లో నిర్వహణ పనుల సమయంలో భద్రతా నియమాలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరాన్ని ఆయన సూచించారు.

## జూ పార్క్‌ను సందర్శించిన ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, మే 1, ప్రభాత వార్త :



విశాఖలోని ఇందిరా గాంధీ జూలాజికల్ పార్క్ ను లోక్‌సభ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా జూ లో అందుబాటులో ఉన్న వసతులను అధికారులతో కలిసి సమీక్షించారు. సందర్శకులకు మెరుగైన అనుభవం కల్పించే దిశగా పలు కీలక అంశాలపై చర్చించారు. "సందర్శకుల కోసం అందుబాటులో ఉన్న వసతులను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా, సైనేజ్ బోర్డులు, ఇంటరాక్టివ్ సెషన్లు, ఇతర విజిటర్ అమీనిటీస్‌ను సుళువుగా అందుబాటులోకి తేవాలని సూచించారు. పిల్లలు, కుటుంబాలు ఈ జూ కి తరచుగా వస్తున్నారని,

తరువాయి 8లో..

## ప్రతి ఆంధ్రుడు కన్న కల నిజం అవుతోంది

**టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి**





విశాఖపట్నం, మే 1, ప్రభాత వార్త :
అమరావతి నిర్మాణం పునఃప్రారంభమవుతోంది మోదీ చేతులు మీదుగా ఈ వేడుక జరుగుతోంది అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతి అద్భుత రాజధాని చంద్రబాబు నిర్మిస్తున్నారు. పూర్తి గ్రీన్ సిటీ గా అమరావతి నిర్మాణం అవుతుంది. సోలార్ విద్యుత్ వినియోగించుకుని ఈ నగరం నడుస్తుంది అని తెలిపారు. ప్రపంచంలో ఉత్తమ నగరంగా అమరావతి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2028 నాటికి ఈ నూతన

తరువాయి 8లో..

## పబ్లిక్ గ్రీవెన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



తరువాయి 8లో..

## జ్ఞానాపురం రైల్వే స్టేషన్లో ఎక్స్ లేటర్ పనిచేయక ప్రయాణీకుల పాట్లు

విశాఖపట్నం, మే1, ప్రభాత వార్త :



విశాఖ జ్ఞానాపురం రైల్వేస్టేషన్లో ఎక్స్ లేటర్ పనిచేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా లగేజ్ ఉన్న ప్రయాణికులు ఎక్స్ లెటర్ ఉందని దాని వద్దకు రాగా అది పనిచేయకపోవడంతో లగేజ్ తో మెట్లు ఎక్కి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఆయాసపడుతూ మెట్లు ఎక్కి ప్లాట్ ఫాంకు చేరుకుని బ్రతుకు జీవుడా అని సేద తీరుతున్నారు. జ్ఞానాపురం రైల్వే అధికారులు ప్రయాణీకుల పాట్లు గమనించి ఎక్స్ లెటర్ పనిచేసే విధంగా చేయాలని కోరుతున్నారు.

## జాతీయ బాక్సింగ్ పోటీలలో గోపాల్ ప్రతిభ





వివరాలు 8లో..



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గంటా

తరువాయి 8లో..



## ప్రమాద స్థలాన్ని పరిశీలించిన వైకాపా నేతలు

వివరాలు 8లో..

## పదివేల రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసాం..

- పృథ్వీతేజ్ ఇమ్మడి సీఎండీ, ఏపీఈపీడీసీఎల్
- 33,556 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన పదివేల సోలార్ ప్లాంట్ల ఏర్పాటు
- వినియోగదారులకు 77 కోట్ల రూపాయల లబ్ది
- విశాఖ జిల్లాలో అత్యధికంగా 1501 ప్లాంట్ల ఏర్పాటు



విశాఖపట్నం, మే 01, ప్రభాత వార్త :
ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని వినియోగదారులకు పదివేల రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి సరికొత్త రికార్డు సృష్టించామని సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి గురువారం పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో సబ్సిడీపై గ్రిడ్

తరువాయి 8లో..



## ఘనంగా నగరంలో మేడే వేడుకలు

8 లో

# ఘనంగా నగరంలో మేడే వేడుకలు

**విశాఖపట్నం, మే 1, ప్రభాత వార్త :**
నగరంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు 32 సెంటర్లో ఘనంగా జరిగాయి. మేడే సందర్భంగా జీవీఎంసీ గాంధీ పార్క్ వద్ద బట్టలు వ్యాపారస్తుల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి పాల్గొని జెండాఎగరవేసి మాట్లాడుతూ 1886 ముందు చికాకు నగరంలో కార్మికుల వెట్టి చాకిరి విముక్తి కొరకు ఎనిమిది గంటలు పని దినం కావాలని ఆనాడు పెద్ద ఎత్తున రక్త తర్పణ చేసి ప్రాణాలు అర్పించి సాధించుకున్నామని అన్నారు. 8 గంటల పని దినాన్ని నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం స్వాతంత్రం ముందు 44 కార్మిక చట్టాలను సాధించుకున్నవి నేడు నాలుగు లేబర్ కోట్స్ తీసుకొచ్చి బడా కార్పొరేటర్ సంస్థల యజమానులకు అనుకూలంగా కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోట్స్ రద్దు చేయాలని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఆనాడు పోరాటం చేసి 32 మంది బలిదానమై సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని, మే 20 అసంఘటిత సంఘటితరంగ కార్మికులు వారి హక్కుల సాధన కొరకు దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతున్నది, ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్. రహిమాన్ ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. కాసుబాబు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాత్రపల్లి చంద్రశేఖర్, భీంపల్లి రాము, సుంకర. నగేష్, శ్రీను,ఎన్. నాగభూషణ్, కె. లక్ష్మణరావు, శివాజీ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద స్థలాన్ని పరిశీలించిన వైకాపా నేతలు

**విశాఖపట్నం, మే 1, ప్రభాత వార్త :**
సింహాచలం కొండమీద జరిగిన ప్రమాద స్థలాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, శాసనమండలి సభ్యురాలు మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, విజయనగరం జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జీ శ్రీనువాసురావు(చిన్న శ్రీను), ఎమ్మెల్సీ డా.కుంభారవిబాబు, మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు,సమన్వయకర్తలు,మరియు పార్టీ నాయకులు ఇతర ప్రజా ప్రతినిధులుతో పాటు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గంటా

**సింహాచలం, మే 1, ప్రభాత వార్త :**
సింహాచలం కొండపై గోడ కూలిన ప్రమాదంలో మరణించిన యడ్ల వెంకట్రావు కుటుంబ సభ్యులను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం పరామర్శించారు. వెంకట్రావు స్టీల్ ప్లాంట్ ఉద్యోగి కాగా, భార్య వరలక్ష్మి ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ ఉద్యోగిని. అడవివరంలో నివాసముంటున్న వెంకట్రావు సింహాద్రి అప్పన్న నిజ రూప దర్శనం కోసం బుధవారం తెల్లవారుజామున రూ.300 క్యూ లైన్ లో నిలబడి గోడ కూలిన కారణంగా మృతి చెందిన విషయం విదితమే. ప్రభుత్వం తరపున వెంకట్రావు కుటుంబానికి అండగా ఉంటామని గంటా ధైర్యం చెప్పారు. స్వస్థలమైన చోడవరం నుంచి ఉద్యోగార్థం విశాఖలో స్థిరపడ్డామని వారు తెలిపారు. దేవస్థానం ఇచ్చే అవుట్ సోర్సింగ్ ఉద్యోగాన్ని వెంకట్రావు సోదరుడికి ఇచ్చేలా చూడాలని కోరగా, అధికారులతో మాట్లాడుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆయన వెంట స్థానిక కార్పొరేటర్ పి.వి. నరసింహం, టీడీపీ నాయకులు పంచదార్ల శ్రీనివాస్, గుసిడి శంకర్రావు, గాదు అప్పలనాయుడు, గరే గుర్నాథ్ తదితరులు ఉన్నారు.

### జాతీయ బాక్సింగ్ పోటీలలో
# గోపాల్ ప్రతిభ

**విశాఖపట్నం, మే 1, ప్రభాత వార్త :**
బాక్సింగ్ దవలప్మెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణాలోని గత నెల 28వ తేదీ వరకు నిర్వహించిన 7వ జాతీయ స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఉద్యోగి దువ్వి గోపాల్ బంగారు పతకం సాధించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తు తనలోని క్రీడా ప్రతిభకు మెరుగులు దిద్దుకున్న డి.గోపాల్ బాక్సింగ్ పోటీలలో 80%-%86 కె.జిల విభాగంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ప్రధమ స్థానంతో పాటు బంగారు పతకం అందుకున్నారు. గత 20 సంవత్సరాలుగా విశాఖ బాక్సింగ్ తరపున పలు జిల్లా, రాష్ట్రస్థాయి పతకాలు సాధించాడు. ఉద్యోగి ప్రతిభను గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి, రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఎస్.వేణుగోపాల్ అభినందించారు.

### పబ్లిక్ గ్రీవెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే
# వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, మే 1, ప్రభాత వార్త :**
దక్షిణ నియోజకవర్గం పరిధిలో సీతంపేట కార్యాలయం లో గురువారం పబ్లిక్ గ్రీవెన్స్ డే లో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి పలు రకాల సమస్యలపై వచ్చిన వినతి పత్రాలను నేరుగా స్వీకరించారు. అనంతరం ఆ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ వార్డునుంచి ప్రజలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# జూ పార్క్‌ను సందర్శించిన ఎంపీ శ్రీభరత్



(7వ పేజీ నుంచి తరువాయి)
వారికి ఉత్తమమైన అనుభవం కల్పించేందుకు అభివృద్ధి చర్యలు అత్యంత అవసరం," అని తెలిపారు. అధికారులతో సమావేశమై, జూ అభివృద్ధి కోసం తగిన ప్రణాళికలు రూపొందించాలని, మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీ సూచించారు. విజిటర్ల సౌలభ్యం కోసం ఆధునిక సౌకర్యాలను ప్రవేశపెట్టేందుకు అవసరమైన నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని కూడా శ్రీభరత్ అన్నారు..ఈ సందర్భంలో చీఫ్ కన్సర్వేటర్ దివాన్ మరియు డిప్యూటీ కన్సర్వేటర్లు, క్యూరేటర్ మంగమ్మ మరియు జూ సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సీపట్నం అభివృద్ధికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృషి

### 6.55 కోట్ల విలువైన 9 రోడ్డు పనులకు నిధులు మంజూరు

**నర్సీపట్నం, మే 1, ప్రభాత వార్త :**
స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో నర్సీపట్నం అభివృద్ధికి నర్సీపట్నం నియోజకవర్గానికి రూ.6.55 కోట్ల విలువైన 9 రోడ్డు పనులకు ప్రభుత్వం ద్వారా అనుమతి మంజూరు అయ్యాయి. అయ్యన్నపాత్రుడు నిరంతరం చేస్తున్న అభివృద్ధి పనుల పరంపరలో ఇప్పటికే నియోజకవర్గానికి 97 కోట్ల రూపాయలు అభివృద్ధికి నిధులు తీసువచ్చారు. అయ్యన్న కృషి కారణంగానే నర్సీపట్నం నియోజకవర్గానికి నాబార్డ్ కింద 655.00 లక్షలు విలువైన 9 రోడ్డు పనులకు పరిపాలనా అనుమతి ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పనులు మొత్తం 20.68 కిలోమీటర్ల మేర విస్తరించి, నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత రవాణా దారులను మెరుగుపరచనున్నాయి. ఎస్సీ, ఎస్టీ, జనరల్ కేటగిరీలకు అనుగుణంగా పనులు మంజూరు కావడం విశేషం.

**మంజూరైన పనుల వివరాలు:**
1. నర్సీపట్నం-కాకరపాడు ఆర్ అండ్ బీ రోడ్డునుంచి అమ్మపేట వరకు - రూ.50.00 లక్షలు - 1.60 కిమీ - గోలుగొండ మండలం
2. జోగుంపేట మీదుగా సలికమల్లవరం వరకు రోడ్ - రూ.75.00 లక్షలు - 2.00 కిమీ - గోలుగొండ మండలం
3. చొద్యం, విప్పలపాలెం మీదుగా గడంపలెం వరకు రోడ్ - రూ.60.00 లక్షలు - 2.00 కిమీ - గోలుగొండ మండలం
4. కోతపాలెం మీదుగా దారపాలెం వరకు రోడ్ - రూ.90.00 లక్షలు - 3.00 కిమీ - గోలుగొండ మండలం
5. తల్లపాలెం-జడ్.గంగవరం వరకు రోడ్ - రూ.45.00 లక్షలు - 1.60 కిమీ - మాకవరపాలెం మండలం
6. వెములపూడి నుండి పెద్దఉప్పరగూడెం వరకు రోడ్ - రూ.60.00 లక్షలు - 1.60 కిమీ - నర్సీపట్నం మండలం
7. కృష్ణాపురం నుండి వెములపూడి via బుచ్చన్నపాలెం (BT పునరుద్ధరణ) - రూ.90.00 లక్షలు - 3.68 కిమీ - నర్సీపట్నం మండలం
8. పీకేగూడెం నుండి లక్ష్మీపురం వరకు రోడ్ - రూ.50.00 లక్షలు - 1.60 కిమీ - నాతవరం మండలం
9. తండవ జంక్షన్ (డి.ఎర్రవరం) నుండి కురువాడ వరకు - పూటమల్ల, మాదవనగరం మీదుగా - రూ.135.00 లక్షలు - 3.00 కిమీ - నాతవరం మండలం

ఈ రోడ్డు నిర్మాణాలు పూర్తయితే, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి. ఈ అభివృద్ధి పనులకు ప్రోత్సాహం ఇచ్చిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు కు నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# పదివేల రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసాం..

(7వ పేజీ నుంచి తరువాయి)
కనెక్టెడ్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను అందిస్తున్న పీఎం సూర్యఘర్ పథకానికి ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ గృహ వినియోగదారుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తుందని సీఎండీ తెలిపారు. ఇప్పటివరకు 33,556 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన పదివేల రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను గృహ వినియోగదారులకు ఏర్పాటు చేసామన్నారు. తద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి 77 కోట్ల రూపాయలు సెంట్రల్ ఫైనాన్స్ అసిస్టెన్స్ (సబ్సిడీ) ని వినియోగదారులకు లబ్ది చేకూరిందన్నారు. ఇందులో శ్రీకాకుళం జిల్లాలో 1066 మంది వినియోగదారులకు 3282 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్లు, పార్వతీపురం మన్యం 135 మందికి 414 కిలోవాట్లు, విజయనగరం 935 మందికి 2955 కిలోవాట్లు, విశాఖపట్నం 1501 మందికి 5588 కిలోవాట్లు, అనకాపల్లి 757 మందికి 2378 కిలోవాట్లు, అల్లూరి సీతారామరాజు ఆరుగురికి 22 కిలోవాట్లు, డాక్టర్ అంబేద్కర్ కోనసీమ 561 మందికి 1812 కిలోవాట్లు, కాకినాడ 1139 మందికి 4036 కిలోవాట్లు, తూర్పుగోదావరి 1199 మందికి 4099 కిలోవాట్లు, పశ్చిమగోదావరి 1228 మందికి 4090 కిలోవాట్లు, ఏలూరు 1473 మందికి 4877 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్లను నిర్మించామని వివరించారు. ఈ పథకాన్ని వినియోగదారులకు మరింత చేరువ చేసేందుకు విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తున్నామని తెలిపారు. తమ ఇంటి మిద్దెపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకొని విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించుకొనే అవకాశాన్ని వినియోగించుకోవాలని వినియోగదారులందరికి సీఎండీ విజ్ఞప్తి చేసారు. ఈ పథకంలో భాగంగా ఒక కిలోవాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకోవాలనుకొనే వినియోగదారులు తమ ఇంటి పైకప్పుపై కనీసం 100 చదరపు అడుగుల స్థలం కలిగి ఉండాలన్నారు. ఒక కిలోవాట్ సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొన్నవారికి 30,000 రూపాయలు, 2 కిలోవాట్లకు 60 వేలు, 3 కిలోవాట్లకు గరిష్టంగా 78,000 రూపాయల వరకు సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. 3 కిలోవాట్లు ఏర్పాటు చేసుకొన్న ఇంటికి నెలకు కనీసం 360 యూనిట్ల వరకు ఉత్పత్తి అవుతుందని, ఇంటి అవసరాలకు వాడుకోగా మిగిలిన అదనపు విద్యుత్‌ను విద్యుత్ సంస్థకు విక్రయించడం ద్వారా అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చన్నారు. ఈ పథకంలో భాగంగా సున్నా బిల్లింగ్ వచ్చిన వినియోగదారులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ ఖర్చులతో ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే ఉత్సవాలకు ఆహ్వానించి సత్కరించిందని తెలిపారు. అపార్టుమెంట్లలోని కామన్ సర్వీస్ కు ఉన్న కాంట్రాక్టు లోడుకు అనుగుణంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. 500 కిలోవాట్ల వరకు కిలోవాట్ కు 18,000 రూపాయల చొప్పున సబ్సిడీ అందిస్తున్నామన్నారు. సోలార్ ప్లాంట్లు ఏర్పాటుచేసుకొనేందుకు ఈఎంఐ పద్ధతిలో చెల్లించేందుకు అతి తక్కువ వడ్డీకి బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నామన్నారు. ఇందుకోసం వినియోగదారులు పీఎం సూర్య ఘర్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని, అందులో ఎంపానల్ అయిన 347 మంది వెండర్స్ లో తమకు నచ్చిన వారివద్ద నుంచి సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుకు గానీ, నెట్ మీటర్ కోసం గానీ ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని స్పష్టం చేసారు. మరిన్ని వివరాలకు వెబ్ సైట్ ను సందర్శించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా పీఎం సూర్యఘర్ పథకాన్ని వినియోగదారులకు చేరువ చేసేందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ సీఎండీ అభినందనలు తెలిపారు.

# ప్రతి ఆంధ్రుడు కన్న కల నిజం అవుతోంది

(7వ పేజీ నుంచి తరువాయి)
భవన న్నిర్మాణం పూర్తి చేస్తారు అని అన్నారు. సుమారు లక్ష కోట్లు రూపాయలు తో అద్భుత నగరం ఆవిష్కృతం అవబోతుందని అన్నారు. గడిచిన ఐదేళ్లలో జగన్ అమరావతి పై విషం కక్కారు. అ ఐదేళ్లలో కనీసం ఒక్క ఇటుక పెట్ట లేదు అని ఎద్దేవా చేశారు. పైగా నిర్మాణ భవనాలు అడ్డుకున్నారని దుయ్యబట్టారు. అక్కడ మెటీరియల్ ను దొంగలను ఉసి గోల్పి దొంగతనాలు చేయించారని, జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానులు పేరుతో మూడు ప్రాంతాల్లో చిచ్చు రేపారని అన్నారు. అందుకే 2024 ఎన్నికల్లో మూడు రాజధానులు పేరు ఎత్తినందుకు జగన్మోహన్ రెడ్డికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. కేంద్ర సహకారంతో రాష్ట్రం డబుల్ ఇంజిన్ స్పీడ్ తో ముందుకు పోతోందని అన్నారు. సమావేశంలో జోన్ మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్న రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు తమ్మినేని మోహన్, ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి జయరాజ్ జాన్ పాల్గొన్నారు.

# సింహగిరిపై మొదలైన దర్యాప్తు

(7వ పేజీ నుంచి తరువాయి)
విచారణ మొదలుపెట్టారు కేంద్ర ప్రభుత్వ ప్రసాద పథకంలో భాగంగా నిర్మాణ బాధ్యత తీసుకున్న పర్యాటక శాఖ ఇంజనీరింగ్ అధికారులు సింహాచలం దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులను అడిగి వివరాలు సేకరిస్తున్నారు. ఈ నిర్మాణం ప్రసాద్ స్కీం పరిధిలో ఉన్నదా? లేదా? అన్న అంశం కీలక పాత్ర కానుంది. ఈ నిర్మాణం అధికారికంగా చేసిందేనా ? అలా అయితే ఇందుకు సంబంధించి లిఖితపూర్వకంగా ఆదేశాలు ఏమైనా ఉన్నాయా? అన్న ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది. అదేవిధంగా నాణ్యత అంశం కూడా క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టనున్నారు. త్రిసభ్య కమిషన్ చైర్మన్ సురేష్ కుమార్ మాట్లాడుతూ సింహాచలం దేవస్థానంలో ప్రమాదం రాష్ట్ర ప్రజలను కలిసి వేసిందని అన్నారు. ఈరోజు దేవాదాయ, పర్యాటక శాఖ అధికారులు, చందనోత్సవం కు ఏర్పాట్లు చేసిన అధికారులను,కాంట్రాక్టర్ ను విచారించామని, ప్రమాద స్థలాన్ని పరిశీలించి శాంపుల్స్ ను సేకరించామన్నారు. నాసిరకంగా గోడ నిర్మించడం వలనే ప్రమాదం జరిగినట్టు కనిపించిందని, వారం పది రోజుల వ్యవధిలోనే గోడ నిర్మాణం జరిగింది.చందనోత్సవం కోసం తాత్కాలికంగా గోడ నిర్మాణం చేసినట్లు చెబుతున్నారు.టెంపులు మాస్టర్ ప్లాన్ నిబంధనలకు అనుకూలంగా జరిగిందా లేదా అనేది నిర్ధారిస్తాం అని, కాంట్రాక్టర్ తో పాటు అనుమతి ఇచ్చిన అధికారులు ఎవరు.. వాళ్ళ ప్రమేయం పైన విచారణ జరుగుతుందని అన్నారు. విచారణ పూర్తి చేసి మూడు రోజులలో ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందిస్తామన్నారు.

**సంచలన నిజాలు బయటపెట్టిన కాంట్రాక్టర్....**
కాగా విచారణ కమిటీ ముందు కాంట్రాక్టర్ లక్ష్మణరావు సంచలన విషయాలు చెప్పారు. చందనోత్సవం కు తక్కువ సమయం ఉన్నందున గోడ కట్టనని చెప్పానని, దేవస్థానం, టూరిజం అధికారులు వత్తిడి మేరకు పని ప్రారంభించానని అన్నారు. నాలుగు రోజుల ముందు పని మొదలుపెట్టానని చెప్పారు. ఇది టెంపరరీ గోడ అని చెప్పడంతో, దైవ కార్యక్రమం కనుక గోడ నిర్మాణం చేపట్టానని చెప్పారు.

# విశాఖ నగరానికి మహర్దశ

**నేడు రూ. 172 కోట్లతో 5 ఎకరాల్లో మధురవాడలో వర్చువల్ గా యూనిట్ మాల్ నిర్మాణానికి ప్రధాన మోదీ శంకుస్థాపన**

**మధురవాడ, మే 1, ప్రభాతవార్త**
అమరావతిలో నేడు రాజధాని నిర్మాణ పనులు ప్రధాని మోదీ చేతులు మీదుగా పునః ప్రారంభం కానున్నది. అమరావతి పనులతో పాటు మరికొన్ని అభివృద్ధి పనులకు మోదీ శ్రీకారం చుట్టనున్నారు. అందుకు అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా విశాఖపట్నం యూనిటీ మాల్ ఫౌండేషన్.. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునర్నిర్మాణం పనులతో పాటు విశాఖ నగరం మధురవాడ లో రూ. 172 కోట్లతో యూనిట్ మాల్ నిర్మాణానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. దీనికోసం కేంద్రం మొదటి విడతగా రూ. 86 కోట్లు ఇవ్వగా... టెండర్ల ప్రక్రియ పూర్తయింది. ఇందుకోసం మధురవాడ రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 426/2 లో 5 ఎకరాల్లో నిర్మించనున్న ఈ మాల్ లో చేనేత, హస్తకళ ఉత్పత్తులు లభిస్తాయి. 2026 మార్చి నాటికి యూనిట్ మాల్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ మాల్ లో షాపులు, ఫుట్ కోర్టులు, థియేటర్లో వంటి అనేక సదుపాయాలు ఉంటాయి. ఈ మాల్ రుషికొండ బీచ్ కు 5 కిలో మీటర్ల దూరంలో సముద్రాన్ని ఆనుకొని కొండ ప్రాంతాల్లో ఉంటుంది.
జి ం ఫోర్ అంతస్తుల్లో మొదటి రెండు అంతస్థుల్లో 62 షాపులు, వన్ డిస్ట్రిక్ట్ - వన్ ప్రొడక్ట్ భౌగోళిక గుర్తింపు కింద దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ఉత్పత్తులను ఇక్కడ అమ్ముతారు. ఇక ఈ యూనిట్ మాల్లో మూడో అంతస్తు నుంచి సముద్రాన్ని చూడొచ్చు (సీ వ్యూ). నాలుగో అంతస్తులు కన్వెన్షన్ హాల్, రెండు చిన్న థియేటర్లు ఉంటాయి. ఇక్కడ రిటైల్ స్టోర్లు, ఫుడ్ కోర్టులు వినోద ప్రదేశాలు, ఫిట్నెస్ సెంటర్లు, బ్యాంకులు, ఫర్నిచర్ దుకాణాలు కూడా ఉంటాయి. వీటి ద్వారా వచ్చే ఆదాయంతో కేంద్రం ఇచ్చిన రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ ఈ మాల్ నిర్మాణం త్వరగా పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటుంది యూనిట్ మాల్ మాత్రమే కాదు... లులు మాల్ కూడా విశాఖపట్నం కి రాబోతుంది. ఇప్పటికే ప్రభుత్వం భూమిని కూడా కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ యూనిట్ మాల్ రాకతో వీటికి అనుబంధంగా చిన్న చిన్న పరిశ్రమలు రావడానికి కూడా అవకాశాలు ఉండడంతో నగరంలో ఉన్న నిరుద్యోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# పారిశ్రామిక వాడలో ఘనంగా "మే డే" వేడుకలు

**కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయాలి - కార్మిక హక్కులకు ప్రాధాన్యత కల్పించాలి**

**గాజువాక,మే 01,ప్రభాతవార్త :**
పారిశ్రామిక వాడలో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే 139వ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా పెదగంట్యాడ,గాజువాక,స్టీల్ ప్లాంట్,భేల్,అగనంపూడి,సిందియా తదితర ప్రధాన కూడలి వద్ద,పరిశ్రమల ప్రధాన ద్వారం వద్ద సీఐటీయూ ఏఐటీయూసీ ఇంటుక్ వై ఎస్ ఆర్ టి యూ సి తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు 'మేడే' సందర్భంగా జెండాలను ఆవిష్కరించి మే డే శుభాకాంక్షలు తెలియజేసారు. కార్మికుల త్యాగాలను స్మరించుకొని వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్మిక నేతలు మాట్లాడుతూ మే డే దినోత్సవ ఔన్నత్యాన్ని గుర్తు చేసారు. ఐక్యంగా ఉన్న నాడే హక్కుల సాధించు కోవచ్చునని అన్నారు. దేశ పురోగతికి కార్మికుల శక్తి ప్రధాన కారణమని,అయితే ప్రస్తుతం ప్రభుత్వాలు దానిని గుర్తుంచక పోగా కార్మికుల హక్కులను కాలరాస్తూ,చట్టాలను తుంగలో తొక్కు తున్నారని దీని వలన కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారని ఆవేదనలు వ్యక్తం చేసారు. హక్కులకోసం కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు,కార్మికులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డయాలసిస్ బాధితుడికి కొత్త పింఛన్ అందజేత

**గాజువాక,మే 01,ప్రభాతవార్త:**
ఎన్టీఆర్ భరోసా ద్వారా పేద వర్గాలకు మేలు కలుగుతుంది అని 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అన్నారు. వార్డులోని ప్రియదర్శిని కోలనీకి చెందిన డయాలసిస్ బాధితుడు పొన్నాడ గోపాలకృష్ణకు రూ.10 వేలు కొత్త పింఛన్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని లబ్ధిదారులకు అందజేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనా విధానాలు రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నాయని చెప్పారు.నియోజకవర్గ పరిధిలో శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్ని వార్డుల అభివృద్ధికి పూర్తి సహకారాన్ని అందిస్తున్నారని తెలిపారు.వార్డులో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షుడు కర్రి కృష్ణ, సచివాలయ వెల్ఫేర్ శశిభూషణ్,జయ,ఇళ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమంతువాకలో మే డే వేడుకలు

**ఆరిలోవ, మే 1, ప్రభాతవార్త**
కార్మికుల దినోత్సవం సందర్భంగా స్థానిక 9వ వార్డ్ హనుమంత వాక జంక్షన్లో గురువారం ఆటో యూనియన్ కార్మికులు.. జై హనుమాన్ ఆటో స్టాండ్ హనుమంతువాక సంఘ సభ్యులు , ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం మే డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమంతువాక గ్రామ అధ్యక్షులు బాదరు బాలరాజు, ఆటో స్టాండ్ అధ్యక్షులు శ్రీరపు సూరిబాబు పతాకాన్ని ఆవిష్కరణ చేసి మేడే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జికే రెడ్డి, ప్రధాన కార్యదర్శి జెన్మ రాజేష్, మదన్ రాయవలస సునీల్ కుమార్, కేశవ, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం అన్ని దానాల్లో మిన్న




**విశాఖపట్నం):మే 1, ప్రభాతవార్త**
వాసవి క్లబ్ వాల్తేర్ కపుల్స్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. దయా ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్ట ర్ ఉసిరికల పద్మజ , తాతాజీ ఆర్థిక సహకారంతో వాసవి క్లబ్ వాల్తేర్ కపుల్స్ ఆధ్వర్యంలో విశిష్టమైన అన్నదానం కార్యక్రమాన్ని విశాఖ కేజీహెచ్ ఓ పి గేటు సమీపంలో ఘనంగా నిర్వహించారు. ఇక్కడ ప్రతి ఆదివారం అన్నదానం చేస్తున్నామని నిర్వాహకులు గుర్తు చేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సేవా కార్యక్రమం పట్ల వారి నిబద్ధతను అందరూ హృదయపూర్వకంగా అభినందించారు. సమాజానికి సేవలు అందిస్తున్న ఉసిరికల పద్మజ సేవా దృక్పథాన్ని కొనియాడారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షగా తెలిపారు. ఈ పుణ్యకార్యం, సేవ, సమాజానికి నిస్వార్థ సమర్పణకు అద్భుతమైన ఉదాహరణగా నిలిచింది. సేవ చేసే చేతులు ప్రార్థించే చేతులకన్నా గొప్పవి అన్నారు ఈ కార్యక్రమంలో చైర్మన్ పీ.రమేష్, జీ.సత్య వాణి, ఎం.సునీల్ గుప్త, టి.సంపత్, తదితరులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ **I, KORPU KASI VISWESWARA RAO** S/O KORPU VENKATESWARLU, previously called KORPU VISWESWARA RAO R/O FNO. 302, BALAJI TOWERS, CHIVATAM, UNDRAJAVARAM, WEST GODAVARI, now changed my name from KORPU VISWESWARA RAO to KORPU KASI VISWESWARA RAO Henceforth I will be called as **KORPU KASI VISWESWARA RAO** for all purposes.
(Ro.4131)

★ **I, SUNKARA SURYA KUMARI** W/O SUNKARA RAVI KUMAR previously called SUNKARI SURYA KUMARI R/O 71-31-107/43, GUDIVADA APPANNA COLONY, MALKAPURAM, VIZAG now changed my name from SUNKARI SURYA KUMARI to SUNKARA SURYA KUMARI Henceforth I will be called as **SUNKARA SURYA KUMARI** for all purposes.
(Ro.No.4137)

★ **I, SUNKARA NAGARATNAM** W/O SUNKARA DEMUDU previously called SUNKARI NAGARATNAM R/O 71-31-107/43, GUDIVADA APPANNA COLONY, MALKAPURAM, VIZAG now changed my name from SUNKARI NAGARATNAM to SUNKARA NAGARATNAM Hence forth I will be called as **SUNKARA NAGARATNAM** for all purposes.
(Ro.No.4142)

★ **I, DARAPUREDDI SEETALAKSHMI** W/O DARAPUREDDI RAMESH NAIDU, previously called LAGUDU SEETALAKSHMI, R/O G-105, MK GRAND APTS., SHEELANAGAR, GAJUWAKA, VIZAG now changed my name from LAGUDU SEETALAKSHMI to DARAPUREDDI SEETALAKSHMI Henceforth I will be called as **DARAPUREDDI SEETALAKSHMI** for all purposes.
(Ro.No.4135)

★ **I, SUNKARA RAVI KUMAR** S/O SUNKARA DEMUDU previously called SUNKARI RAVI KUMAR R/O 71-31-107/43, GUDIVADA APPANNA COLONY, MALKAPURAM, VIZAG now changed my name from SUNKARI RAVI KUMAR to SUNKARA RAVI KUMAR Henceforth I will be called as **SUNKARA RAVI KUMAR** for all purposes.
(Ro.No.4143)

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# పనుల నాణ్యతా లోపాలు సహించేది లేదు

*- అవసరమైన పనుల మంజూరుకు అంచనాలు తయారు చేయండి*
*- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్*



**పాడేరు,మే1, (ప్రభాతవార్త)**
పెదబయలు మండలం ఎగువ పేదపల్లి గ్రామంలో జల్జీవన్ మిషన్ ద్వారా జరుగుతున్నగ్రావిటీ పథకం పనులు నాణ్యతలో లోపాలు ఉంటే సహించేది లేదని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ హెచ్చరించారు. గురువారం జిల్లా కలెక్టర్ పెదబయలు మండలంలో పలు గ్రామాలు సందర్శించి గ్రామస్తుల తో మాట్లాడారు. గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పలు సమస్యలపై నివేదించారు. జడిగూడ గ్రామంలో గ్రావిటీ సమస్య ఉన్నందున గ్రావిటీ స్కీం మంజూరు చేయాలని గ్రామస్తులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అయితే గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం కింద ఎనిమిది లక్షలు మంజూరై ఉందని తెలుసుకున్న కలెక్టర్ వెంటనే పనులను ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు గ్రావిటీ పథకానికి సంబంధించిన వారి గ్రామ సమీపంలో కిలోమీటర్ల దూరంలో ఉన్న మంచినీటి ఊటను కలెక్టర్ సందర్శించారు.సదరు ఊట ప్రదేశంలో సత్వరంగా కుండీని నిర్మించి చెట్టుపక్కల ప్లాంటేషన్ చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. అంగన్వాడి కేంద్రం మరమ్మత్తులకు అంచనాలు వేసి పంపిస్తే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వనబంగి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనము పూర్తికి కూడా అంచనాలు తయారుచేసి ప్రతిపాదనలు సమర్పించాలని మండల ఇంజనీర్ ను ఆదేశించారు. వనబంగి గ్రామపంచాయతీకి చెందిన గడ్డి వలస గ్రామస్తులు వై. పేదపల్లి నుండి గడ్డి వలస వరకు తారు రోడ్డు మంజూరు చేయాలని, వనబంగి సర్పంచ్ వనబంగి గ్రామ పంచాయతీ పరిధిలోగల దిగువ పేదపల్లి దమ్ము గూడ వనసపుట్టు, తోటలగొంది, దుంబా గూడ గ్రామాలలో సిసి రోడ్లు నిర్మించాలని కోరగా అందుకు అవసరమైన అంచనాలు రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపీటీసీ, వైస్ ఎంపీపీల అభ్యర్థన మేరకు నిమ్మ గుంట నుండి సీకరి పంచాయితీ లబ్బరి వరకు కిలోమీటర్ వరకు తారు రోడ్డు నిర్మాణం కొరకు కూడా ప్రతిపాదనలు పంపించమని ఆదేశించారు. జడిగూడ గ్రామం నుండి కొర్ర హరికి సదరం సర్టిఫికెట్ ఉన్నప్పటికీ వికలాంగుల పింఛను మంజూరు కావట్లేదని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా తదుపరి ప్రభుత్వం ఉత్తర్వులు వచ్చిన తర్వాత పింఛను మంజూరుకు ప్రతిపాదించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పూర్ణయ్య తాసిల్దార్ జి. రంగారావు, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, గ్రామీణ నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాలకృష్ణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మత్స్యలింగం, మండల ఇంజనీరింగ్ అధికారి శివరామయ్య, ఫైర్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాముడు, డి ఆర్ డి ఎ ఏపీఎం దేవమంగా జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఏపీఓ సూరిబాబు, వైస్ ఎంపీపీ శ్రీ కొర్ర రాజబాబు, కన్సల్టెంట్ శ్రీ పార్థసారథి, వనబంగి గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్రా కాసులమ్మ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గూడుపమ్మ క్షేత్రానికి పోటెత్తిన భక్తులు



**నక్కపల్లి, ప్రభాతవార్త**
మండలంలోని రేబాక గూడుపమ్మ తల్లి క్షేత్రాన్ని గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. కోటవురట్ల, రౌతులపూడి, నక్కపల్లి,ఎస్ రాయవరం, గొలుగొండ, నాతవరం మండలాల్లోని అనేక గ్రామాల నుంచి భక్తులు గూడుపమ్మ తల్లి క్షేత్రానికి వచ్చారు. నవదుర్గ సహిత అష్టాదశ శక్తి పీఠాల దేవతామూర్తులతో కూడిన గూడుపమ్మ తల్లి క్షేత్రాన్ని దర్శించుకున్నారు. భక్తుల గోత్రనామాలతో ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయం రద్దీగా కనిపించింది. ఆలయం దర్శించుకున్న భక్తులకు నిత్య ప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

## కులగణన సర్వే నిర్ణయంపై హర్షం



**అనకాపల్లి, మే 1, ప్రభాతవార్త**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కులగణన సర్వేచేయుటకు నిర్ణయం తీసుకున్నందుకు ఆల్ ఇండియా బిసి ఫెడరేషన్ ఉమ్మడి విశాఖజిల్లా అధ్యక్షులు విల్లూరిపైడారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన ఎస్సి ఎస్టి, బిసి మైనార్టీ వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కులగణన సర్వే విజయవంతం చేయాలని గ్రామ యూనిటీగా తీసుకొని గణాంకాలు తయారు చేస్తే అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ సర్వే వల్ల ప్రతి గ్రామంలోనూ ఏ కులం వారు ఎంతమంది ఉన్నారు అన్నది సర్వే రిపోర్ట్ ప్రకారం వెల్లడి అవుతుందని దీనివలన అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కుల గణన సర్వే ను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విల్లూరి పైడారావు కోరారు.

## జిల్లా వ్యాప్తంగా 1.22 లక్షల మందికి రూ.51.49 కోట్లు లబ్ది

**- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**



**పాడేరు, మే1, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పింఛను పథకాన్ని లబ్దిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పెదబయలు మండలం, వనబంగి పంచాయతి మారుమూల పివిటిజి గ్రామమైన జడిగూడలో కలెక్టర్ స్వయంగా ఫించన్ల పంపిణీని చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ కేటగిరీల కింద లబ్దిదారులకు పింఛన్లు ప్రతి నెలా ఒకటవ తేదీన అందజేయటానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని దానిని అమలు చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. ఈ ఫించన్ల ద్వారా జిల్లా వ్యాప్తంగా 1,22,403 మందికి రూ. 51,48,66,500 లు లబ్ది చేకూరుతుందన్నారు. మొదటి రోజైన గురువారం సాయంత్రం 06.00 గంటల సమయానికి సుమారు 94.39 శాతం మందికి ఫించన్లు పంపిణీ చేయడం జరిగింది. జిల్లాలో మొత్తం 1,22,403 మందికి రూ. 51,48,66,500లు పించన్లు మంజూరు కాగా సాయంత్రం 06.00 గంటలకు 1,15,533 (94.39) మందికి రూ.48,49,80,500లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. మురళి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పూర్ణయ్య తాసిల్దార్ జి. రంగారావు, డి ఆర్ డి ఎ ఏపీఎం దేవమంగా, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఏపీఓ సూరిబాబు, వైస్ ఎంపీపీ కొర్ర రాజబాబు, వనబంగి గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్రా కాసులమ్మ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ పై జిల్లా కలెక్టర్ ఆరా



**అనకాపల్లి, మే 1, ప్రభాతవార్త**
పేదల సేవలో భాగంగా పంపిణీ చేస్తున్న ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్ల సక్రమంగా, సజావుగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం అనకాపల్లి మండలం కోడూరు పంచాయతీ ఎస్.సి. కాలనీలో ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రతినెల పెన్షన్లు సక్రమంగా అందుతున్నాయా, ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ డబ్బులు పూర్తిగా అందుతున్నాయా, పెన్షన్ అందజేస్తున్నపుడు ఎవరైనా డబ్బులు అడుగుతున్నారా వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్లు అందుకున్నపుడు డబ్బులు సరిచూసుకోవాలని తెలిపారు. లబ్ధిదారులు పెన్షన్ల పంపిణీ ప్రక్రియపై సంతృప్తి, సంతోషం వ్యక్తంచేశారు. అనంతరం జిల్లా కలెక్టరు అధికారులతో మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీ తొలిరోజే పూర్తిచేయుటకు కృషిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు అధికారి కె.శచీదేవి., మండల అభివృద్ధి అధికారి నర్సింగరావు, గ్రామ సర్పంచ్ సేనాపతి లక్ష్మీశ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ.. గ్రామాల్లోకి అధికారులు



**నక్కపల్లి, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా మొదటి తారీఖునే పంపిణీ చేసే పింఛన్ల కార్యక్రమం ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెల్లవారకముందే ఆయా గ్రామాలకు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు తోపాటు పంచాయతీ కార్యదర్శులు పింఛన్ బాధ్యులు చేరుకొని పంపిణీ చేసే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. సీతారామరాజు నక్కపల్లి తో పాటు పలు గ్రామాల్లో పింఛన్ కార్యక్రమాన్ని నేరుగా పరిశీలించారు. నూటికి నూరు శాతం పింఛన్లు అందేటట్లు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలంలోని వేంపాడు కొత్తూరు వద్ద నూతనంగా మంజూరైన పింఛన్ ను ఎండిఓ చేతుల మీదుగా అందజేశారు. ఏపీఎం శ్రీనివాసరావుతో పాటు ఇన్చార్జి ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు ,కార్యదర్శులు మూర్తి ,పివిపి రాజశేఖర్, నర్సింగరావు తదితరులు ఉన్నారు.

## స్పందించిన అధికారులు



**నక్కపల్లి, ప్రభాతవార్త**
మండలంలోని దొంకాడ గ్రామంలో ఎస్సీ కాలనీలోకి డ్రైనేజీ నీరు ఇళ్లల్లోకి వచ్చిందని అధికారులు దృష్టికి రావడంతో



స్పందించిన అధికారులు గురువారం ఆ గ్రామాన్ని సందర్శించి కాలువలో ఉన్న పూడిక ను తీసివేసి శుభ్రం చేశారు. ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో సర్పంచి చంద్రక కొండలరావు, కార్యదర్శి కలసి గ్రామంలో అణువణువు పరిశీలించి దగ్గరుండి శుభ్రం చేయించారు. అదేవిధంగా రమణయ్యపేట గ్రామంలోకి పోలవరం కాలువ మట్టి కారణంగా వచ్చిన వర్షపునీరు విషయమే చర్యలు చేపట్టారు. సర్పంచ్ కర్రీ శీను దగ్గరుండి పనులు చేయించారు.

## అనకాపల్లిలో సిఐటియు అధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవం




**అనకాపల్లి, మే 1, ప్రభాతవార్త**
అనకాపల్లిలో మేడే దినోత్సవం ఘనంగా జరిగింది. సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.లోకనాథం, బేవరేస్ ఎంప్లాయిస్ యూనియన్ వద్ద గంటా శ్రీరామ్, కోండారావు, మున్సిపల్ కార్యాలయం వద్ద వై.ఏసురాజు, బాటా సెంటర్ వద్ద ముఠా కార్మిక సంఘం నాయకులు బీశెట్టి అప్పారావు, ఆర్.ఎ ఆర్ఎస్ వద్ద కె. నందేశ్వరరావు, బైపాస్ వద్ద ట్రాఫిక్ ఎస్ఐ డి.శేఖర్ జెండా ఆవిష్కరణలు చేశారు. పార్సిల్ కార్యాలయం, శంకరం గ్రామంలో, బిఎస్ఎన్ఎల్ కార్యాలయం, భవన నిర్మాణ కార్మికులు పార్క్ సెంటర్ లోను, ఏపీఎస్ఆర్టీసీ డిపో వద్ద, ఆర్టీసీ కార్మికులు, జీవీఎంసీ యుజిడి కార్మికులు ఘనంగా మేడే పతాకావిష్కరణలు ఉత్సవంగా నిర్వహించడం జరిగింది. 13 సెంటర్లు వద్ద మేడే దినోత్సవాలు జరపడం జరిగింది. ఈ సందర్భంగా బిస్కెట్లు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. బాటా సెంటర్ నుంచి నాలుగు రోడ్ల వరకు ర్యాలీ చేసి అనంతరం బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.లోకనాథం మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ముఠా కార్మికులకి సమగ్ర చట్టం చేయాలని, కార్మికుల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.శంకరరావు మాట్లాడారు. బైపాస్ ముఠా కార్మికులను ఉద్దేశించి సిఐటియు నాయకులు గంటా శ్రీరామ్ మాట్లాడారు. ఇదే సంకల్పంతో కార్మికులందరూ ఐక్యతగా మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టి.సురేష, వారాది సత్యనారాయణ, మంద రాము, కాంద్రేగుల రాంబాబు, యర్రంశెట్టి శివకుమార్, సంతోష్, అజయ్, నూకరాజు,కె. అప్పలరాజు, మజ్జి శంకర్రావు, పి.ఎన్.వి పరమేశ్వరరావు, అల్లు రాజు, చలపతి, బి.నూక అప్పారావు, కె. తేలయ్యబాబు, బిఎస్ఎన్ఎల్ నాయులు అప్పారావు, బిల్డింగ్ వర్కర్ సూర్యనారాయణ, ఆశ వర్కర్స్ సూర్యకళ, రమణమ్మ పంచాయతీ ఎర్రబెల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో మేడే ర్యాలీ



**నక్కపల్లి, ప్రభాతవార్త**
ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా నక్కపల్లి మండల కేంద్రంలో ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మూర్తి, ఏపీఓ భాగ్యలక్ష్మి, పలువురు మండల పరిషత్ ఉద్యోగులు ఉన్నారు.

## పాములు ఎవరికీ హానీ తలపెట్టవు..వాటిని చంపవద్దు

**- పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు**



**పాడేరు,మే 1, ప్రభాతవార్త**
పాములు ఎవరికీ హానీ తలపెట్టవద్దని వాటిని చంపవద్దని పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు పిలుపు నిచ్చారు.పాడేరు పట్టణానికి చెందిన స్నేక్ క్యాచర్ వాసు ఒకరి ఇంట్లో పామును పట్టుకోగా ఆ పామును ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు వద్దకు తీసుకురాగా పామును పట్టుకొని కొంతసేపు ఆడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాములు ఎవరికీ హానీ తలపెట్టవని వాటిని చంపవద్దని ఎవరింట్లో పాము కనిపించినా స్నేక్ క్యా వాడుకు సమాచారం ఇస్తే పామును పట్టుకొని సురక్షితంగా అడవిలోకి విడిచిపెడతారని అయన అన్నారు.పాముతో భయంలేకుండా ఎమ్మెల్యే చేతుల్లో పట్టుకొని కొంతసేపు ఆడారు.

## హాస్టల్‌వార్డెన్‌ను సన్మానించిన పూర్వవిద్యార్థులు



**అనకాపల్లి, మే 1, ప్రభాతవార్త**
22 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా తమ హాస్టల్ వార్డెన్ ను ఘనంగా సన్మానించారు. దిమిలి 2003 2004 10వ తరగతి హాస్టల్‌బ్యాచ్ 22 సంవత్సరాల తరువాత గురువారం కలుసుకున్నారు. ఆత్మీయ కలయిక సందర్భంగా హాస్టల్ వార్డెన్ అయిన ఆదిరెడ్డి చిన్న కన్నబాబు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనతో కలిసి పాత జ్ఞాపకాలు నెమరు వేసుకొని గురువుల ఆశీర్వాదం ఎల్లప్పుడూ తమపై ఉండాలని కోరారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ 22 సంవత్సరాలు గడిచినా విద్యార్థులు గుర్తు పెట్టుకుని సన్మానం చేయడం ఆనందంగా ఉందని, ఈ మధురమైన రోజు జీవితాంతం గుర్తుండిపోతుందని అన్నారు.

## జనసేన కిట్లు పంపిణి



**నక్కపల్లి, ప్రభాతవార్త**
జనసేన పార్టీ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గంలో క్రియాశీలక కిట్ల పంపిణీ కార్యక్రమం నక్కపల్లి సుబ్బరామిరెడ్డి కళ్యాణమండపంలో గురువారం ఆ పార్టీ శ్రేణులు నిర్వహించారు. నాలుగు మండలాలలో గల 108 మంది క్రియాశీలక వాలంటీర్స్‌తో 14354 పార్టీ సభ్యత్వాలు నమోదు చేయడం చాలా సంతోషంగా ఉందని కేంద్ర కార్యాలయం మంగళగిరి నుంచి వచ్చిన టీమ్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియలో తొలి మూడు స్థానాల్లో గెడ్డం చలపతి, నల్లల రత్నాజీ, పిక్కి స్వామి నిలిచారని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, పార్టీ ముఖ్య నాయకులు తోట నగేష్ వారందరినీ అభినందించారు. మాట్లాడుతూ జనసేన పార్టీలో కార్యకర్తగా పనిచేయడం అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఎంపీటీసీలు ఆకేటి గోవిందరావు, పేర్ల మాధవ, మాకినీడు చిట్టిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవవరపు రఘు, ఉపమాక జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేష్, పల్లి దుర్గారావు, పక్కుర్తి కృష్ణ, సర్పంచ్ పులగపురి అప్పలనర్స,మండల పార్టీ అధ్యక్షులు వెలగ సుధాకర్, వై నానాజి, పప్పల శివ, మత్స్య కార విభాగ సభ్యుడు సంజీవరావు, పార్టీ ముఖ్య నాయకులు జగ్గన్నదొర, పాము గణేష్, ఆచంట దొర, యలమంచిలి చంద్రరావు, లింగంపల్లి జ్యోతికుమార్, పిక్కి గోవిందు, మేరుగు మహేష్, బత్తిన గోవిందరావు, రాజు బంగారి, నాని, సాయి పాల్గొన్నారు.



## సందడి చేసిన పూర్వ విద్యార్థులు



**నక్కపల్లి, ప్రభాతవార్త**
ఎస్. రాయవరం మండలంలోని ధర్మవరం పాఠశాలలో 1999 2000 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సందడి చేశారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న సందర్భంగా ఒకరికొకరు ఆప్యాయతగా పలకరించుకున్నారు.

## పార్టీ కోసం కష్టపడదాం :"కొప్పిశెట్టి"



**నక్కపల్లి, ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా సభ్యత్వం పొందడం ఒక వరం అని మనస్ఫూర్తితో ప్రతి ఒక్కరం పని చేద్దామని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. మండల పార్టీ కార్యాలయంలో పార్టీ గుర్తింపు కార్డులను అందజేశారు. నక్కపల్లి మండల కేంద్రంలో వెంకటేష్ పార్టీ కార్యకలాపాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెంకులు రాజు, అద్దూరు భూషణం ,కక్కిరాల సురేష్, అద్దూరు లోవరాజు, మీసాల ఉమామహేశ్వరరావు, కర్రీ వెంకట సత్యనారాయణ( కేవీ), కొప్పిశెట్టి వీరబాబు ,సకురు సత్తిబాబు, అద్దూరి శ్రీనివాసరావు, అద్దూరు పెద్ద నాని, అల్లాడ తాతారావు, పచ్చిపులుసు నాగేశ్వరావు, మొండి నానాజీ, నడిగట్ల రమణ, సకురు అప్పారావు, కొత్త శీను,అప్పన్న,సుగురు స్వామి,నాగేశ్వరరావు, హరి పాల్గొన్నారు.


## గిరిజనకు ఇచ్చిన మాటను సిఎం చంద్రబాబు నిలబెట్టుకోవాలి

**- పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ డిమాండ్**



**పాడేరు, మే 1, ప్రభాతవార్త**
ఆదివాసీ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక డీఎస్ సి ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన నిరుద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ డా.తెడబారికి సురేష్‌కుమార్ గత మూడురోజులుగా నిర్వహిస్తున్న ఆమరణ నిరహార దీక్ష శిబిరాన్ని పాడేరు మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సందర్శించి సంఘీభావం ప్రకటిస్తూ దీక్ష శిబిరంలో కూర్చున్నారు. ఈ సందర్భంగా దీక్ష చేపట్టిన సురేష్ కుమార్ కు పూలదండ వేసి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మడ్జీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజనులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని..ఆదివాసీ గిరిజనులకు ప్రత్యేక డీఎస్సి ప్రకటించి నోటిఫికేషన్ విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. సురేష్ దీక్షలకు మద్దతుగా దీక్ష శిబిరంలో పాడేరు వైస్ ఎం పీ పీ కుంటుర్ల కనకాలమ్మ, పాడేరు పీసా ఉపాధ్యక్షులు బోనంగి వెంకటరమణ, పీసా కమిటీ ఉపాధ్యక్షులు అధ్యక్షులు పలాసి దన్నేటి రాంబాబు, వైసిపి యూత్ లీడర్ కొట్టగుల్లి నాగేంద్ర, మహిళా నాయకురాలు కోడా సుశీల, లకే సత్యవేణి, రాణి, తమర్భ. సింహాచలం నాయుడు వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన "కొప్పిశెట్టి"



**నక్కపల్లి, ప్రభాతవార్త**
నక్కపల్లి మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన వితంతువులకు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ గురువారం పింఛన్లను పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛను మంజూరు చేసే ఘనత ఆయనకే దక్కుతుందని వెంకటేష్ అన్నారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరరావు, మునుకుర్తి అప్పన్న ,కోసూరు శ్రీనివాసరావు ,పచ్చిపులుసు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## కులగణనకు కేంద్ర కేబినెట్ నిర్ణయం సంతోషం

**నక్కపల్లి, ప్రభాతవార్త**
కేంద్ర క్యాబినెట్ ఎన్నో సంవత్సరాలుగా అన్ని రాష్ట్రాలు ఎదురు చూస్తున్న జనగణనతో పాటు చేయాలని కులగణన దేశంలో బీసీలు అనేకమంది గత ఎన్నో సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయం పై ఎదురు చూస్తున్న సమయంలో ఆ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని ఆంధ్ర మత్స్యకారు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిక్కి కోదండరావు అన్నారు. బీసీ కులాలు ప్రతినిధులు ఉద్యమకారుల పోరాట ఫలితంగా 94 సంవత్సరాల తర్వాత దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర క్యాబినెట్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జనగణనతో పాటు కులగణన కూడా చేయాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం పైన దేశం మొత్తం బీసీ కులాలు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.

## ఆమరణ నిరాహార దీక్ష భగ్నం

**పాడేరు, మే 1, ప్రభాతవార్త**
ఆదివాసీ గిరిజన స్పెషల్ డీఎస్సీ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రాష్ట్ర ఆదివాసీ నిరుద్యోగుల కన్వీనర్ డా సురేష్‌కుమార్‌ను పోలీసులు బలవంతంగా ఆసుపత్రి సిబ్బంది ద్వారా ఆసుపత్రికి తరలించారు. ఆమరణ నిరాహార దీక్ష భగ్నం చేద్దామని ఆసుపత్రికి తీసుకువచ్చిన గాని నా పోరాటం ఆగదు.. నా ఆదివాసీ గిరిజన జాతి నిరుద్యోగుల కోసం స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చేవరకు, మా నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు, స్పెషల్ డీఎస్సీలో 100 గిరిజనులతోనే పోస్టుభర్తీ చేసేంత వరకు ఈ ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతుందని సురేష్‌కుమార్ తెలిపారు.



# ప్రపంచంలోనే తొలిసోలార్ నగరంగా అమరావతి

*- అమరావతి రాజధాని నిర్మాణంతో బావితరాలకు బంగారు భవిష్యత్*
*- జగన్ నీకు బుద్ధి ఉంటే రాజధానిపై విష ప్రచారం మానుకో*
*- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్*

**పాడేరు, మే 1, ప్రభాతవార్త**
అల్లూరిసీతారా మరాజు జిల్లా అరకు నియోజక వర్గం అనంతగిరి మండలం చిలకలగెడ్డ గ్రామంలో పర్యటించిన ఫించన్లు పంపిణీ చేశారు. అనంతరం విలేకరులతో ప్రత్యేక సమావేశం లో మాట్లాడారు. మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన అమరావతి రాజధాని అభివృద్ధిని తిరిగి పట్టాలు ఎక్కించేందుకు కూటమి ప్రభుత్వం అమరావతి 2.0 కు శ్రీకారం చుట్టిందన్నారు. 65 వేల కోట్లతో 217 స్క్వేర్ కిలోమీటర్లతో 8 వేల 3వందల 52 స్క్వేర్ కి.మీ విస్తీర్ణంలో రాజధాని అమరావతి రూపుదిద్దుకోబోతుంది.అమరావతి రాజధాని ప్రపంచంలోనే తొలి సోలార్ నగరంగా చరిత్ర సృష్టించనుందన్నారు. అమరావతి నగర విద్యుత్ అవసరాల నిమిత్తం 2,700 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని వినియోగించుకునేలా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు పరుగులు పెడుతున్నాయన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుజ్జి బాబు, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, క్లస్టర్ ఇన్చార్జిలు జోగులు, నిర్మల, యూనిట్ ఇన్చార్జిలు లక్ష్మణరావు, సుందరరావు, సమర్ధి దోన్ను టీడీపీ నాయకులు సన్నీ బాబు, అప్పలస్వామి, తిరుపతి దేముడు, శ్యామ్ శ్యామ్ కో ఆప్షన్ సభ్యులు మదీనా, మాజీ ఎంపీటీసీ కొండమ్మ, సమర్ధి దోన్ను ఆనంద్, అప్పల స్వామి ,వైస్ సర్పంచ్ కొండమ్మ వెంకటి గౌరీ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## నేడు రాష్ట్ర మన్యం నిరవధిక బంద్

**పాడేరు, మే 1, ప్రభాతవార్త**
ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయాలను డిమాండ్ చేస్తూ ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ మే 2 వ తేదీన ఇచ్చిన మన్యం బంద్ విజయవంతానికి సాధన కమిటీ అన్ని వర్గాలు సహకరించాలని సాధన కమిటీ పిలుపు నిచ్చింది. ఈ బంద్‌ను అన్ని వర్గాలు విజయవంతంచేయాలని కమిటీ కోరారు.

## కార్మిక హక్కుల రక్షణ కోసం పోరాడాలి : బలస శ్రీనివాస రావు



**రామభద్రపురం, మే 1 ప్రభాతవార్త**

ప్రపంచ కార్మిక పోరాట దినోత్సవం మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల రక్షణకు, దోపిడీ విముక్తి కోసం, సమ సమాజ సాధన కోసం పోరాడాలని, రామభద్రపురం మండల సెక్రటరీ బలస శ్రీనివాస రావు పిలుపునిచ్చారు. 8 గంటల పని దినం కోసం జరిగిన పోరాటంలో చిందిన కార్మికులు రక్తం తో వెలిసిన ఎర్ర జెండా నాయకత్వంలో ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం దోపిడీ విముక్తి కోసం పోరాడిన స్ఫూర్తితో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం, విజయనగరం జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం పై పోరాడాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ వర్కర్స్, మినీ వర్కర్స్ కు తెలంగాణ లో ఇచ్చిన విధంగా మన రాష్ట్రంలో కూడా వేసవి సెలవులు ఇవ్వాలి అని, స్టిల వర్కర్స్ కు కనీస వేతనం అమలు చేయాలి,పని భారం తగ్గించాలి. పాల్గొన్నవారు సత్యవతి, రాధ, చిన్నమ్ములు, భవాని, వెంకీ, అరుణ, ఆటో యూనియన్ నాయకులు బి.సోములు, రామకృష్ణ పాల్గొన్నారు.

## పాచిపెంట ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్.ఎల్.ఎన్. ప్రసాద్

**పాచిపెంట, మే 1 ప్రభాతవార్త**



పాచిపెంట మండల పరిషత్ అధికారిగా ఎమ్ .ఎల్. ఎ న్. ప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపీడీవో స్థానంలో ఇదే కార్యాలయంలో ఏవోగా పనిచేసిన జనార్ధన్ పాత్రో ఇన్చార్జి గాఎంపీడీవో బాధ్యతలు స్వీకరించారు. ఆయన సీతానగరం మండ లంలో పనిచేసిన ఎం ఎల్ ఎన్ ప్రసాదు పదోన్నతి పై పాచిపెంట ఎంపీడీవోగా ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ కావడంతో ఆ మేరకుఆయన ఈరోజు ఎంపి డిఓ కార్యాలయంలో ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించారన్నారు.ఈయన వెంట ఏవో జనార్ధన్ పాత్రో ఉన్నారు.

## ఘనంగా "మేడే" వేడుకలు



**గజపతినగరం, మే 1, ప్రభాతవార్త**

గజపతినగరం పట్టణంలో గురువారం మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. సిఐటియు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నిర్వహించిన మే డే దినోత్సవం లో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు నర్సింగ రావు జెండా ఆవిష్కరించారు. అలాగే వాసవి రైస్ మిల్ వద్ద జరిగిన మరో కార్యక్రమంలో పంచాయతీ కార్మిక యూనియన్ నాయకులు బి.కనకరాజు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రిక్షా కార్మిక సంఘం నాయకులు సూర్యనారాయణ పాల్గొన్నారు. కార్మిక వర్గ ఐక్యతను చాటి, అందర కార్మికులను ఒకే త్రాటి మీద నిలబెట్టి కార్మిక హక్కులు కాపాడుకోవడం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి. కృష్ణ,కోటి,అప్పలరాజు ,కృష్ణ ,గోవిందు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కార్మిక హక్కులు సాధించడానికి పోరాటాలే శరణ్యం

### ఏ ఐ టీ యు సి శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ రాధ

**పాచిపెంట, మే 1 ప్రభాతవార్త**



కార్మికులు హక్కులు సాధించాలంటే పోరాటాలే శరణ్యమని మన్యం జిల్లా ఏఐటియుసి శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ బి రాధ అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట సివిల్ సప్లై గోడౌన్ ఆవరణంలో మే డే సందర్భంగా కార్మికుల గుర్తుగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు యొక్క రక్షణ కోసం సమ సమాజం సాధన కోసం మే డే స్ఫూర్తి తో కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. సివిల్ సప్లై గోడౌన్ కళాసిలు నాయకులు నూకరాజు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## ఆశించి ఆశాభంగం... వబ్బిన సేవలను పార్టీ గుర్తించలేదు..

### నామినేటెడ్ పదవి ఇక లేనట్లే..



**శృంగవరపుకోట, మే 1 ప్రభాతవార్త**

టీడీపీ పార్టీలో కష్టపడిన వారిని గుర్తించి నామినేటెడ్ పదవులు ఇచ్చారు.మరి జనసేన పార్టీలో కష్టపడిన వారిని ఎందుకు గుర్తించడం లేదు. ఎందుకు నామినేటెడ్ పదవులు ఇవ్వడం లేదు.ఇది ఎస్.కోట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణకు పార్టీ ఇచ్చిన షాక్.వబ్బిన జనసేన పార్టీ ఆవిర్భావంలో క్రియాశీల సభ్యులుగా పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. తరువాత ఆయన అంచెలంచెలుగా ఎదిగి ఎస్.కోట నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ స్థాయికి చేరారు. నియోజకవర్గంలో వబ్బిన అనేక పార్టీ కార్యక్రమాలు చేపట్టారు.పార్టీకి నిరంతరం కృషి చేశారు. కానీ వబ్బినకు పార్టీ అండగా నిలవలేదని గుర్తించలేదని తెలుస్తుంది.ఇప్పటి వరకు నాలుగు దఫాలుగా ప్రకటించిన నామినేటెడ్ పదవుల జాబితాలో పెద్ద పదవి అయినా చిన్న పదవి అయినా వబ్బిన పేరు లేకపోవడం ఆశ్చర్యమే మరి. మొత్తం మీద వబ్బిన నామినేటెడ్ పదవి ఆశించి భంగపడినట్లు తెలుస్తోంది.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**గజపతినగరం, మే1,ప్రభాతవార్త**


గజపతినగరం విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో నిర్వహణ పనులు , చెట్టుకొమ్ములు తొలగింపు ప్రక్రియ నిమిత్తం ఈనెల 2 వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు బొబ్బిలి డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ ఏ. అనంతరావు గురువారం తెలిపారు. పురిటిపెంట గ్రామం పరిధిలోని గల మామిడిబంద కాలనీ, పురిటిపెంట, పురిటిపెంట హౌసింగ్ కాలనీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఈ అంతరాయానికి ఈ ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ప్రతిభతోనే ఉన్నత అవకాశాలు



**పార్వతీపురం, మే1, ప్రభాతవార్త:**

క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను కనబరచి ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని స్థానిక శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర అన్నారు. జిల్లా క్రీడా సాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ప్రాథమిక, ఉన్నత పాఠశాల స్థాయి వేసవి శిక్షణా తరగతులను గురువారం లాంఛనంగా ఆయన ప్రారంభించారు. వివిధ విభాగాల్లో క్రీడాకారులు ప్రదర్శించిన క్రీడలను తిలకించారు. వేసవి క్రీడా శిక్షణా శిబిరానికి క్రీడా సామాగ్రిని ఎమ్మెల్యే శిక్షకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారులు , స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్యక్షులు, ఆర్చరీ జిల్లా కార్యదర్శి డి.టీ.గాంధీ, పి.ఈ.టీలు, పీడిలు, క్రీడాకారులు, తదితరులు, పాల్గొన్నారు.



## దన్నానపేటలో తాగునీటి కష్టాలు తీర్చండి

**నెల్లిమర్ల, మే 1, ప్రభాతవార్త**

మండలంలోని దన్నానపేట గ్రామంలోని ఎస్సి కాలనీ ప్రజలకు తాగు నీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జైభీమ్ రావ్ భారత్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టొంపల నర్సయ్య, కనిగిరి శ్రీనివాసరావు అన్నారు. నెల్లిమర్లలో గురువారం వారు విలేకర్లతో మాట్లాడారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ . గ్రీవెన్స్లోనూ, మండల స్థాయి అధికారులకు ఫిర్యాదుచేసినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే తమ కాలనీ వాసులు తీవ్ర స్తాయిలో ఇబ్బందులు ఎదుర్కొనాల్ని ఉంటుందని అన్నారు. విద్యుత్ బిల్లులు చెల్లింపు కోసం శాఖ అధికారులు పత్తిడి చేస్తున్నారని నర్సయ్య, శ్రీనివాసరావు ఆరోపించారు.

## అందరి ఆశీస్సులతో డిసిసిబి అభివృద్ధికి కృషి.. చైర్మన్ నాగార్జున

**చీపురుపల్లి, మే 1, ప్రభాతవార్త**



అందరి ఆశీస్సులతో డి సి సి బి అభివృద్ధికి కృషి చేస్తానని చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. బుధవారం నాడు చీపురుపల్లి లోని తన స్వగృహంలో పలువురు ప్రముఖులు నాగార్జునను కలిసి సత్కరించారు. నెల్లిమర్ల నియోజకవర్గ శాసనసభ్యులు లోకం నాగ మాధవి విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ గా కిమిడి నాగార్జున నియమితులు అయిన సందర్భంగా గురువారం చీపురుపల్లిలో నాగార్జునను గజ మాలలు, జ్ఞాపిక, పుష్పగుచ్చాలతో సత్కరించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కాము నాయుడు, రౌతు నారాయణరావు, డిసిసిబి విజయనగరం జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సెక్రెటరీ బి అచ్యుతరావు వర్కింగ్ ప్రెసిడెంట్ పి శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ నాయుడు తదితరులు గజమాలతో నాగార్జునను సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంది చంద్రశేఖర రావు, కలిదిండి పాణి రాజు, పల్లేడ భాస్కరరావు, జనసేన నాయకులు మట్టా అయ్యప్ప, చెల్లిబోయిన రాము, కొవ్వాడ రఘు, పతివాడ రఘు, కనకాల రామారావు, బంటుమల్లి వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి పర్యటన విజయవంతం చేయండి: రాష్ట్ర కార్యదర్శి మల్లిక్ నాయుడు..



**చీపురుపల్లి , మే 1 ప్రభాతవార్త**

అమరావతి రాజధాని పనుల పున ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్రానికి విచ్చేయుచున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్ల నాయుడు అన్నారు. గురువారం నాడు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి నాయకులతో సమన్వయ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ చీపురుపల్లి నియోజకవర్గం నుంచి వేలాదిగా ప్రజలు కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు. శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు ఆదేశాలతో యువనాయకులు,రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు ఆధ్వర్యంలో ప్రధాని మోడీ అమరావతి పర్యటన, సభ విజయవంతానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. విభజనతో రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న నవ్యాంధ్రకు తొలి ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి రైతులను ఒప్పించి ముప్పై వేల ఎకరాలు భూమిని సమీకరించి, రాష్ట్ర పరిపాలన అమరావతి నుంచే జరిగేలా తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు నిర్మించటంతో పాటు ప్రధాని మోడీ సహకారంతో శాశ్వత రాజధాని నిర్మాణం కూడా చేపట్టారని తెలిపారు. చీపురుపల్లి నియోజకవర్గ నాలుగు మండలాల నాయకులు రౌతు కామ నాయుడు గవిడి నాగరాజు కోట్ల మోతీలాల్ సన్యాసినాయుడు పైల బలరాం సురేష్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ : గొట్టాపు వెంకటరమణ

**పార్వతీపురం, మే1, ప్రభాతవార్త:**



మండలంలో నర్సిపురం గ్రామంలో ఉదయం నుండి ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో టిడిపి సీనియర్ నేత గొట్టాపు వెంకటరమణతో పాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. వెంకటరమణ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఉదయం నుండే లబ్ధిదారుని ఇంటి వద్దే పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం మాట తప్పకుండా ఒకటవ తేదీనే ఇంటి వద్ద పెన్షన్ అందిస్తున్నదని అని అన్నారు. గొట్టాపు వెంకటరమణ తో పాటు సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం : మున్సిపల్ కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వర్లు

**పార్వతీపురం, మే 1, ప్రభాతవార్త :**

పట్టణ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేదించినట్లు మునిసిపల్ కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వర్లు తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే 120 మైక్రాన్ల మందం కన్నా తక్కువ మందం కలిగిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పార్వతీపురం పురపాలక సంఘ పరిధిలో నిషేదించడమైనదని అన్నారు. దీనిపై మైక్ అనౌన్స్మెంట్, ర్యాలీల ద్వారా వార్డుల్లోని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మార్చి-2025 మాసానికి సంబంధించి ప్లాస్టిక్ సంచులు వాడరాదని తెలియజేసి, మున్సిపల్ మార్కెట్లో గుడ్డ సంచులను స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ పంపిణీ చేసినట్లు తెలిపారు. వరహాల గెడ్డలో వ్యర్థాలను కొంతమేర జెసిబి, పారిశుధ్య కార్మికుల సహాయంతో తొలగించామని, పూర్తి స్థాయిలో వరహాల గెడ్డలో గల వ్యర్థాలను తొలగించడానికి తగు చర్యలు చేపడుతున్నట్లు ఆయన ప్రకటనలో వివరించారు.

## నేటి నుంచి పారిశుధ్య స్పెషల్ డ్రైవ్ :కమీషనర్ తారక్ నాధ్ వెల్లడి



**నెల్లిమర్ల, మే1, ప్రభాతవార్త**

నెల్లిమర్ల నగర పంచాయితీలో మే 2వ తేదీ శుక్రవారం నుంచి నెల రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం (స్పెషల్ డ్రైవ్) నిర్వహించనున్నట్లు .కమీషనర్ ఎ.తారకానాథ్ వెల్లడించారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించిందని అన్నారు. 2వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రధాన రోడ్ల పక్కన ఉన్న మురి కి కాల్వల్లోని పూడికల తీత కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. ఇప్పటికే కాల్వలను ఆక్రమించి కాల్వలపైన ఆక్రమ నిర్మాణాలు చేపట్టి ఉంటే వాటిని తొలగించడం జరుగుతుందని తెలిపారు. మొత్తం కార్యక్రమం తన పర్యవేక్షణలో జరుగుతుందని కమిషనర్ తారకనాథ్ వివరించారు. కాలువల్లో పూడిక తీత స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజా ప్రతినిధులు ప్రజలు తమకు సహకరించాలని ఆయన కోరారు.

## హమ్మయ్య...దుకాణాల్లోకి వెళ్లారు....

**గజపతినగరం, మే 1, ప్రభాతవార్త**



ఎట్టకేలకు గజపతినగరం మేజర్ పంచాయతీ పరిధిలోని గల రోజు వారి కూరగాయల మార్కెట్ లో నూతనముగా నిర్మించిన దుకాణాల్లోనికి వ్యాపారులు గురువారం వెళ్లారు. దీంతో గత నాలుగు నెలలుగా అటు పంచాయతీ అధికారులకు , ఇటు కూరగాయల చిరు వ్యాపారులకు మధ్య కొనసాగుతున్న అంతర్యుద్ధానికి ఫుల్ స్టాప్ పడింది. తమకు లాటరీ ద్వారా కేటాయించిన దుకాణాల్లోకి కూరగాయల వ్యాపారులు వెళ్లి తమ వ్యాపారాలను కొనసాగించారు. దీంతో పంచాయతీ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే, ఈ షాపుల కేటాయింపుల్లో కూడా కొంత కిరికిరి జరిగిందన్న విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. కొందరి రాజకీయ నాయకుల జోక్యం వల్ల లాటరీలో పాల్గొనని వ్యాపారులకు కూడా షాపులు కేటాయించారన్న విమర్శలు వినవస్తున్నాయి. 10,000 రూపాయలు అడ్వాన్స్ కట్టని వ్యాపారులకు కూడా షాపులు కేటాయించారన్న విమర్శలు ఉండనే ఉన్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో తాజాగా కూరగాయల వ్యాపారుల మధ్య కూడా మనస్పర్ధలు తలెత్తే అవకాశం కనిపిస్తుంది.

## పంటల సాగుకు ముందస్తు ప్రణాళికలు అవసరం

### జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్

**గరుగుబిల్లి, మే 1, ప్రభాతవార్త**



తోటపల్లి జట్టు ట్రస్ట్ నూతన కార్యాలయ ప్రాంగణంలో కురుపాం, గుమ్మ లక్ష్మి పురం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి మండలాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు ఖరీఫ్ పంటల ప్రణాళిక తయారి నవ ధాన్యాల సాగు పై జరిగిన ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి శ్రీ రాబర్ట్ పాల్ పాల్గొని మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించడంతో పాటు, ప్రకృతిని, భూమిని పరిరక్షించుకోవడం మన బాధ్యతన్నారు. రుతుపవనాల ఆగమనానికి ముందే 30 రకాల పంటలను విత్తనాలను కలపి వేసుకోవడం వలన పలు ప్రయోజనాలు రైతులకు కలుగుతాయన్నారు. గరుగుబిల్లి మండల వ్యవసాయాధికారి శ్రీమతి విజయ భారతి, జట్టు సంస్థ డైరెక్టర్ ప్రహరాజ్, రైతు సాధికార సంస్థ ప్రతినిధి బి. బాను , రాజారావు, యన్. ఎఫ్. ఏ లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నాళ్కు కెన్నాళ్కుకు వచ్చారు సార్ : వార్డు ప్రజలు

**సాలూరు, మే 1, ప్రభాతవార్త**



సాలూరు పట్టణ 24వ వార్డు డబ్బివీధి, పేరసాగరం గట్టువీధి ప్రజలు ఎన్నాళ్ళ కెన్నాళ్ళకు వచ్చారు సార్ ఉంటున్నారు. ఎందుకంటే ఎంతో కాలంగా అక్కడ చెత్త వ్యర్థాలు పేరుకుపోవడం వలన మురుగునీరు ఇళ్లలోకి రావడంతో దుర్వాసన భరిస్తున్నారు. అలాగే దోమలతో నరకయాతన అనుభవిస్తున్నారు. మున్సిపల్ అధికారులకు తమగోడు ఎన్నోసార్లు వినిపించారు అయినా ఒక్కరు పట్టించుకోకపోవడంతో విసిగిపోయారు. ఈ మధ్యన పురపాలక సంఘ కార్యాలయానికి వెళ్లి పాలకవర్గ సభ్యులను చుట్టుముట్టి నిరసన తెలిపారు. అలాగే చైర్ పర్సన్ ఈశ్వరమ్మ, కమీషనర్ కృష్ణారావుకు తమ ఆవేదన చెప్పుకున్నారు. కట్ చేస్తే శానిటేషన్ అధికారి ఆధ్వర్యంలో గురువారం ఉదయం అక్కడ జేసీబీ సహాయంతో పూడిక తీయడం మొదలెట్టారు. మొత్తానికి తమ నిరీక్షణ ఫలించిందని స్థానిక ప్రజలు థాంక్స్ చెబుతున్నారు.

## ప్రత్యేక అధికారి పర్యటన



**మక్కువ మే 1 ప్రభాత వార్త:**

మక్కువ మండల ప్రత్యేక అధికారి జిల్లా ఉద్యాన శాఖ అధికారిని బి శ్యామల హౌసింగ్ డే సందర్భముగా మక్కువ గ్రామములో గల లే ఔట్ పరిశీలించారు. ప్రత్యేక అధికారి తో పాట మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.డి. స్వరూపా రాణి సందర్శించి ఇంటి నిర్మాణము పనులు ప్రగతిని పరిశీలించారు . అసంపూర్తి నిర్మాణములు ఉన్న ఇంటి లబ్దిదారులను వివరములు అడిగి తెలుసుకున్నారు. హౌసింగ్ సహాయక ఇంజనీర్ సింహాచలం ను హౌసింగ్ ప్రక్రియ త్వరగా తిన పూర్తి చేయాలని ఆదేశించారు. మర్కొండపుట్టి గ్రామములో పెన్షన్ పంపిణీ కార్యక్రమమును పరిశీలించి సాయంత్రము లోపు 100% పంపిణీ చేయవలిసినదిగా సచివాలయము సిబ్బందిని ఆదేశించడమైనది. గ్రామములో ఉపాధి పనులు లో భాగముగా మంజూరు అయిన ఫారం పాండుల పనిని పరిశీలించి వేసవి వడ దెబ్బకు గురికాకుండా ఉపాధి శ్రామికులకు తగు సౌకర్యములు కల్పించవలిసినదిగా ఏపీవో ఈశ్వరమ్మ, ఈ సీను ఆదేశించడమైనది. గ్రామములో అంగన్వాడీ కేంద్రమును సందర్శించి గర్భిణీ మరియు బాలింతలు రక్త హీనత నివారణ కార్యక్రమము అమలు పరిశీలించడమైనది. రక్త హీనత నివారణ కార్యక్రమము సక్రమముగా అమలను నిరంతరము పర్యవేక్షించ వలిసినదిగా ఐసిడిఎస్ సిబ్బందికి ఆదేశించారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షలో మండల ప్రథమ ర్యాంకర్ 'తాడ్డి హాసిని'

**మెరకముడిదాం,మే1, ప్రభాతవార్త:**



మండలంలో విడుదలైన ఆరో తరగతి ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో గర్భాం గ్రామానికి చెందిన తాడ్డి హాసిని 88 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈమె తల్లిదండ్రులు శ్రీను ప్రైవేట్ కంపెనీలో పని చేయగా, తల్లి రమ గృహిణి. తమ కుమార్తెకు మండలంలో ప్రథమ ర్యాంకు రావడం పట్ల తల్లిదండ్రులు హర్షాన్ని వ్యక్తం చేశారు. గర్భాం గ్రామానికి చెందిన చెల్లూరి తనుష్ కుమార్ నాయుడు 87 మార్కులతో ద్వితీయ స్థానం పొందాడు. 86 మార్కులతో తృతీయ స్థానంలో సిరియాల. ప్రదీప్ నాయుడు నిలిచాడు. మొదటి పది ర్యాంకుల్లో 8 ర్యాంకులు గర్భాం గ్రామానికి చెందిన రవితేజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు కైవసం చేసుకోవడం పట్ల, గ్రామ పెద్దలు తాడ్డి వేణుగోపాలరావు, తాడ్డి సన్యాసి నాయుడు, సత్తారు జగన్మోహన్రావు, సత్తారు శ్రీనివాసరావు, తాడ్డి. శ్రీధర్, తాడ్డి.చంద్ర శేఖర్, స్థానిక రవితేజ స్కూల్ కరస్పాండెంట్ విజినిగిరి. శంకర్ అభినందనలు తెలిపారు.

## గరివిడిలో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

**గరివిడి మే,1 ప్రభాత వార్త**



గరివిడి లో కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్మికులు, ఉపాధ్యాయులు, శ్రామిక వర్గం భారీ ర్యాలీ చేశారు. ర్యాలీలో అరుణ పతాకం రెప రెప లాడింది. నెత్తిన ఎండ,చేతిలో జెండాతో కార్మిక లోకం కేంద్ర ప్రభుత్వ విధానాలపై విరుచుకు పడింది. 139 ఏళ్ల క్రితం సాధించుకున్న హక్కులను ప్రభుత్వాలు కాలరాయడం హేయమైన చర్యగా శ్రమజీవులు అభివర్ణించారు. కార్మికులు రక్షణ గా ఉన్న చట్టాలను ఎన్డీయే సర్కారు నాలుగు లేబర్ కోడ్ ల పేరుతో రద్దు చేసేందుకు కుట్ర పన్నడం పై వారు ధ్వజమెత్తారు. సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు ఏ.గౌరి నాయుడు, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఏ సత్య శ్రీనివాస్, గొర్లె పద్మావతి, బడిగంటి బంగార్రాజు, వర్మ, కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లు రద్దయ్యే వరకు పోరాటాలు చేస్తాం



**దత్తిరాజేరు, మే,1 ప్రభాత వార్త**

దేశంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో కూటమి పార్టీలు లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాల నిర్వహిస్తూనే ఉంటాయని సిఐటియు తెలిపింది మండలంలోని కోమటిపల్లి ఆటో స్టాండ్ వద్ద మే డే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆటో యూనియన్ అధ్యక్షుడు దాలినాయుడు గురువారం జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి లక్ష్మి మాట్లాడుతూ ప్రధానమంత్రి మూడవసారి అధికారంలోకి వచ్చాక పెట్టుబడిదారులకు కార్మిక వర్గానికి నష్టం చేసే విధానాలన్నీ తీసుకొస్తున్నారని వీటిపై పోరాడుతామని అన్నారు. ఆటో యూనియన్ కార్యదర్శి బి అప్పలనాయుడు ఈశ్వరరావు తిరుపతిరావు పాల్గొన్నారు

## ఏకలవ్య పాఠశాలలో 11న ప్రవేశ పరీక్ష

**మక్కువ మే 1ప్రభాతవార్త**

మండలంలోని దబ్బ గడ్డ పంచాయతీ అనస భద్ర ఏకలవ్య పాఠశాలలో 7, 8, 9 వ తరగతులలో ఖాళీగా ఉన్న 11 సీట్లకు గాను ఈనెల 11వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ బి ఎర్రు నాయుడు తెలిపారు. 3 ఏడవ తరగతిలో, 8 తరగతిలో 2 సీట్లు బాలికలకు, 8 తరగతిలో మూడు, 9 తరగతిలో మూడు సీట్లు చొప్పున ఖాళీలకు గాను పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఏకలవ్య పాఠశాలకు నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## గ్రంధాలయంలో విద్యార్థులకు చిత్రాలేఖనం పోటీలు

**తెర్లాం మే1, ప్రభాతవార్త**

జాతీయ గ్రంథాలయ మాసోత్సవాలలో భాగంగా స్థానిక గ్రంథాలయంలో గురువారం విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం లో భాగంగా చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన చిత్రలేఖనం పోటీలకు న్యాయ నిర్ణీత లు గా స్థానిక డ్రాయింగ్ ఉపాధ్యాయులు డి. కామేశ్వరరావు నెమలాం క్రాఫ్ట్ ఉపాధ్యాయులు కె విష్ణు వ్యవహరించారు. ఈ సందర్భంగా జరిగిన పోటీలలో 28 మంది విద్యార్థులు చిత్రలేఖనం పోటీలలో పాల్గొన్నారు. పాఠకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మేడే పండగ కాదు ప్రజలకు ప్రజల హక్కు సాధించుకునే దీక్ష పండుగ




**బలిజిపేట, మే1, ప్రభాతవార్త**

ఒకటి మే ఒకటి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వ ర్యంలో గురువారం ప్రజా సంఘాల ద్వారా ర్యాలీ నిర్వహించి మేడే గొప్పతనము ప్రజలు సాధించవలసిన హక్కుల గురించి పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన సిపిఎం నాయకులు యమ్మల మన్మధ రావు మాట్లాడుతూ ప్రజలకు మేడే ఆవశ్యకత మరియు అవగాహన కల్పించుకోవాలి ప్రజల యొక్క హక్కులను పరిరక్షించుకోవాలి మరియు కాపాడు కోవాలని ప్రజా సంఘాలు మరియు ప్రతి పౌరుడు కూడా తమ యొక్క విధులను సక్రమంగా నిర్వహించాలి పనికి తగ్గ వేతనము తీసుకోవాలి అని నినాదంతో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు కొన్ని ప్రజా సంఘాలు వాలంటరీ అంగన్వాడి కార్యకర్తలు పొదుపు సంఘాలు పాఠశాలలో పనిచేస్తున్నటువంటి మధ్యాహ్నం భోజన పథకంలో పనిచేస్తున్న వంటి కార్యకర్తలు, సంఘ నాయకులు మేడే సందర్భంగా పాల్గొన్నారు.

## 7వ తరగతి విద్యార్థి కనిపించుట లేదు.. పోలీసుల కేసు నమోదు

**లక్కవరపుకోట మే1, ప్రభాతవార్త**



మండలములోని రెల్లి గౌరమ్మ పేట గ్రామానికి చెందిన బత్తిన కోటేశ్వర రావు అనే 7 వ తరగతి విద్యార్థి గత కొన్ని రోజులుగా కనిపించడం లేదని ఎల్ కోట పోలీసులుకు తల్లి దండ్రులు పిర్యాదు చేయడం తో ఎస్ ఐ నవీన్ పడాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు పోలీసులు ఇచ్చిన వివరాల ప్రకారం బత్తిన కోటేశ్వరరావు ఎల్ కోట ఎస్ సి హాస్టల్ లో ఉంటు జడ్పీ హై స్కూల్ లో 7 వ తరగతి చదువుతుండేవాడని వేసవి సెలవులు ఇచ్చి పది 7 కావస్తున్నా ఇంత వరకు ఇంటికి రాక పోవడంతో స్నేహితుల బందువుల ఇళ్లకు వెళ్లి ఆరాతీసినా ఆచూకి కానరాలేదని బుధవారం సాయంత్రం వచ్చి అబ్బాయి తండ్రి బత్తిన సురిదేముడు ఇచ్చిన పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు

## ఎట్టకేలకు పునః ప్రారంభమవుతున్న చింతలపేట, పూతికిపేట తారు రోడ్డు పనులు

**గుర్ల,మే1 ప్రభాతవార్త:**



మండలంలో చింతలపేట నుండి పూతికి పేట వరకు తారు రోడ్డు నిర్మాణ పనులు మరల పునః ప్రారంభమయ్యాయి. 4.54 కోట్ల రూపాయలతో అప్పటి విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మూడో నెల 2024న చింతలపేట నుండి పూతికిపేట వరకు 6కిలోమీటర్లు వరకు తారు రోడ్డు నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసిన సంగతి విధితమే.ఈ నేపథ్యంలో గ్రామంలో జరిగిన సభలో చింతలపేట సర్పంచ్ పతివాడ భాస్కర్ ఆ రోడ్డు నిర్మించాలని కోరడంతో మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశాల మేరకు అప్పటి వైయస్సార్ పార్టీ ప్రభుత్వం హయాంలో పనులు ప్రారంభమయ్యాయి.తర్వాత ఎన్నికల రావడంతో సంవత్సరం పాటుగా పనులు నిలిచిపోయాయి.ఈ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా గుత్తేదారులు మరల పనులను పునః ప్రారంభించారు.అక్కడక్కడ కల్వర్టు నిర్మాణ పనులు,రోడ్డుకు ఇరువైపులా బెర్మ్ పనులు, అక్కడక్కడ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. సంవత్సరం పాటుగా నిర్మాణ పనులు మధ్యలోగుత్తేదారు ఆపేయడంతో ఆనందపురం,చింతలపేట,పూతకీ పేట,నడుపూరు,తదితర గ్రామాల ప్రజలు ఆ రోడ్డుపై ప్రయాన%శీ% నరకాన్ని తలపించేదని,ఎప్పుడు ఎక్కడ ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన చెందే పరిస్థితి ఉండేది.ఎట్టికేలకు గుత్తేదారు తారు రోడ్డు పనులు పునః ప్రారంభం చేయడంతో ఆయా గ్రామ ప్రజలు సంతృప్తి వ్యక్తపరుస్తున్నారు.ఏది ఏమైనాప్పటికీ మరికొద్ది రోజుల్లో రహదారి కష్టాలు తీరనున్నాయి.

## కార్మిక హక్కుల పరిరక్షణకు అండగా ఉంటా

### - ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, మే1, ప్రభాతవార్త

కార్మికుల పక్షాన పోరాడేందుకు వారి హక్కుల పరిరక్షణకు కోసం తాను అండగా ఉంటానని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా బంటుపల్లి యుబి పరిశ్రమ వద్ద ఏర్పాటు చేసిన కార్మిక దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ఏన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. యూబి పరిశ్రమ కార్మికుల పిల్లల కోసం ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్లో 50శాతం ఫీజు రాయితీపై విద్యను అందించే అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అనంతరం కార్మికులంతా ఎమ్మెల్యే ఎన్ఇఆర్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏన్డీయే నాయకులు పిసిని జగన్నాధం నాయుడు, డీజీఎం ఆనందరావు, పిన్నింటి వెంకటభానోజినాయుడు, ఆకుల రవికుమార్, వెలిచేటి సురేష్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్

రణస్థలం, మే 1ప్రభాతవార్త



మండల కేంద్రం జెఆర్పురం పంచాయతీలోని సీతంవలస గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక పింఛన్ల పంపిణీ అర్హులైన అందరికీ అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, సీనియర్ నాయకులు పిసిని జగన్నాధంనాయుడు, డీజీఎం ఆనందరావు, దెయ్యం శ్రీనివాసరావు, దన్నాన లక్ష్మణరావు, దన్నాన చిరంజీవి, దన్నాన మహేష్, జేని లక్ష్మణరావు, దమ్ము శ్రీను, సుంకరి రమణ, జక్కంపూడి రామ్మోహనరావు, కరాటే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై ఎమ్మెల్యే ఎన్ఇఆర్కు వినతిపత్రం అందజేసిన యువత



రణస్థలం, మే 1ప్రభాతవార్త

మండల కేంద్రం జెఆర్పురం పంచాయతీలో వెంకటేశ్వరకాలనీలో పలు సమస్యలపై కాలనీకి చెందిన యువకులు ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు గురువారం వినతిపత్రం అందజేశారు. కాలనీలో అసంపూర్ణంగా ఉన్నటువంటి సీసీ రోడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని, సోలార్ వీధి ధీపాలు ఏర్పాటు చేయాలని, అలాగే వాటర్ ట్యాంక్ను నిర్మించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించిన వారిలో పట్నాయకుని ధనుంజయరావు, జె ఆది, కె చక్రధర్, మల్లేష్, తిరునాధ్ ఉన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో వేసవి క్రీడా శిక్షణా శిబిరం

సీతంపేట, మే 1 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ క్రీడల శాఖ ఆదేశాల మేరకు సీతంపేట గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో వేసవి క్రీడా శిక్షణా శిబిరంను ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి యశ్వంత్ కుమార్రెడ్డి ఏర్పాటు చేయడం జరిగిందని ఐటీడీఏ స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ దయానందం తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిక్షణా శిబిరంలో బాస్కెట్ బాల్, హాకీ, అథ్లెటిక్స్ మరియు బ్యాడ్మింటన్ క్రీడల్లో క్రీడాకారులకు నెల రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ పాలకొండ ఆశ్రమ ఉన్నత పాఠశాల, భామిని మోడల్ పాఠశాలలో కూడా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్.ఈశ్వరరావు, ఎం.దిలీప్, రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోజుకు ఎనిమిది గంటల పని హక్కుగా మారాలి



సంతబొమ్మాళి, మే 1 ప్రభాతవార్త

సంతబొమ్మాళిలో సీఐటియు ఆధ్వర్యంలో కార్మికులు గురువారం మేడే ప్రదర్శనలు నిర్వహించారు. పెట్టుబడిదారి విధానాలను అడ్డుకొని మన హక్కులు కాపాడుకోవడానికి ప్రతి కార్మికుడు తన వంతు పోరాటం చేయాలని సిఐటియు నాయకులు ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఆటో డ్రైవర్లతో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. లేబర్ కోడ్ అమలు, 8గంటలు పని ఈ రెండు నవాళ్లు కోసం పోరాడాలని ప్రతిన పూనారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆటోడ్రైవర్లు, మహిళలు పాల్గొన్నారు.

## బెల్లపు ఊటలు ధ్వంసం

కంచిలి, మే 1 ప్రభాతవార్త



నవోదయ 2.0 భాగంగా మండస మండలం రామరాయి గ్రామంలో 400 లీటర్ల బెల్లపు ఊటను, గోపీటూరు గ్రామంలో 900 లీటర్లు బెల్లపు ఊటను విలిక్స్. జె.తులసీదాసు, సర్వేయర్ వినోద్, డబ్ల్యుపిసి డి.తులసి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.బేబీ, మొబైల్ పెట్రోలింగ్ పార్టీ పిఅండ్ఈఎ జి.వి.రమణ, అబ్కారీ ఆఫీసర్ సుజాత, సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ ఎన్ఫోర్స్మెంట్ శ్రీకాకుళం కళ్యాణి, సబ్ఇన్స్పెక్టర్ ఎటిఎస్టిఎఫ్ పలాస టీమ్ అధికారులు మరియు సిబ్బంది సమక్షంలో ధ్వంసం చేసి సవర రంగారావుతో పాటు 8 మంది నాటుసారా ముద్దాయిలను సోంపేట, కంచిలి మండలం ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద బైండోవర్ చేశారు. మరియు నాటుసారా నిర్మూలన భాగంగా ఎటిఎస్టిఎఫ్ పలాస టీం జె.నారాయణపురం గ్రామ వద్ద జరిపిన దాడులలో 04 లీటర్లు నాటుసారాయిని సీజ్ చేసి రత్నాల బాలాజిని అరెస్ట్ చేశారు.

## పండుటాకులపై ప్రతాపమా..?

### -మూడు నెలలుగా 8 మంది వృద్ధులకు అందని పింఛన్లు -డిప్యూటి ఎంపీడీవో చాంబర్లో బైఠాయించిన బాధితులు, వైఎస్సార్సీపీ నేతలు



కోటబొమ్మాళి, మే 1 ప్రభాతవార్త

మండలం కమలనాభపురం గ్రామంలో దువ్వారపు అప్పన్న, కర్ర లక్ష్మణ, రోణంకి సింహాచలం, గురువెల్లి గోపాలరావు, కూన సుగ్రీవులు, మొజ్జాడ సూర్యనారాయణ, బొడ్డేపల్లి ధర్మారావు, నెయ్యల లక్ష్మీనారాయణలకు వృద్ధాప్య పింఛన్లు మూడు నెలలుగా అధికారులు అందజేయడం లేదు. దీంతో గ్రామ సర్పంచ్ సంపతిరావు ధనలక్ష్మి, మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు సంపతిరావు హేమసుందర్రాజు, మేజర్ పంచాయతీ సర్పంచ్ కర్ని సంజీవరావు, బాధిత పింఛనుదారులతో కలిసి గురువారం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లారు. ఇక్కడ ఇన్చార్జ్ ఎంపీడీవో జయంత్ప్రసాద్ లేకపోవడంతో డిప్యూటీ ఎంపీడీవో జె.ఆనందరావును నిలదీశారు. గత నెలలో ఇన్చార్జ్ ఎంపీడీవో జయంత్ ప్రసాద్కు అడిగితే అప్పటి ఎంపీడీవో ఫణీంద్రకుమార్ ఆదేశాలతో పంచాయతీ కార్యదర్శి రమేష్ గత నెలలో పింఛన్లు ఆపివేశారని, అయితే నిలిపివేసిన పింఛన్లపై దర్యాప్తు చేస్తామని ఇన్చార్జ్ ఎంపీడీవో జయంత్ప్రసాద్ అన్నారని, కానీ మళ్లీ ఈ నెలలో కూడా పింఛన్లు మాకు అందివ్వలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద వర్గాలకు చెందిన వృద్ధుల పింఛన్లను మూడు నెలలుగా ఆపివేసి ఇప్పుడు కథలు చెబుతున్నారని సర్పంచ్ ధ్వజమెత్తారు. బాధిత పింఛన్ దారులకు పింఛన్ డబ్బులు ఇప్పించేవరకు న్యాయ పోరాటం చేస్తామని వైఎస్సార్సీపీ నాయకులు పేడాడ వెంకటరావు, శివారెడ్డి తదితరులు పేర్కొన్నారు.

## తెల్లదోమ నివారణపై ప్రత్యేక చర్యలు చేపట్టండి

### -ప్రభుత్వ విప్ను కోరిన రైతులు

కవిటి, మే 1 ప్రభాతవార్త



తెల్ల దోమ నివారణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలంటూ ఇచ్ఛాపురం నియోజకవర్గంకి చెందిన పలువురు రైతులు గురువారం ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ను రామయ్యపుట్టుగ క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ఉద్దానం ప్రధాన జీవనాధారమైన కొబ్బరి పంటకు గత కొన్నేళ్లుగా పట్టి పీడిస్తున్న బీడపీడలు, తుపానులు, వర్షాభావం వలన కొబ్బరి పంట తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. దీనిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ఉద్దానం రైతుల పరిస్థితి దుర్భరంగా మారిందని తెలిపారు. గత కొంతకాలంగా కొబ్బరి పంటకు తెల్ల దోమ ఆవరించి మరింత నష్టం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

## కార్మికులు ఐక్యతతో ఉంటే మనుగడ



ఆముదలవలస, మే 1 ప్రభాతవార్త

కార్మికులంతా ఐక్యతతో ఉంటేనే చట్టపరంగా కార్మికులకు అందవలసిన సంక్షేమ పథకాలు అందుతాయని జిల్లా కార్మిక సంఘాల అధ్యక్షుడు చాపర రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మేడే సందర్భంగా పాతినవానివీధిలో ఉన్న కామ్రేడ్ చాపర అప్పారావు భవనం వద్ద కార్మిక జెండాను ఎగరవేసి రమేష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరిగే కార్మిక దినోత్సవం రోజున కార్మికులంతా మరింత ఐక్యంగా పోరాటాలు, ఉద్యమాలు సాగించాలని ఆయన కోరారు. జిల్లాలో అనేక మంది కార్మికులు దుర్భర పరిస్థితులను అనుభవిస్తున్నారని, వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. జిల్లాలో గల అనేక కర్మాగారాల్లో పూర్తిగా కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ కార్మికులతో, భారీ యంత్రాల వద్ద పనిచేస్తున్నారు తప్ప ఆయా యాజమాన్యాలు రెగ్యులర్ కార్మికుల నియామకాలు చేపట్టడం లేదని ఆయన పేర్కొన్నారు. రోజు రోజుకీ కార్మిక వర్గాలపై ధనిక వ్యాపార వర్గాల దోపిడీ పెరుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, కార్మిక చట్టాలను, సంక్షేమ పథకాలను ప్రభుత్వం విధిగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు టి.ధనుంజయరావు, జూట్ కార్మికులు మంగం అప్పారావు, వెలమల విష్ణు. వాడాడ రమణమూర్తి, గ్యాస్ కార్మికులు సత్యనారాయణ పంతులు, పొట్నూరు రమణ, కోటి, శ్రీనివాస్, మేటికోటి ప్రసాదరావు, కార్మిక జెండాను ఎగరవేశారు. అనంతరం కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పలు నినాదాలు చేపట్టారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకుందాం -సిఐటియు పిలుపు

వీరఘట్టం, మే 1 ప్రభాతవార్త:



మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకుందామని సిఐటియు జిల్లా నాయకులు ఎం.సింహాచలం అన్నారు. గురువారం స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద మేడే 129వ దినోత్సవ సందర్భంగా పంచాయతీ కార్మికులతో సిఐటియు జెండాను ఎగురవేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కంపెనీలో పని చేసిన కార్మికులకు పెట్టుబడిదారులు, హక్కులు సదుపాయాలు లేకుండా రోజుకు 18 గంటల నుండి 20 గంటల వరకు పని చేయించుకుని శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు ఇవ్వాలి. ఆ విధంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రభుత్వ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా మే 20 తేదీన దేశ వ్యాప్తంగా అన్ని రంగాల్లో ఉన్న కార్మికులతో సమ్మె జరుగుతుందని, జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాళ్ల ప్రసాద్, పడాల ప్రసాద్, ఆశ వర్కర్ భాగ్యలక్ష్మి, కార్మికులు పాల్గొన్నారు.



## ఘనంగా తారకనామ యజ్ఞం

కవిటి, మే 1 ప్రభాతవార్త:

మండలం చిన్న కర్రివానిపాలేం గ్రామంలో వెలసి ఉన్న శ్రీకాశి విశ్వనాథస్వామి సింహద్వార ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా గురువారం శ్రీతారకరామ యజ్ఞం ఎంతో ఘనంగా భక్తిశ్రద్ధలతో వేద పండితుల సమక్షంలో జరిగింది. గురువారం ఉదయం మండప అర్చనలు, సూర్యపూజ, హోమాలు, రుద్ర హోమం, నామ యజ్ఞం, నీరాజనం, మంత్రపుష్పం, వేద స్వస్తి కార్యక్రమాలు వేద పండితుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి సీదిరి అప్పలరాజు, జిల్లా పరిషత్ ఛైర్మన్ పిరియా విజయ సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ పాల్గొన్నారు.

## తుంబకొండ రహదారిని ప్రారంభించిన ఎమ్మెల్యే

సీతంపేట, మే 1 ప్రభాతవార్త:



రెండు దశాబ్దాలు తర్వాత శాశ్వత రహదారి కల్పించడం పట్ల ఆ గ్రామానికి చెందిన ఆదివాసీలు స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణకు ఘనంగా స్వాగతం పలికారు. గురువారం తుంబకొండ నుండి సందిగూడ వరకు పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జన్మాన్ పథకం క్రింద కోటి 44 లక్షల రూపాయలతో 1.4 కిమీ రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. ద్వారాబంధం నుంచి మూలగూడకు మరో రహదారిని ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి చేయడమే తన ముందున్న లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి కోఆర్డినేటర్ ఇమరక పవన్, ఎంపీడీవో టి.కృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ డీఈ రాధారాణి, పాలకొండ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సంధ్యారాణి, సీతంపేట టిడిపి మండల అధ్యక్షుడు సవరతోట ముఖలింగం. సీతంపేట మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మండంగి విశ్వనాధం, ఇమరక ప్రసాద్, చంద్రశేఖర్, సవర మల్లయ్య, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలకు తూట్లు వేస్తున్న కేంద్ర ప్రభుత్వం



కోటబొమ్మాళి, మే 1 ప్రభాతవార్త:

దశాబ్ధాల కాలంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలకు కేంద్ర ప్రభుత్వం తూట్లు వేస్తుందని సిఐటియు టెక్కలి డివిజన్ కార్యదర్శి హనుమంతు ఈశ్వరరావు అన్నారు. గురువారం 139 మేడే సందర్భంగా పెద్ద చెరువు అవరణలో సిఐటియు జెండా ఆవిష్కరించి ఎగురవేశారు. ఈ సభలో సిఐటియు జిల్లా నాయకులు హనుమంతు ఈశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల ప్రాణ త్యాగ ఫలమే ఈ మేడే అన్నారు. దేశంలో కేంద్రంలో పరిపాలిస్తున్న మోడీ ప్రభుత్వం ఈ రోజు కార్మిక చట్టాలను లేబర్ కోర్టుగా మార్చి కార్మికులకు అన్యాయం చేసిందని అన్నారు. ఈ విధానాన్ని కార్మిక వర్గం వ్యతిరేకిస్తున్నా మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న పార్టీలను చరమగీతం పాడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా కార్యదర్శి డి.సుధ, సిఐటియు నాయకులు సామ సంజీవరావు, కూన వలసయ్య, బోర శ్రీను, సనపల ఆనందం, సిహెచ్ వెంకట్రావు, గురువులు పాల్గొన్నారు.

## పెన్షన్దారులకు కూటమి ప్రభుత్వం అండ : ఎమ్మెల్యే కూన

ఆమదాలవలస, మే 1 ప్రభాతవార్త



లబ్ధిదారులు ఇంటికే వెళ్లి పెన్షన్ అందించి వారి కళ్ళల్లో ఆనందాన్ని కూటమి ప్రభుత్వం నింపుతుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవి కుమార్ అన్నారు. గురువారం కొరపం గ్రామంలో పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. కుటుంబంలో భర్తకు పెన్షన్ వచ్చి ఆ భర్త మరణిస్తే వెంటనే భార్యకు పెన్షన్ బదిలీ చేసే విధానాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. దీనివలన అర్హులైన ప్రతి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు అందేలా కృషి చేస్తుందని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ పెంపుదల చేసి గడప వద్దకే అందించడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో పేదలందరికీ సంక్షేమం అందుతుందన్నారు. అర్హత ప్రామాణికంగా తీసుకుని లబ్ధిదారులకు పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నూక రాజు, సర్పంచ్ చేపన సత్యరాజు, వండాన ఉదయ్ కుమార్, కోరుకొండ రమణ మూర్తి, పొట్నూరు కొండయ్య, ఇంచార్జ్ ఎంపీడీవో ఎస్.వాసుదేవరావు, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## జన సైనికులు ఆధ్వర్యంలో చలివేంద్రం




సోంపేట, మే 1 ప్రభాతవార్త

అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిమామిడి పంచాయతీ జనసేన ఆధ్వర్యంలో ఎర్రముక్కాం బస్టాండ్ వద్ద చలివేంద్రం జనసైనికులు ప్రారంభించారు. జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలు మేరకు రాష్ట్రమంతటా చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేశామని, వేసవికాలంలో జీడి మామిడి రైతులు తోటలకు వెళ్లే మార్గం కావడంతో వేసవి దాహార్తిని తీర్చేందుకు ప్రజల కోసం ఈ చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ చలివేంద్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు రైతులకు, ప్రజలకు ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. త్వరలోనే ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ కూడా స్థానిక నాయకులు, అధికారులు సహాయంతో ప్రజలకు అందుబాటులో తెస్తామని జనసైనికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మహిళా విభాగం అధ్యక్షురాలు బైపల్లి ఈశ్వరి బాబురావు, జనసేన యువత అధ్యక్షులు కోనేటి విక్కీ మరియు జనసైనికులు మహిళలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## అమరావతి శంకుస్థాపనకు తరలిన నాయకులు




ఇచ్ఛాపురం, మే 1 ప్రభాతవార్త

రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపనకు స్థానిక నాయకులు తరలి వెళ్లారు. మున్సిపాలిటీ, మండలం నుంచి రెండు బస్సుల్లో తరలి వెళ్లారు. మున్సిపాలిటీ నుంచి 34 మంది వెళ్లారు. తహశీల్దార్ ఎన్.వెంకటరావు, కమిషనర్ ఎన్.రమేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఆశి లీలారాణి, కాళ్ల దిలీప్ యాదవ్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరి, పెదిని బాబ్జీ, ఎంపీడీఓ రామారావు, ఈఓఆర్డి కృష్ణ, ఏపీఎం ప్రసాద్, ఏపీఓ శ్రీనివాసరావు, నందిగాం కోటి, సాడి ఢిల్లీ, కొర్రాయి ధర్మరాజు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

ఇచ్ఛాపురం, మే 1 ప్రభాతవార్త



స్థానిక వీకే పేట స్టేట్బ్యాంక్ వీధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ ఢీకొని మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. కవిటి మండలం అమ్మవారి పుట్టుగకు చెందిన సవరాశి దుదిష్టి అనే వ్యక్తి నిర్లక్ష్యంగా, అతి వేగంగా ట్రాక్టర్ను నడిపి ఎదురుగా వస్తున్న స్కూటీని ఢీకొట్టారు. స్కూటీ నడుపుతున్న పెద్దాకులవీధికి చెందిన కిల్లంశెట్టి శరణ్య (32) బలమైన గాయాలయ్యాయి. 108 అంబులెన్స్లో ఇచ్ఛాపురంలో చేర్పించగా పరిస్థితి విషమంగా ఉండడంతో బరంపురం మెడికల్ కళాశాలకు తరలించారు. టౌన్ ఎస్సై ఎం.ముకుందరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మోడల్ స్కూల్ 6వ తరగతి మెరిట్ లిస్ట్ విడుదల

ఇచ్ఛాపురం, మే 1 ప్రభాతవార్త

పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్ 6వ తరగతి ప్రవేశానికి గత నెల 21న నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలైనట్లు ప్రిన్సిపాల్ దుంపల వైకుంఠరావు చెప్పారు. బుడ్డ నవ్యశ్రీ 88 మార్కులు, బుడ్డ నవీనశ్రీ 85 మార్కులు, ఉప్పాడ కుసుమ 82 మార్కులతో మొదటి మూడు స్థానాలు కైవసం చేసుకున్నట్లు చెప్పారు. రిజర్వేషన్ రోస్టర్ ప్రకారం ప్రవేశాలు కల్పిస్తామని కులధృవీకరణ పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని అభ్యర్థుల మెరిట్ జాబితా స్కూల్ నోటీస్ బోర్డులో అందుబాటులో ఉందని చెప్పారు.

## నేడు విద్యుత్ అంతరాయం

ఇచ్ఛాపురం, మే 1 ప్రభాతవార్త

స్థానిక ఎలక్ట్రికల్ సబ్స్టేషన్ పరిధిలో శుక్రవారం 10 నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని పలాస ఎలక్ట్రికల్ ఈఈ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. 132 సబ్స్టేషన్ మరమ్మతులు కారణంగా ఇచ్ఛాపురం మున్సిపాలిటీ, కొళిగాం, ఈదుపురం సబ్స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

## మండలంలో 91.13 పెన్షన్లు పంపిణీ



వీరఘట్టం, మే 1 ప్రభాతవార్త:

వీరఘట్టం మండలంలో మొదటిరోజు గురువారం నాటికి 91.13 ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో బి.వెంకటరమణ తెలిపారు. మండలంలో 9607 పెన్షన్లు పంపిణీ చేయవలసి ఉండగా 8756 పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మండలంలోని బిటివాడ గ్రామంలో ఎంపీడీవో వెంకటరమణ స్వయంగా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ టి.వనజ తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేటలో ఘనంగా మేడే

సీతంపేట, మే 1 ప్రభాతవార్త:




సీతంపేటలో మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం సీఐటీయు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐటియు మాజీ అధ్యక్షులు ఎం.తిరుపతిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులు కాలరాసేందుకు లేబర్ కోడ్స్ తీసుకొని వచ్చి, కార్పొరేట్ సేవ చేస్తోందని అన్నారు. 139 సంవత్సరాల క్రితం అమెరికా లో ఎనిమిది గంటల పనిదినం కోసం జరిగిన పోరాటం స్ఫూర్తి మేడే దినం. ఈ స్ఫూర్తితో కార్మిక వర్గం హక్కులు పోరాటం చేయాలన్నారు. బ్రిటిష్ కాలం నుండి వున్న కార్మిక చట్టాలు మోడీ ప్రభుత్వం లేకుండా చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఏ.భాస్కరరావు, అంజలి, పార్వతీ, దర్శమ్ము, మాలతి, రొయ్యబారు, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నందిగాం, మే 1 ప్రభాతవార్త:

నందిగం మండలం సుభద్రాపురం గ్రామ సమీప జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన దుక్క కృష్ణారావుకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కృష్ణారావు ఉపాధి పనికి వెళ్లేందుకు ఇంటి నుంచి నందిగాం వచ్చే మార్గంలో నడుచుకుంటూ వస్తుండగా అదే మార్గంలో రాంగ్ రూట్లో వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొంది. దీంతో కృష్ణారావు ఎడమకాలు విరిగిపోగా శరీరంపై పలుచోట్ల గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం టెక్కలి జిల్లా కేంద్ర ఆసుపత్రికి హైవే అంబులెన్స్లో తరలించారు. నందిగాం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యతో పాటు క్రీడలు అవసరం



బూర్జ, మే 1 ప్రభాతవార్త:

విద్యతోపాటు ప్రతి విద్యార్థికి క్రీడలు కూడా చాలా అవసరమని మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ రావు అన్నారు. గురువారం మండలంలోని కేకే రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ అథ్లెటిక్స్ నేతృత్వంలో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ కార్యక్రమాన్ని సర్పంచ్ కొరికాన వెంకట శివసాయి సీతారామరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ క్రీడలు వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసికంగా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వై.మాలతి మండల స్పోర్ట్స్ ఆర్గనైజర్ నెల్లి వెంకటరమణ, స్థానిక నాయకులు వెంకటరావు కత్తిర అశోక్ కుమార్, కోరికన సూరన్నాయుడు, అప్పన్న, ఉపాధ్యాయులు గోపి, కోటి మాట్లాడుతూ చదువు సంస్కారం క్రీడలు క్రమశిక్షణ గూర్చి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. మే 31వ తేదీ వరకు నెలరోజుల పాటు సాయంత్రం సమయంలో శిక్షణ ఇవ్వటం జరుగుతుందని వారికి అవసరమైన సదుపాయాలు కల్పించడం జరిగిందని పిఈటి అప్పన్న తెలిపారు.

## 100 నాటుసారా ప్యాకెట్లు స్వాధీనం

కవిటి, మే 1 ప్రభాతవార్త



గురువారం ఎక్సైజ్ మొబైల్ పెట్రోలింగ్ సి.ఐ మరియు సిబ్బంది కలిసి కవిటి మండలం బంజుపుట్టుగ గ్రామానికి చెందిన బంజు శ్యామారావు అనే వ్యక్తి నుంచి 100 నాటుసారా ప్యాకెట్లను స్వాధీన పరచుకొని అరెస్ట్ చేసి ఇచ్చాపురం ఎక్సైజ్ స్టేషన్కి అప్పగించటం జరిగినది. ఎవరైనా నాటుసారా అమ్మినా సరఫరా చేసినా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మొబైల్ సి.ఐ జి.వి రమణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

2-5pg10exBTC.qxd:2-5pg10exBTC.qxd 1/1/02 6:20 AM Page 1



# జింబాబ్వేపై బాంగ్లాదేశ్ ప్రతీకారం

## రెండో టెస్టులో 106 పరుగుల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** జింబాబ్వేతో తొలి టెస్టులో ఎదురైన ఓటమికి బంగ్లాదేశ్ ప్రతీకారం తీర్చుకుంది. ఛటోగ్రామ్ వేదికగా జరిగిన రెండో టెస్టులో జింబాబ్వేను ఇన్నింగ్స్ 106 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ జట్టును చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే తమ మొదటి ఇన్నింగ్స్‌లో 227 పరుగులకు ఆలౌట్ అయింది. జింబాబ్వే బ్యాటర్లలో సీన్ విలియమ్స్ 67 పరుగులు, నిక్ వెల్చ్ 54 పరుగులతో అర్ధ సెంచరీలు చేసి రాణించారు. మిగిలిన బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. బంగ్లాదేశ్ బౌలర్లలో స్పిన్నర్ తైజుల్ ఇస్లాం 6 వికెట్లు పడగొట్టి జింబాబ్వే పతనాన్ని శాసించాడు. అతడితో పాటు, నయీమ్ హాసన్ 2 వికెట్లు, తాంజిమ్ ఒక్క వికెట్‌ను సాధించారు. అనంతరం బంగ్లాదేశ్ తమ మోదటి ఇన్నింగ్స్‌లో 444



పరుగుల భారీ స్కోరు సాధించింది. బాంగ్లా బ్యాటర్లలో షాద్మాన్ ఇస్లాం 120 పరుగులు, మెహిదీ హాసన్ మీరాజ్ 104 పరుగులతో అద్భుతమైన సెంచరీలు సాధించి చెలరేగిపోయారు. వారిద్దరితో పాటు, ముష్ఫికర్ రహీం 40 పరుగులు, మోనిమల్ 33 పరుగులు, షకీబ్ 41 పరుగులతో రాణించారు. జింబాబ్వే బౌలర్లలో విన్సెంట్ మసెకేసా 5 వికెట్లు పడగొట్టగా, ముజరబానీ, వెల్లింగ్టన్ మసకడ్జా బెన్నట్ తలా వికెట్ సాధించారు. ఆ తర్వాత సెకండ్ ఇన్నింగ్స్‌లో కూడా జింబాబ్వే ఆట తీరులో ఏ మాత్రం మార్పు రాలేదు. బంగ్లా బౌలర్ల ధాటికి రెండో ఇన్నింగ్స్‌లో జింబాబ్వే 111 పరుగులకే కుప్పకూలింది. బంగ్లా బౌలర్లలో మెహదీ హాసన్ 5 వికెట్లుతో రెచ్చిపోగా, తైజుల్ ఇస్లాం 3 వికెట్లు పడగొట్టాడు. జింబాబ్వే బ్యాటర్లలో బెన్ కుర్రాన్ 46 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ విషయంతో రెండు టెస్టుల సిరీస్‌ను 1-1తో బంగ్లాదేశ్ సమం చేసింది.



# జూన్ 12 నుండి మహిళల వరల్డ్ కప్

## మొత్తం 12 జట్లు, 33 మ్యాచ్‌లు.. లండన్‌లో ఫైనల్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది జరుగనున్న వుమెన్స్ టీ20 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌ను జులై 5న చారిత్రాత్మక లండన్‌లోని లార్డ్స్ మైదానంలో జరుగనున్నది. ఈ విషయాన్ని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ గురువారం ప్రకటించింది. ఈ టోర్నీలో 12 జట్లు పాల్గొంటాయి. జూన్ 12 నుంచి మొదలయ్యే వుమెన్స్ టీ20 ప్రపంచకప్‌లో మొత్తం 33 మ్యాచులు జరుగనున్నాయి. 2017 వుమెన్స్ వన్డే ప్రపంచ కప్ ఫైనల్ సైతం లార్డ్స్‌లో జరిగింది. టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లు ఓల్డ్ ట్రాఫోర్డ్, హెడింగ్లీ, ఎడ్జ్‌బాస్టన్, ఓవల్, హాంప్‌షైర్ బౌల్, బ్రిస్టల్‌కౌంటీ గ్రౌండ్‌లలో జరుగనున్నాయి.టోర్నమెంట్‌లోని జట్లను రెండుగ్రూపులుగా విభజించారు. గ్రూప్ రౌండ్ మ్యాచ్‌ల తర్వాత నాకౌట్ మ్యాచులు జరుగుతాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, భారత్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌తో సహా ఎనిమిదిజట్లు అర్హత టీ20 ప్రపంచకప్‌కి అర్హత సాధించాయి. మిగతా నాలుగు జట్లకు క్వాలిఫైయర్ పోటీలు నిర్వహించనున్నారు. ఐసీసీ అధ్యక్షుడు జై షా మాట్లాడుతూ అన్ని జట్లకు బ్రిటన్‌లో అభిమానుల నుంచి మద్దతు లభిస్తుందన్నారు. 2017లో లార్డ్స్‌లో జరిగిన మహిళల ప్రపంచ కప్ ఫైనల్‌లో స్టేడియం కిక్కిరిసిపోయిందని ఫైనల్‌కు ఇంతకంటే మంచి వేదిక లేదన్నారు. టోర్నమెంట్‌కు సిద్ధమవడంపైనే దృష్టిని కేంద్రీకరించినట్లు తెలిపారు. ఆస్ట్రేలియాఇంగ్లాండ్ మధ్య జరిగిన 2020 టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌ను చూసేందుకు మెల్‌బోర్న్‌లో రికార్డు స్థాయిలో 86,174 మంది ప్రేక్షకులు వచ్చారు. ఆ తర్వాత కేప్ టౌన్ (2023), దుబాయి (2024) టీ20 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లల సమయంలోనూ స్టేడియాలు ప్రేక్షకులతో నిండిపోయాయి. కాగా ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ఇంగ్లాండ్ మహిళల జట్టు కెప్టెన్‌గా నాట్ సివర్ బ్రంట్‌ను ఎంపిక చేసింది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో నాట్ సివర్ ముంబయి ఇండియన్స్ తరఫున బరిలోకి దిగింది. హీథర్ నైట్ స్థానంలో మహిళల ఇంగ్లాండ్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైంది. తొమ్మిది సంవత్సరాలు జట్టు కెప్టెన్‌గా కొనసాగింది.

# ప్లేఆఫ్స్ నుంచి చెన్నై ఔట్

## ఆర్‌సిబి, కెకెఆర్, రాజస్థాన్, గుజరాత్‌లకు కొత్త టెన్షన్



**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025, 18వ సీజన్‌లో అధికారికంగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ప్లేఆఫ్స్ రేసుకు దూరమైంది. ఇప్పటి వరకు చెన్నై 10 మ్యాచ్‌లు ఆడగా కేవలం రెండు మ్యాచ్‌ల్లోనే విజయం సాధించింది. లీగ్ దశలో చెన్నై మరో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచినా, ఓడినా కూడా ఇప్పుడు చెన్నైకి వచ్చిన నష్టం లేదు. ప్లేఆఫ్స్ రేసులో ఉంటామా ఉండమా అన్న టెన్షన్ ఇప్పుడు చెన్నైకి లేదు. ఈ సమయంలో మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లో ఆటగాళ్ల అత్యుత్తమ ప్రదర్శన చేసే ఛాన్స్ ఉంది. ఇప్పటికే ప్లేఆఫ్స్ నుంచి దూరం కావడంతో కనీసం మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లో గెలవాలనే పట్టుదలతో ఉంది. అదే జరిగితే అప్పుడు మిగిలిన జట్ల ప్లేఆఫ్స్ ఛాన్స్‌లు దెబ్బతింటాయి. ఈ నెల 3న ఆర్‌సీబీతో, 7న కేకేఆర్‌తో, 12న రాజస్థాన్‌తో, 18న గుజరాత్‌తో చెన్నై సూపర్ కింగ్స్ ఆడనుంది. ఈ మ్యాచ్‌ల్లో గనుక చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధిస్తే అది ఆయా జట్ల ప్లేఆఫ్స్ అవకాశాల పై ప్రభావం చూపించవచ్చు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఇప్పటి వరకు 10 మ్యాచ్‌లు ఆడింది. 7 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. 14 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇంకో నాలుగు మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో కనీసం రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా కూడా ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా ప్లేఆఫ్స్‌కు చేరుకుంటుంది. అయితే ఇక్కడ ఆర్‌సీబీకి చెన్నైతో మ్యాచ్ కీలకం కానుంది. ఫైనల్ చేరుకునేందుకు టాప్2 జట్లకు రెండు అవకాశాలు ఉంటాయి. అదే 3, 4 స్థానాల్లో నిలిచిన జట్లకు ఇలాంటి అవకాశం ఉండదు. టాప్2తో ప్లేఆఫ్స్‌లో అడుగుపెట్టాలంటే చెన్నైని ఆర్‌సీబీ ఓడించాల్సి ఉంటుంది. ఇక కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు ఇప్పటి వరకు 10 మ్యాచ్‌లు ఆడింది. కేవలం నాలుగు మ్యాచ్‌ల్లోనే గెలిచింది. ఓ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కాగా ఆ జట్టు ఖాతాలో 9 పాయింట్లు ఉన్నాయి. లీగ్ దశలో మరో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లోనే విజయం సాధిస్తేనే ఆ జట్టు ప్లేఆఫ్స్ చేరుకునేందుకు అవకాశాలు ఉన్నాయి. ఇందులో చెన్నైతో మ్యాచ్ కూడా ఉంది. చెన్నైతో మ్యాచ్‌లో కేకేఆర్ ఓడిపోతే ఆజట్టు ప్లేఆఫ్స్ అవకాశాలను గట్టిగానే ప్రభావితం చేస్తుంది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు రాజస్థాన్ 10 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 3 మ్యాచ్‌ల్లోనే గెలిచింది. ఆ జట్టు ఖాతాలో ఆరు పాయింట్లు ఉన్నాయి. లీగ్ దశలో ఆ జట్టు ఇంకో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లో గెలిస్తే ఆ జట్టు ప్లేఆఫ్స్ రేసులో ఉంటుంది. అయితే అది మిగిలిన జట్ల సమీకరణాలపై ఆధారపడి ఉంది. చెన్నైతో మ్యాచ్‌లో ఆర్ఆర్ ఓడిపోతే ఆ జట్టు ఇంటి ముఖం పట్టాల్సిందే. గుజరాత్ టైటాన్స్ ఇప్పటి వరకు తొమ్మిది మ్యాచ్‌లు ఆడగా 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో ప్రస్తుతం నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఇంకో 5 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇందులో కనీసం మూడు మ్యాచ్‌లు గెలిస్తే ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా ఆ జట్టు ప్లేఆఫ్స్‌లో అడుగుపెడుతుంది. అయితే టాప్2లో నిలవాలంటే మాత్రం చెన్నైతో మ్యాచ్ కూడా గుజరాత్ కు కీలకమే.

# టైటిల్ రేస్‌లో గ్రాండ్ మాస్టర్



**న్యూఢిల్లీ:** సూపర్బెట్ ర్యాపిడ్, బ్లిట్జ్ టోర్నీలో ఇండియా గ్రాండ్ మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద టైటిల్ రేసులో నిలిచాడు. పోలాండ్‌లోని వార్సా వేదికగా జరుగుతున్న బ్లిట్జ్ సెక్షన్లో ఆరంభంలో నిరాశపరిచినా తర్వాత మెరుగ్గా ఆడిన ప్రజ్ఞా ఫస్ట్ ఆఫ్ ముగిసే సరికి 9 గేమ్స్‌లో 5.5 పాయింట్లు సాధించాడు. దాంతో మొత్తంగా 15.5 పాయింట్లతో ఓవరాల్ జాబితాలో రెండో స్థానానికి దూసుకొచ్చాడు. ఈ మెగా టోర్నీలో తొలి రెండు రోజులు ర్యాపిడ్ గేమ్స్‌లో ఇండియా గ్రాండ్ మాస్టర్ బాగా ఆడలేకపోయినా తదుపరి మొదలైన బ్లిట్జ్ విభాగంలో మాత్రం తన మార్కు ఎత్తులు వేస్తూ ప్రత్యర్థులపై పైచేయి సాధించాడు. బ్లిట్జ్ తొలి రెండు గేమ్స్‌లో డేక్స్ బొగ్డాన్ (రొమేనియా), లెవోన్ అరోనియన్ (అమెరికా) చేతిలో ఓడినప్పటికీ తర్వాత వరుసగా అలీరెజా ఫిరౌజా (ఫ్రాన్స్), మ్యాగ్జిమ్ లాగ్రావ్ (ఫ్రాన్స్), వాసెలిన్ తొపలోవ్ (బల్గేరియా), తన టీమ్ మేట్ అరవింద్ చిదంబరం, డేవిడ్ గావ్రిలెస్కు (రొమేనియా)పై విజయం సాధించాడు. మరోవైపు ర్యాపిడ్‌లో సంయుక్త ఆధిక్యంలో నిలిచిన అరవింద్ బ్లిట్జ్ మొదటి నాలుగు రౌండ్లలో 2.5 పాయింట్లు నెగ్గి ఆకట్టుకున్నాడు. కానీ, తర్వాతి ఐదు గేమ్స్‌లో కేవలం ఒక పాయింట్తోనే పరిమితమయ్యాడు. దాంతో 14.5 పాయింట్లతో మరో ఇద్దరితో కలిసి సంయుక్తంగా మూడో స్థానంలో ఉన్నాడు.

# బాక్సింగ్ టోర్నీలో ఛాంపియన్‌గా భారత్



**న్యూఢిల్లీ:** ఆసియా జూనియర్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో ఓవరాల్ ఛాంపియన్‌గా భారత్ నలిచింది. టోర్నీలో అండర్-15 విభాగంలో భారత్ బాక్సర్లు ఏకంగా 25 పతకాలతో అదరగొట్టారు. ఇందులో 11 సర్వర్ణాలు, 3 రజతాలు, 11 కాంస్య పతకాలు ఉన్నాయి. ఫలితంగా ఈ విభాగంలో భారత్ ఓవరాల్‌గా ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. బాలికల విభాగంలో భారత్ బాక్సర్లు కోమల్ (33 కేజీలు), ఖుషీ (35 కేజీలు), తమన్నా (37 కేజీలు), సువీ (40 కేజీలు), మిల్కీ (43 కేజీలు), ప్రిన్సీ (52 కేజీలు), నవ్య (58 కేజీలు), సునైనా (61 కేజీలు), తృష్ణ (67 కేజీలు), వన్షిక (ప్లస్ 70 కేజీలు)తో బంగారు పతకాలు సంపాదించుకున్నారు. బాలుర విభాగంలో సంస్కార్ వనోద్ (35 కేజీలు) స్వర్ణ పతకాన్ని సాధించాడు. అలాగే బాలుర విభాగంలో రుద్రాక్ష్ (46 కేజీలు), అభిజిత్ (61 కేజీలు), లక్ష్యయ్ (64 కేజీలు) ఫైనల్లో ఓడపోయి రజత పతకాలు దక్కించుకున్నారు.

# జిఎస్‌టి వసూళ్లు ఆల్‌టైమ్ రికార్డు

**న్యూఢిల్లీ, మే 1:** వస్తు, సేవల పన్ను 'జిఎస్‌టి' వసూళ్లలో సరికొత్త రికార్డు నమోదైంది. ఏప్రిల్ నెలలో రూ.2.37 లక్షల కోట్లు జిఎస్‌టి రూపంలో వసూలైనట్లు కేంద్రం గురువారం వెల్లడించింది. గతేడాది ఏప్రిల్ నెలలో ఈ మొత్తంగా రూ.2.10 లక్షల కోట్లుగా ఉంది. ఇప్పటి వరకు ఇదే అత్యధికం కాగా, తాజాగా ఆ రికార్డు బద్దలైంది. 2017 జులై 1 నుంచి జిఎస్‌టి అమల్లోకి వచ్చిన తర్వాత అత్యధిక వసూళ్లు నమోదైన నెలగా 2025 ఏప్రిల్ నిలిచింది. గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే జిఎస్‌టి వసూళ్లు 12.6 శాతం మేర పెరగడం విశేషం. అంతకుముందు నెలలో జిఎస్‌టి వసూళ్లు 1.96 లక్షల కోట్లుగా నమోద య్యాయి. ఏప్రిల్ నెల మొత్తం వసూళ్లలో దేశీయ లావాదేవీల ద్వారా రూ.1.9 లక్షల కోట్లు వసూళ్లు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ మొత్తం 10.7 శాతం మేర పెరిగింది. దిగుమతైన వస్తువులపై వేసే జిఎస్‌టి ద్వారా వచ్చే ఆదాయం 20.8 శాతం మేర పెరిగి రూ.46,913 కోట్లకు పెరిగింది. రూ.27,341 కోట్ల రిఫండ్లు జారీ తర్వాత నికర జిఎస్‌టి వసూళ్లు 9.1 శాతం వృద్ధితో రూ.2.09 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.





# టెస్లాకు కొత్త సిఇఒ! స్పందించిన ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, మే 1:** ట్రంప్ ప్రభుత్వంలో కీలకంగా మారిన ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌ను టెస్లా సిఇఒ బాధ్యతల నుంచి తప్పించాలని కంపెనీ బోర్డు భావిస్తోంది. కొత్త వ్యక్తి నియామకం కోసం ఇప్పటికే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలిసింది. ఎలక్ట్రిక్ వాహనాలు, అంతరిక్షం, సాంకేతిక రంగాల్లో దిగ్గజ వ్యాపారవేత్తగా ఎదిగిన ఎలాన్ మస్క్ ట్రంప్ ప్రభుత్వంలో సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన 'డోజ్' సారథిగా పని చేస్తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నిల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం కోసం శ్రమించిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు కీలక పదవి దక్కింది. అయితే ట్రంప్ పరిపాలనలో మస్క్ అధిక ప్రమేయం ఉందనే వాదనలతో పెద్దఎత్తున విమర్శలు ఎదుర్కొన్నారు. ఫెడరల్ ఉద్యోగులను తొలగిస్తూ ట్రంప్ చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నారని, ఇందులో మస్క్ కీలక పాత్ర పోషించారని విమర్శలు వచ్చాయి. రాజకీ యాల్లో అధిక జోక్యంతో ఈ కుబేరుడు తన



వ్యాపారాలను పట్టించుకోవడం లేదని పెట్టుబడి దారులపై ఆందోళనలు ఎక్కువయ్యాయి. ఫలితంగా టెస్లా విక్రయాలు గణనీయంగా తగ్గాయి. ఈ నేపథ్యంలో మస్క్‌ను తప్పించి వేరొకరికి ఆ బాధ్యతలు అప్పగించాలని బోర్డు సభ్యులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. టెస్లా ప్రస్తుత సంవత్సరం మొదటి త్రైమాసిక ఫలితాల్లో పెద్దఎత్తున నష్టాల్ని మూటగట్టుకుంది. లాభంలో 71శాతం క్షీణత నమోదు చేసుకుంది. టెస్లా ఆదాయ వ్యవహారాలపై నిర్వహించిన సమావేశంలో కీలక ప్రకటన చేసినట్లు తెలుస్తోంది. ట్రంప్ పరిపాలనకు తాను కేటాయించే సమయాన్ని గణనీయంగా తగ్గించుకుంటానని, తన కంపెనీలు నడిపేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తానని మస్క్ తెలిపినట్లు తెలిసింది. టెస్లా సంస్థకు వేరొక సిఇఒను నియమించాలని బోర్డు భావిస్తోందని, అందుకు ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయన్న వార్తలను ఎలాన్ మస్క్ కొట్టిపారేశారు.

# కమర్షియల్ సిలిండర్ ధర తగ్గింపు..



**న్యూఢిల్లీ, మే 1:** హోటళ్లు, రెస్టారెంట్లలో వినియోగించే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర తగ్గింది. ఒక్కోసిలిండర్‌పై రూ.14.50 తగ్గిస్తున్నట్లు ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు ప్రకటించాయి. అంతర్జాతీయ చమురు ధరలకు అనుగుణంగా ఈ సవరణ చేపట్టాయి. ఇంట్లో వినియోగించే సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదు. మరోవైపు విమాన ఇంధన ధరలనూ చమురు కంపెనీలు తగ్గించాయి. దేశ రాజధాని ఢిల్లీలో కిలో లీటరుకు 4.4 శాతం మేర తగ్గించాయి. అంటే రూ.3,954 మేర తగ్గింది. దీంతో కిలోలీటర్ 85,486.80కు దిగొచ్చింది. ఏప్రిల్ 1న కూడా ఎటిఎఫ్ ధరల్ని 6.15 శాతం మేర చమురు కంపెనీలు తగ్గించాయి. ఎటిఎఫ్ ధరలు తగ్గడం వరుసగా ఇది రెండోసారి. తగ్గిన ధరలతో ఆ మేర విమానయాన సంస్థలకు ప్రయోజనం చేకూరనుంది.

# రూ.2వేలు తగ్గిన పసిడి ధరలు

**ముంబై, మే 1:** అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్లో ఆల్‌టైమ్ గరిష్టానికి చేరిన బంగారం ధర గత కొన్ని రోజులుగా కాస్త దిగొస్తోంది. గురువారం ఒక్క రోజు 10 గ్రాముల పసిడి ధర దాదాపు రూ.2వేల పైన తగ్గింది. దీంతో 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.2,180 తగ్గి రూ.95,730గా పలికింది. దాదాపు 10 రోజుల్లో పసిడి ధర దాదాపు రూ.5వేల మేర తగ్గింది. అటు అంతర్జాతీయ మార్కెట్లోనూ బంగారం ధర కాస్త దిగొచ్చింది. ప్రస్తుతం ఔన్సు ధర 3,236.94 డాలర్ల వద్ద ట్రేడయింది. అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కాస్త తగ్గుముఖం పట్టడం, రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందానికి సంకేతాలు కనిపించడం, డాలర్ విలువ బలపడుతుండడంతో బంగారం గిరాకీ తగ్గినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. త్వరలోనే అమెరికా ఆర్థిక గణాంకాలు వెలువడనున్నాయి. ఇవి కూడా పసిడి ధరలపై ప్రభావం చూపే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, అక్షయ తృతీయ సందర్భంగా దేశీయ మార్కెట్లో బంగారానికి గిరాకీ పెరిగింది. అక్షయ తృతీయ విక్రయాలు రూ.12వేల కోట్ల విలువైన 12 టన్నుల పసిడి, రూ.4వేల కోట్ల విలువైన వెండి కలిపి మొత్తంగా రూ.16వేల కోట్లుగా ఉండొచ్చని ఆలిండియా జ్యుయెల్లర్ అండ్ గోల్డ్‌స్మిత్ అసోసియేషన్ అధ్యక్షుడు పంకజ్ అరోరా వెల్లడించారు.



# వోక్స్‌వ్యాగన్ నుంచి 7వేల ఉద్యోగులు ఔట్!

**న్యూఢిల్లీ, మే 1:** యూరప్‌లోని అతిపెద్ద వాహన తయారీ సంస్థగా పేరున్న వోక్స్‌వ్యాగన్ పునర్నిర్మాణ ప్రయత్నంలో భాగంగా 7వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటిం చింది. కంపెనీకి అనుబంధ సంస్థగా ఉన్న కారియాడ్ సాఫ్ట్‌వేర్ విభాగంలో అధికంగా ఈ లేఆఫ్స్ ప్రభావం పడనుంది. దిగుమతి చేసుకున్న వాహనాలపై అమెరికా సుంకాలు, యూరోపియన్ యూనియన్ కర్బన ఉద్గారాల లక్ష్యాలకు సంబంధించిన జరిమానాల కారణంగా 2025 మొదటి త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 40శాతం తగ్గిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. దిగుమతి చేసుకున్న ఆటోమొబైల్స్ పై అమెరికా 25శాతం సుంకం విధించింది. ఇది వోక్స్‌వ్యాగన్ మెక్సికో యూనిట్ లో తయారవుతున్న వాహనాలను తీవ్రంగా ప్రభావితం చేసింది. ఇవి దాని యుఎస్ అమ్మకాలలో గణనీయమైన భాగాన్ని కలిగి ఉంది. సుంకాలు పెరగడంతో ఖర్చులు అధిక మయ్యాయి. డిమాండ్ తగ్గిపోయింది. ఇది లాభాలమార్జిన్లపై ప్రభావంచూపింది. వోక్స్‌వ్యాగన్ కఠినమైన యూరోపియన్ యూనియన్ కర్బన ఉద్గారాల లక్ష్యాలను చేరుకోవడం సవాలుగా మారు తుంది. నిబంధనలు పాటించనం దుకు విధించే జరిమానాల కోసం కంపెనీ 600మిలియన్ యూరోలను కేటాయించింది. ఇది దాని ఆర్థిక దృక్పథాన్ని మరింత దెబ్బతీసింది. ఎలక్ట్రిక్ వెహికల్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో కంపెనీ అనుబంధ సంస్థ కారియాడ్ నిరంతరం జాప్యం చేస్తోంది. ఇది వోక్స్‌వ్యాగన్ ఈవీ లక్ష్యాలను ప్రభావితం చేసింది. ఈ విభాగాన్ని పునర్వ్యవస్థీకరించడానికి కంపెనీ 200 మిలియన్ యూరోలను కేటాయించింది. ఇది ఉద్యోగాల కోతకు, కార్యాచరణ మార్పులకు దారితీసింది.





# వాణిజ్యం

## అమూల్ పాల ధరలు పైపైకి..

**ముంబై, మే 1:** ప్రతిరోజు ప్రతి ఇంట్లో పాలు అనేది అందరు ఉపయోగించేది. అయితే పసి పిల్లల నుండి ప్రతి ఒక్క వ్యక్తి వరకు పాలు తాగే అలవాటు ఉంటుంది. తాజాగా అమూల్ పాల ధరలు సవరించింది. దీంతో ప్రస్తుతం అముల్ పాలు కొనడానికి మరో 2 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. అవును, మదర్ డెయిరీ తర్వాత అమూల్ కంపెనీ కూడా పాల ధరను లీటరుకు రూ.2 పెంచింది. మదర్ డెయిరీ ఏప్రిల్ 30 నుండి పాల ధరలను లీటరుకు రూ.2 సవరించింది ఇంకా మే 1 నుండి కొత్త అముల్ పాల ధరలు అమల్లో ఉంటాయి. అమూల్ బ్రాండ్ పాలను విక్రయించే గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్, కంపెనీ పాల కొత్త ధరలు గురువారం అంటే 1 మే 2025 నుండి వర్తిస్తాయని తెలిపింది. దీనికి కంపెనీ కారణం ఏం చెబుతుందని అనే దానిపై వివరణ కూడా ఇచ్చింది. ఢిల్లీఎన్‌సిఆర్, ఉత్తరప్రదేశ్, హర్యానా సహ ఉత్తరాఖండ్, తెలంగాణ మార్కెట్లలో అమూల్ పాల కొత్త ధరలు ప్రస్తుతం వర్తిస్తాయని కంపెనీ ప్రతినిధి





తెలిపారు. ఉత్పత్తి ఖర్చులు పెరగడం వల్ల పాల ధరలు పెంచినట్లు పేర్కొంది. గత ఏడాది కూడా ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా పెరిగాయి, దీని వలన పాల ధరలు పెరగాల్సి వచ్చింది. ఈసారి సమ్మర్ కాలం ముందుగానే ప్రారంభమైంది దింతో వేడిగాలులు కూడా మొదలయ్యాయి, ఈ కారణంగా పాడి పాల ఉత్పత్తి తగ్గడం ప్రారంభమైంది. ప్రస్తుతం లీటరు పాల ధర ఎంతకు అమ్ముతున్నారంటే :ఈ రోజు మే 1 నుండి కొత్త రేట్లు అమల్లోకి వచ్చిన తర్వాత అమూల్ స్టాండర్డ్, అమూల్ బఫెలో మిల్క్, అమూల్ గోల్డ్, అమూల్ స్లిమ్ ట్రిమ్, అమూల్ చాయ్ మజా, అమూల్ తాజా అలాగే అమూల్ కౌ మిల్క్ ధరలు రూ.2 పెరిగాయి. నేటి నుండి అమూల్ ఫుల్ క్రీమ్ పాల ధర లీటరుకు రూ.65 నుండి రూ.67కి పెరిగింది. బల్క్‌వెండెడ్ పాలు (టోన్డ్) ధర లీటరుకు రూ.53 నుండి రూ.55కి పెరిగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.